ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

పాక్ ప్రధానిని సురక్షిత ప్రాంతానికి తరలించిన సైన్యం 2

ఉగ్రస్థావరాలను మట్టుబెట్టాం: రాజ్‌నాథ్ 5

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 97 పేజీలు: 10+4 వెల: 6.50

సమర 'సిందూర'ం

# పాక్‌కు చావుదెబ్బ

## 2 ఎఫ్-16 సహా 5 పాక్ యుద్ధ విమానాలు కూల్చివేత



8 మిసైళ్లు, సూసైడ్ డ్రోన్లను విఫలం చేసిన ఎస్ -400

లాహోర్, సియాల్‌కోట్ ముష్కర స్థావరాలపైనా దాడులు

నిర్విరామంగా సాగిన పేలుళ్లతో దద్దరిల్లిన సరిహద్దులు

దాయాది కుట్రలను సమర్థంగా తిప్పికొట్టిన భారత్

జమ్ముపైకి పాక్ ప్రయోగించిన రాకెట్లు ధ్వంసం

న్యూఢిల్లీ, మే 8: కయ్యానికి కాలు దువ్వుతున్న పాకిస్తాన్‌కు భారత్ గట్టిగా బుద్ధిచెపుతోంది. దాయాది రాజధాని ఇస్లామాబాద్, పంజాబ్ ప్రావిన్స్‌లో నిసియాల్‌కోట్, రావల్పిండి, లాహోర్ నగరాలపై డ్రోన్లు, క్షిపణులతో భారత్ విరుచుకుపడింది. పాక్‌కు ఊపిరాడని విధంగా భారత్ దాడులు నిర్వహించింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత మరింతగా పాకిస్తాన్ భారత్‌పై దాడులకు ఉపక్రమించడంతో మన రక్షణరంగం కదనరంలోకి దిగింది. తాజాగా జమ్ము ఎయిర్‌పోర్టుపై రాకెట్ దాడికి దిగడంతో రష్యా >>2



### బిఎస్ఎఫ్ అదుపులో
## పాక్ పైలట్

న్యూఢిల్లీ, మే 8: భారత్‌లోని నగరాలను టార్గెట్‌చేస్తున్న పాకిస్తాన్ డ్రోన్లను ఎక్కడికక్కడ కూల్చివేయడంతోపాటు పాక్‌కు చెందిన జెఎఫ్17 విమానాన్ని భారత్ సుదర్శన చక్ర కూల్చివేసింది. రష్యా తయారీ శక్తివంతమైన ఎస్ 400ను సుదర్శన చక్ర అని పేరు పెట్టింది. ఇదిలా ఉంటే రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో దాడికి ప్రయత్నించిన పాక్ యుద్ధ విమానం పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. సరిహద్దుభద్రతా దళం క్విక్ రెస్పాన్స్ టీమ్ పాక్ పైలట్‌ను >>2

## మంత్రిత్వశాఖల కార్యదర్శులతో ప్రధాని సమావేశం 2



### ఉగ్రస్థావరాలే
## మా టార్గెట్

పాక్ చేస్తున్నది విషప్రచారమే

విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ

న్యూఢిల్లీ, మే 8: ఆపరేషన్ సింధూర్‌తో జరిపిన దాడులు కేవలం ఉగ్రస్థావరాలు మాత్రమే లక్ష్యంగాచేసకుని నిర్వహించామని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. గతనెల 22న పహల్గాంలో పాక్ ఉగ్రమూకల దాడితో మొదలయిందని తెలిపింది. ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలకు ముందు పాకిస్తానే ప్రారంభించిందని >>2

## మరో 30 వేల ఉద్యోగాల భర్తీ!

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి హైలెవెల్ కమిటీ: డి.సిఎం భట్టి



రఘునాథపాలెంలో గురువారం మెడికల్ కాలేజీ భవనానికి శంకుస్థాపన చేసిన డి.సిఎం భట్టి. చిత్రంలో మంత్రులు పొంగులేటి, దామోదర రాజనర్సింహ, తుమ్మల

ఖమ్మం, ప్రభాతవార్త బ్యూరో: తెలంగాణ కోసం పుట్టాం.తెలంగాణ కోసమే పెరిగాం.తెలంగాణ కోసమే జీవితాన్ని అర్పించామని చెప్పుకుంటున్న వాళ్ళు వేల కోట్ల ప్రజల సంపదను దోచుకుని...ప్రజల ఛీత్కారనికి గురయ్యి ఫామ్ హౌజ్‌లో ఎంజాయ్ చేస్తూ,రాష్ట్ర ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారు. ఇటీవల వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలుగా,నోటికి వచ్చినట్లు మాట్లాడారని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై నిప్పులు చేరిగారు. గురువారం ఖమ్మం సమీపంలోని రఘునాథ పాలెం వద్ద 130 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజ్ బిల్డింగ్ నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు.అనంతరం జరిగిన సభలోగత పాలకుల పదేళ్ల పాలనలో 7లక్షలకోట్లు అప్పులుచేసి,ఉద్యోగులకు కనీసంజీతాలు ఇవ్వలేని పరిస్థితి ని చేశారని... >>2



## రేపటి నుంచే 'మిస్ వరల్డ్'

నగరానికి వస్తున్న వివిధ దేశాల మోడల్స్

భారీగా ఏర్పాట్లు

హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త: మిస్ వరల్డ్ పోటీలకు అంతా సిద్దమైంది. 10న సాయంత్రం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు అధికారికంగా ప్రారంభం కానుంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం విస్తృత స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఎయిర్ పోర్టుతో సహా హైదరాబాద్ నగరాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోంది. ఈ ఏర్పాట్లన్నీ దాదాపు తుదిదశకు చేరుకున్నాయి. ప్రపంచం నలుమూలల నుంచి ఇప్పటికే 109 దేశాలకు చెందిన మిస్ వరల్డ్ పోటీ దారులు 109 మందిహైదరాబాద్ చేరుకున్నారు. >>2

# తరిమి కొడతాం

మేం తలచుకొంటే ప్రపంచంలో మీ దేశమే ఉండదు..

## పాకిస్థాన్‌కు సిఎం రేవంత్ మాస్ వార్నింగ్

## సైన్యానికి సంఘీభావంగా భారీ ర్యాలీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే8: మేం తల్చుకుంటే పాకిస్తాన్‌ను మట్టిలో కలిపేస్తాం... కానీ సంయమనం పాటిస్తున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.మీకు స్వాతంత్రం ఇచ్చిందే మేమని, మేం తల్చుకుంటే పాకిస్తాన్ ప్రపంచ పటంలో ఉండదని సంచలన వ్యాఖ్యలుచేశారు. దేశంపై దాడికి పాల్పడిన వారిని పూర్తిస్థాయిలో నిర్మూలించే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు పూర్తిస్థాయిలో మద్దతిస్తున్నట్లు పునరుద్ఘాటించారు.ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్ ఉగ్రమూకల స్థావరాలను ధ్వంసం చేసిన భారత సైన్యానికి మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం గురువారం సాయంత్రం సంఘీభావ ర్యాలీ నిర్వహించింది. సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్ వరకు నిర్వహించిన ర్యాలీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భారత సైన్యానికి నైతిక మద్దతు తెలిపే సంఘీభావ ర్యాలీలో రేవంత్ రెడ్డి ముందుండి నడిచారు. ఆ కార్యక్రమానికి సైన్యం, నౌకాదళం, వైమానిక దళానికి చెందిన అధికారులు, సచివాలయ,అసెంబ్లీ ఉద్యోగులతోపాటు పెద్దసంఖ్యలో ప్రజలు,యువత తరలివచ్చారు. ముష్కరుల దాడిలో అమరులైన వారికి అంజలి ఘటించారు. దేశ పౌరుడిగా మన సాయుధ దళాలకు అండగా నిలుస్తున్నామని సిఎం రేవంత్‌రెడ్డి >>2




గురువారం హైదరాబాద్‌లో జరిగిన సంఘీభావ ర్యాలీలో సిఎం

## దేశవ్యాప్తంగా పెండింగ్‌లో 7 లక్షల అప్పీళ్లు 5

## కరిగుట్టలలో మరో ఎన్‌కౌంటర్
# 8 మంది నక్సల్స్ హతం

మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న

స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు బండి ప్రకాష్?

ఇంకా ధ్రువీకరించని పోలీసులు

ఐఇడి పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులు మృతి



చర్ల, మే 8, ప్రభాతవార్త: తెలంగాణ ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని కర్రెగుట్టలపై ఏం జరుగుతుంది అన్న ఆందోళన సర్వత్రా నెలకొంది. భుదవారం కరిగుట్టల్లో భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో 19 మావోయిస్టులు మృతి చెందిన సంఘటన మరువక ముందే తాజాగా గురువారం మరో ఎన్‌కౌంటర్ జరిగిందని ఈ ఎన్ కౌంటర్ మావోయిస్టు అగ్రనేతలు కేంద్రకమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్ ఆలియాస్ చంద్రన్న స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ మృతిచెందినట్లు తెలిసింది.వీరితోపాటు మరో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారని ప్రచారం జరిగింది.ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం ఊసూరు బ్లాక్ లంకపల్లి కొండలపై తెలంగాణ గ్రేహౌండ్స్ బలగాలు మావోయిస్టుల మధ్య హోరాహోరీగా ఎదురుకాల్పులు జరిగాయి.ఈ కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేతలు మృతిచెందినట్లు తెలిసింది.ఇరువురి జరిజన కాల్పులు అనంతరం గ్రేహాండ్స్ బలగాలు వెనుదిరుతున్న క్రమంలో మావోలు అమర్చిన ఐఈడి పేలి ముగ్గురు జవాన్లు మృతిచెందారు.మరో ఆరుగురికి గాయలైయ్యాయి. >>2




# గ్రౌండు లేదు.. గుర్తింపూ రాదు..

## అయినా 4 వేలు పైనే స్కూళ్లు!

ఫీజులు చుక్కల్లోనే..

చదువులు అంతంతమాత్రం..

బూటకపు ప్రకటనలతో విద్యార్థులకు బురిడీ

కొత్తచట్టం కోసం ఎదురుచూపు!

హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ గుర్తింపు లేకున్నప్పటికీ పలు ప్రైవేటు విద్యా సంస్థలు కొనసాగుతున్నాయి. గుర్తింపు లేకుండానే ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ కొనసాగుతున్నప్పటికీ వాటిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.ప్రైవేటు పాఠశాలలను స్థాపించడానికి అనుమతించిన తరువాత వాటికి ప్రభుత్వంగుర్తింపు ఇస్తేనే ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ అడ్మిషన్లను తీసుకోవాల్సి ఉంటుంది. కానీ గుర్తింపు రాకముందు నుంచే అడ్మిషన్లను తీసుకుని పాఠశాలలను కొనసాగిస్తున్నారు. ప్రైవేటు స్కూల్స్‌కి గుర్తింపు లేకున్నప్పటికీ అడ్మిషన్లను తీసుకుంటూ తమకు గుర్తింపు ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయనే విమర్శలున్నాయి. పలు విద్యార్థి సంఘాలు కూడా గుర్తింపు లేని ప్రైవేటు స్కూల్స్, కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్రంలో గుర్తింపు లేని స్కూల్స్ సుమారు 4వేల నుంచి 5వేల ఉంటాయనే అంచనా. వాటిలో ఎక్కువగా హైదరాబాద్‌లోనే సుమారుగా 1500 వరకు ఉంటాయని అనధికారిక లెక్కలు చెబుతున్నాయి. ప్రైవేటు స్కూల్స్ గుర్తింపుకోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటాయి. అయితే వాటికి పాఠశాల విద్యశాఖ గుర్తింపు ఇవ్వక ముందే అడ్మిషన్లను తీసుకుంటున్నారు. దీంతో పాఠశాల >>2



## మంత్రిత్వశాఖల కార్యదర్శులతో ప్రధాని సమావేశం

న్యూఢిల్లీ, మే 8: ఆపరేషన్ సిందూర్ తో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాల కార్యదర్శులతో ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో సివిల్ డిఫెన్స్ మెకానిజాన్ని బలోపేతం చేయడం, తప్పుడు వార్తలను ఎదుర్కోవడం, కీలక మౌలిక సదుపాయాల భద్రత గురించి చర్చించారు. నిరంతర అప్రమత్తత, స్పష్టమైన కమ్యూనికేషన్ ఉండాలని ప్రధాని పిలుపునిచ్చారు. జాతీయ భద్రత, ఆపరేషనల్ ప్రిపేర్డ్‌నెస్, పౌరుల భద్రత పట్ల నిబద్ధతను ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. వివిధ సంస్థలు, మంత్రిత్వ శాఖల మధ్య నిరంతర సమన్వయం అవసరాన్ని ప్రధాని నొక్కి చెప్పారు. ఈ మేరకు ప్రధాన మంత్రి కార్యాలయం ఓ ప్రకటన జారీ చేసింది. కేంద్ర మంత్రిత్వ శాఖలు రాష్ట్ర, క్షేత్ర స్థాయిలో ఉన్న సంస్థలతో నిరంతర సమన్వయాన్ని మెయింటేన్ చేయాలని ప్రధాని మోదీ సూచించారు. అంతేకాకుండా ప్రస్తుత పరిస్థితిని తట్టుకునే విధంగా మంత్రిత్వ శాఖల ప్రణాళికలు, సంసిద్ధతను ప్రధాని నేరంద్ర మోదీ సమీక్షించారు. అత్యవసర ప్రతిస్పందన, సంసిద్ధత, అంతర్గత కమ్యూనికేషన్ ప్రొటోకాల్స్ సాఫీగా సాగేందుకు మంత్రిత్వ శాఖలు సమీక్షలు చేపట్టాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో తమ ప్రణాళికలను మంత్రిత్వ శాఖలు వివరించాయి. ఈ పరిస్థితుల్లో ఎక్కడెక్కడ పని చేయాల్సి ఉందో గుర్తించి సమాయాత్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రిత్వ శాఖలు అన్ని అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాయని పీఎమ్ఓ ప్రకటన వెల్లడించింది. ఈ సమావేశంలో వివిధ శాఖలు, విభాగాలు కార్యదర్శులతో పాటు కేబినెట్ కార్యదర్శి, ప్రధాని కార్యాలయం నుంచి పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### వారం - వర్జ్యం

తేది : 09-05-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
ద్వాదశి మ.2.57
హస్త రా12.09
వర్జ్యం ఉ.9.11-ఉ.10.59
దు.8.14-9.05 2) మ.12.31-మ.1.22
రాహుకాలం - ఉ.10.30-12.00

### వార్తాఫలం

**మేషం:** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. చర్చలు సఫలం. పుణ్యక్షేత్రాల సందర్శిస్తారు.

**వృషభం:**వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో కొత్త ఆశలు చిగురిస్తాయి. వస్తు, వస్త్రాల కొనుగోలు చేస్తారు.

**మిథునం:** పనులలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. సోదరుల కలయిక.

**కర్కాటకం :**దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**సింహం:**ఇంటా బయటా సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. ఉద్యోగ యత్నాలు నత్తనడకన సాగుతాయి.

**కన్య :**వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. గృహనిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు.

**వృశ్చికం:**ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. శ్రమ పెరుగుతుంది. ఇంటాబయటా అనుకూలం.

**ధనుస్సు:** వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో కొత్త సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**మకరం:**పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**మీనం :** ఉద్యోగయత్నాలు ముందుకు సాగవు. వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పాక్‌కు చావుదెబ్బ

>> తయారీ ఎస్ 400 సుదర్శనతో నిర్వీర్యంచేసింది. సరిహద్దురాష్ట్రాలను లక్ష్యంగాచేసుకుని పాకిస్తాన్ దాడులకు దిగుతోంది. దీనితో భారత్ మొత్తం సరిహద్దు రాష్ట్రాలయిన జమ్ముకాశ్మీర్, రాజస్థాన్, పంజాబ్, గుజరాత్‌ల్లోని తీరప్రాంతాలు, సరిహద్దుల్లో విద్యుత్‌సరఫరాను పూర్తిగా నిలిపివేసింది.
జమ్ముయూనివర్సిటీ, జమ్ము ఎయిర్‌పోర్టుపై జరిపిన పాక్ రాకెట్‌దాడులను ఎస్ 400 క్షిపణులతోనే తిప్పికొట్టింది. పాక్ డ్రోన్లు, క్షిపణులను ఎక్కడికక్కడ కూల్చివేసింది. దాయాది మొత్తం 15 నగరాలపై ఫోకస్ పెట్టిందన్న సమాచారం రావడంతో ముందు పాక్‌వైపు ఉన్న రాడార్ వ్యవస్థలను నిర్వీర్యంచేసిన భారత్ వెనువెంటనే దాడులకు ఉపక్రమించింది. ఇజ్రాయిల్ టెక్నాలజీతో తయారుచేసిన హారోప్ డ్రోన్లను దాడులకు ఉపయోగించింది. యుద్ధం అన్న పదం మాత్రమే వినపడటంలేదుకాని దాదాపు యుద్ధం మాదిరిగానే జరుగుతుండటంతో ఇరుదేశాల్లోని సరిహద్దుగ్రామాలప్రజలు భయంతో వణికిపోతున్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకారంగా భారత్‌లోని 15 నగరాలను టార్గెట్‌చేసినా పాక్ ఆటలను ఎక్కడా సాగనీయలేదు. రష్యా తయారీ సుదర్శన్ చక్రతో మొత్తం అన్నింటిని భారత్ నేలకూలుస్తోంది. ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన దీర్ఘశ్రేణి వాయురక్షణ వ్యవస్థల్లో సుదర్శన్‌చక్రొకటి. రాత్రి ఎనిమిది గంటలు దాటినతర్వాత దాడులు ముమ్మరం అయ్యాయి.
పాక్ క్షిపణులను ఎక్కడికక్కడ కూల్చివేసింది. భారత గగనతలంలోకి ప్రవేశించిన నాలుగు పాక్ ఎఫ్ 16 యుద్ధవిమానాలనుభారత్ ఈ సుదర్శన చక్రతోనే కూల్చివేసింది. దీనితో ఇక భారత్‌కూడా పాక్ నగరాలపై దాడులకు ఉపక్రమించింది. పాక్‌లోని తొమ్మిది నగరాల్లో సైనికస్థావరాలపై డ్రోన్ దాడులతో భారత్ ఉగ్రరూపం చూపించింది. మన రక్షణ వ్యవస్థ దెబ్బకు పాక్ బెంబేలెత్తిపోతోంది. లాహోర్ ఎయిర్‌పోర్టు, లాహోర్ సైనిక కేంద్రం, రావల్పిండి, సియాల్‌కోట్‌ప్రాంతాల్లోని సైనిక, ఆయుధ, వైమానిక స్థావరాలే టార్గెట్‌గా భారత్ దాడులుచేస్తోంది.
400 కిలోమీటర్ల దూరంవరకూ శతృవులు ప్రయోగించే వైమానిక దాడులనుసమర్థవంతంగా తిప్పికొడుతోంది. స్టీల్త్ ఎయిర్‌క్రాఫ్ట్, ఫైటర్ జెట్స్, డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణుల్ని ట్రాక్‌చేసి మార్గమధ్యలోనే కూల్చివేస్తున్నాయి. పంజాబ్‌లోని సరిహద్దుజిల్లాల్లో పాక్ దాడులకు ఉపక్రమించడంతో పఠాన్‌కోట్‌వైపు రాకుండా భారత్ అడ్డుకోగలిగింది. అక్కడితో ఆగకుండా పాక్ భూభాగంలోనే ఏడు డ్రోన్లు, యుద్ధవిమానాలను విజయవంతంగా కూల్చివేసింది. భారత్ రక్షణరంగం సత్తా ఏమిటో ఈ దాడులతో ప్రపంచానికి తెలిసిపోయింది. పరిస్థితిని సమీక్షించేందుకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోబాల్ ప్రధాని నరేంద్రమోడీతో అత్యవసర భేటీ అయ్యారు. వ
ఎరోపక్క త్రివిధ దళాలఅధిపతులు, సిడిఎస్‌లతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సమావేశం అయ్యారు. ఇదిలా ఉండగా హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో జరిగే ఐపిఎల్ మ్యాచ్‌ను నిలిపివేసారు. పాకిస్తాన్ టార్గెట్‌లో ఉండొచ్చన్న సమాచారంతో మ్యాచ్‌ను నిలిపివేస్తున్నట్లు బిసిసిఐ ప్రకటించింది.
పాకిస్తాన్‌పై దాడులకు ఎస్400 సుదర్శన చక్రతోపాటు ఎల్70 డిఫెన్స్ సిస్టమ్‌లను కూడా సిద్ధంచేసింది. జమ్ములో రాకెట్‌దాడులు చేయడం, భారత్ వాటిని విజయవంతంగా కూల్చివేసిన తర్వాత జమ్ముల్లో బ్లాకౌట్‌ను ఎత్తివేస్తున్నట్లు ఆర్మీ ప్రకటించింది. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో ఎయిర్‌వార్నింగ్ వ్యవస్థలనుకూడా భారత్ ధ్వంసంచేసింది. ఉదయమే లాహోర్ రక్షణ వ్యవస్థలను ధ్వంసంచేసిన భారత్ తాజాగా సియాల్‌కోట్‌పైనా దాడులుచేసి సైనిక,వైమానిక రక్షణరంగ వ్యవస్థలపై డ్రోన్‌దాడులు కురిపించింది.

## మా టార్గెట్

>> అంతర్జాతీయ సమాజానికి పొరుదుదేశం తప్పుడు సమాచారం ఇస్తోందని, వీటిని నమ్మవద్దంటూ విదేశాంగ కార్యదర్శి పిలుపునిచ్చారు. రెండోరోజు మీడియా సమావేశానికి కూడా సోఫియా ఖురేషి, వ్యోమికాసింగ్‌లు కూడా తమతమ రెండోరోజు కార్యాచరణను వివరించారు. పహల్గాం దాడులకు తామే బాధ్యులమని టిఆర్ఎఫ్ రెండుసార్లుప్రకటించిందని, తమదేశంలో ఉగ్రవాదులులేరని పాక్‌చెపుతోందని, టిఆర్ఎఫ్ అనేది లష్కరే ముసుగుసంస్థ అని ఎన్నోసార్లుచెప్పామని మిస్రీ తెలిపారు. ఐక్యరాజ్యసమితిలో పహల్గాం ఉగ్రదాడిచర్చల్లో టిఆర్ఎఫ్ పానరతను పాక్ వ్యతిరేకించిందని అయితే తగిన ఆధారాలు అప్పటికే అందించామని ఆయన తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌లో సామాన్యపౌరులు ఎవ్వరూ చనిపోలేదని, ప్రార్థనాస్థలాలపై దాడులుచేసామనడం కూడా అబద్ధమేనన్నారు. పాకిస్థాన్ స్థానికంగా కొన్నింటిని దుర్వినియోగంచేస్తూ ఉగ్రస్థావరాలుగా మార్చుకుందని సిక్కులను లక్ష్యంగాచేసుకుని కాశ్మీర్‌లోని గురుద్వారాలపై దాడులుచేస్తోందని వివరించారు. తాజాగా ముగ్గురు చనిపోయారని గుర్తుచేసారు. సామాన్యపౌరులపై ఆదేశం దాడులుచేస్తోందని, ఇప్పటివరూ 16 మంది చనిపోయారన్నారు. ఉగ్రస్థావరాలపై దాడులకు మతంరంగుపూస్తున్నదని మిస్రీ తీవ్రంగా విమర్శఇంచారు. సింధూజలాల ఒప్పందాన్ని ఉల్లంఘించలేదని, 60 ఏళ్లు గౌరవించామన్నారు. స్నేహంతోనే అమలవుతుందని ఆ ఒప్పందంలోనే ఉందన్నారు. సీమాంతర ఉగ్రవాదానికి మద్దతిస్తున్నందుకే ఈ ఒప్పందం అమలునిలిపివేసామన్నారు. ఆపరేషన్ సింధూర్ అనేది పాకిస్థాన్ దుశ్చర్యకు సమాధానం మాత్రమేనన్నారు. పౌరులను కాపాడుకునే సమాన హక్కును ప్రపంచదేశాలు గుర్తిస్తున్నాయన్నారు. పహల్గాం ఘటనపై పాక్ సంయుక్త విచారణక ఒరుతోందని, అలా కోరే అర్హత ఆదేశానికి లేదన్నారు. ముంబయి దాడులు, పఠాన్‌కోట్ ఘటనల్లో నేర విచారణకు పాక్ సహకరించలేదని ఎన్ని ఆధారాలుచూపించినా విచారణనకు ముందుకు సాగనివ్వలేదన్నారు. పాక్ ఇకపై ఎలాంటి చర్యలకు దిగినా భారత్ ధీటుగానే స్పందిస్తుందన్నారు.

## మరో 30 వేల ఉద్యోగాల భర్తీ!

>> ప్రతి నెల 15 వ తేదీ వరకు కూడా జీతాలు చెల్లించే వారు కాదని భట్టి విమర్శించారు.రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వారి సూచనల మేరకు హైలెవల్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని,ఆ కమిటీ రిపోర్ట్ ఆధారంగా సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు.రాష్ట్రంలో 34 ప్రభుత్వ,29 ప్రైవేట్ మెడికల్ కాలేజ్ ల ద్వారా 9,065 సీట్లను ఉచితంగా రాష్ట్ర విద్యార్థులకు వైద్య విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 8 కొత్త కాలేజ్ లు సాధించడం తో పాటు వాటికి శాశ్వత భవనాలు నిర్మించేందుకు సైతం కృషి చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పారు.తెలంగాణ ప్రజలు 10 ఏళ్ల దొరల పాలన,ఘడీలను బద్దలు కొట్టి బిఆర్ఎస్ పాలనను భూస్థాపితం చేశారని అన్నారు. తమ ప్రభుత్వం పాలకుల కోసమో,దొరల కోసమో వాళ్లకు ప్రజా సంపదను దోచి పెట్టేందుకో పని చేయడం లేదని 60 నుంచి 70 వేల కోట్ల సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం మోపకుండా ఉద్యోగులకు ఫస్ట్ తారీఖునే జీతాలు చెల్లిస్తున్నామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ప్రజా ఆరోగ్యంపై 11,482 కోట్లు ఖర్చు చేశామని,బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళలో 5,959 కోట్లు మాత్రమే ఖర్చు చేసి ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని దీని ద్వారా 90 లక్షల కుటుంబాలకు ఉచిత వైద్యం అందోతోందని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా 30 వేల ఉద్యోగాల ప్రకటన విడుదల కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోందని, మొదటి ఏడాదిలోనే 57 వేల ఖాళీలను భర్తీ చేశామని భట్టి పేర్కొన్నారు. కోరి,కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకుంటే 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగ యువత ఆశలు నెరవేరలేదని... కేవలం ఒక్క కుటుంబం మాత్రం ప్రజల సంపదను దోపిడీ చేసుకుని విలాసవంతమైన భవనాలు నిర్మించుకుని,అడ్డగోలు ప్రేలాపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో 4.5 లక్షల మందికి రూ.22,500 కోట్లు వెచ్చించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నట్లు...11,600 కోట్ల వ్యయంతో ఒకేసారి 58 ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ భవనాల నిర్మాణానికి భూమి పూజా చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 8 మంది నక్సల్స్ హతం

>> మృతిచెందిన గ్రేహాండ్స్ బలగాలను హుటాహుటిన వరంగల్ ఎంజిఎం హాస్పటల్ కి తరలించారు. మృతిచెందిన వారిలో కానిస్టేబుల్స్ సందీప్, పవన్ కళ్యాణ్, శ్రీదర్ లుగా తెలిసింది. వరంగల్ జిల్లా పైడిపల్లి గ్రామానికి చెందిన ఆర్ ఎస్ ఐ రన్ దీర్ తీవ్రంగా గాయపడ్డాడు.అతన్ను హెలికాప్టర్ ద్వారా వరంగల్ ఎం జి ఎం వైద్యశాలకు తరలించారు. రన్ దీర్ పరిస్దితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ ఏఐజి వైద్యశాలకు తరలించారు. వరంగల్ ఎంజిఎం లో భద్రపరిచిన గ్రేహౌండ్స్ మృతదేహాలను డిజిపి జితేంద్ర, గ్రేహౌండ్స్ డిజి స్టీఫెన్ రవీంద్రలు సందర్శించి నివాళి అర్పించారు.కాగా మావోయిస్టు అగ్రనేతలు చంద్రన్న బండి ప్రకాష్‌ల మృతిపై పోలీసు అధికారులు అధికారికంగా దృవీకరించలేదు.

## ఐసి-814 హైజాక్ సూత్రధారి అబ్దుల్ రవూఫ్ మృతి

**ఇస్లామాబాద్, మే 8:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ విజయవంతంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దాయాది దేశం పాక్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా చేపట్టిన ఈ దాడులతో జైషే మహ్మద్ ఉగ్ర సంస్థ చీఫ్ మౌలానా మసూద్ అజార్‌కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇప్పటికే అజార్ కుటుంబం మొత్తం హతమైన విషయం తెలిసిందే. తాజాగా ఆయన సోదరుడు, ప్రస్తుతం జైషే నంబరు-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్ సైతం ప్రాణాలు కోల్పోయారు.
భారత్ దాడుల్లో బహవల్‌పూర్‌లోని జైష్ మహ్మద్ ప్రధాన కార్యాలయం పూర్తిగా ధ్వంసమైంది. ఈ దాడిలో 10 మంది మసూద్ కుటుంబ సభ్యులు, నలుగురు సహాయకులు ప్రాణాలు కోల్పోయారు. జైషే చీఫ్ ప్రాణాలతోనే ఉన్నట్లు తెలిసింది. భారత్ జరిపిన దాడిలో తన కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయినట్లు మసూదే స్వయంగా వెల్లడించారు. తాజాగా అతడి సోదరుడు రవూఫ్ అస్గర్ కూడా మరణించారు.
రవూఫ్ అస్గర్ పలు ఉగ్రదాడుల్లో కీలక నిందితుడు. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసి-814 హైజాక్ సూత్రధారి. అతడి మాస్టర్‌మైండ్స్‌తో ఐదుగురు పాక్ ఉగ్రవాదులు నేపాల్‌లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేసి కాందహార్‌కు తరలించారు. అనంతరం భారత ప్రభుత్వంతో చర్చలు జరిపి.. ఇక్కడి జైళ్లలో ఉన్న ఉగ్రనాయకులు మసూద్ అజహర్, అహ్మద్ ఒమర్ సయీద్ షేక్, ముస్తాక్ అహ్మద్ జర్గర్‌ను విడిపించుకొని తీసుకెళ్లారు. వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక జర్నలిస్ట్ డేనియల్ పెర్ల్ హత్యలో కూడా ఇతడి పాత్ర ఉంది. అంతేకాదు.. భారత్‌లో జరిగిన పలు ఉగ్రదాడుల వెనుక ఇతడి హస్తం ఉంది. 2001లో జరిగిన పార్లమెంట్‌పై దాడి, 2016లో పఠాన్‌కోట్ దాడి, 2019లో పుల్వామా వంటి ఉగ్ర ఘటనల్లో రవూఫ్ ప్రమేయం ఉంది.



ఆపరేషన్ సిందూర్ పై గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జెపి నడ్డా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే, ఇతర పార్టీల నాయకులు

## గ్రౌండు లేదు.. గుర్తింపూ రాదు..

>> కొనసాగుతూనే ఉంటుంది. ఆ తరువాత ఎప్పుడో గుర్తింపు వస్తుంటుంది. అలా గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న పాఠశాలలు ఏమిటనేది డీఈవోలకు, ఎంఈవోలకు తెలుసు. గుర్తింపు లేని పాఠశాలల్లో అడ్మిషన్లు తీసుకుంటున్న విషయం సైతం ఎంఈవో, డీఈవోలకు తెలిసినప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి. గుర్తింపు లేని పాఠశాలల యాజమాన్యాలు.. అధికారులు మిలాఖత్ కావడం వల్లనే ఇటువంటి పరిస్థితులు రాష్ట్రంలో కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే గుర్తింపు లేని పాఠశాలలపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విద్యార్తి సంఘాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 42,901 ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో సుమారు 28వేల వరకు ప్రభుత్వ స్కూల్స్ ఉండగా.. మిగిలిన 12వేలకు పైగా ప్రైవేటు పాఠశాలలు ఉంటాయి. ఇవన్నీ గుర్తింపు పొందిన పాఠశాలలు. 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు గుర్తింపు ఇచ్చే అధికారం జిల్లా విద్యాశాఖాధికారి(డిఈవో)కి ఉంటుంది. 8వ తరగతి వరకు గుర్తింపును ఇవ్వాలంటే రీజినల్ జాయింట్ డైరక్టర్(ఆర్‌జేడీ)కి అధికారం ఉంటుంది. ఇక 10వ తరగతి వరకు అనుమతి ఇవ్వాలంటే ప్రభుత్వం(పాఠశాల విద్య డైరక్టర్, కమిషనర్)కి అధికారం ఉంటుంది. హైదరాబాద్ మినహా జిల్లాల్లో ముందుగా.. 1 నుంచి 7వ తరగతి వరకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటారు. అయితే మొదటి సంవత్సరం అనుమతి రాకపోయినప్పటికీ వారు అడ్మిషన్లను తీసుకుంటారు. ఎందుకంటే 7వ తరగతి వరకు వారికి కామన్ బోర్డు పరీక్షలు ఉండవు కాబట్టి.. అడ్మిషన్లను తీసుకుంటారు. ఒకటి, రెండు సంవత్సరాలు గడిచిన తరువాత అధికారులను ఏదోరకంగా మభ్యపెట్టి గుర్తింపును తెచ్చుకుంటారు. ఆ తరువాత 7 నుంచి 10వ తరగతి వరకు అప్‌గ్రేడషన్ కోసం దరఖాస్తు చేసుకుంటారు. అలా దరఖాస్తు చేసుకొని మరో ఏడాది, రెండేళ్లల్లో వారి స్కూల్‌లోని పిల్లలు 10వ తరగతిలోకి వచ్చేనాటికి పూర్తిస్థాయిలో 10వ తరగతి వరకు గుర్తింపును తీసుకుంటారు. ఇక హైదరాబాద్‌లో ఎక్కువగా 10వ తరగతి వరకు అనుమతి కోసం ప్రైవేటు స్కూల్స్ దరఖాస్తు చేసుకుంటాయి. ఇలా దరఖాస్తు చేసుకున్న వాటిలో వెంటనే గుర్తింపు వచ్చేది కార్పొరేట్ స్కూల్స్‌కి, పెద్దస్థాయిలో స్కూల్‌ను ఎస్టాబిష్ చేసే వారికి గుర్తింపు వెంటనే వస్తుంది. మిగిలిన వాటికి ఏడాది లోపు.. ఒక్కోసారి స్కూల్ ప్రారంభించిన తరువాత రెండో సంవత్సరంలో గుర్తింపు లభిస్తున్న ఘటనలు కూడా ఉంటున్నాయి. హైదరాబాద్‌లో ప్రతి ఏడాది కూడా సుమారు 400 నుంచి 500 వరకు కొత్తగా ప్రైవేటు స్కూల్స్ అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటూ ఉంటాయి. ఇలా దరఖాస్తు చేసుకున్న వాటన్నింటికీ అదే ఏడాదిలో అనుమతి లభించదు. కానీ స్కూల్ ప్రారంభించుకోవడానికి వారికి పర్మిషన్ ఇస్తారు. పర్మిషన్ ఇవ్వడం వేరు.. పాఠశాలకు గుర్తింపు ఇవ్వడం వేరు. కానీ పాఠశాలలను ప్రారంభించే యాజమాన్యాలు మాత్రం మాకు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందని చెప్పి స్కూల్‌ను ప్రారంభించి అడ్మిషన్లను తీసుకుంటూ ఉంటారు. ఇలా పర్మిషన్ లేకుండా కొనసాగే స్కూల్స్ వివరాలను ఒకరకంగా చెప్పాలంటే పాఠశాల విద్య శాఖ అధికారుల దగ్గర కూడా పూర్తిస్థాయిలో ఉండకపోవచ్చనే అనుమానాలను పలు సంఘాలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రతి ఏడాది కూడా 10వ తరగతిలో అనుమతి ఇవ్వాలని పరీక్షలకు ముందు పాఠశాల విద్య శాఖకు దరఖాస్తులు వస్తుంటాయి. వాటిని పరిశీలించి విద్యార్థులు భవిష్యత్ దృష్ట్యా ప్రభుత్వం వారిని 10వ తరగతి పరీక్షలకు అనుమతిస్తూ ఉంటారు. ఇలాంటి ఘటనలు ప్రతి ఏడాది జరుగుతుంటాయి. అయితే ఒక్కో ఏడాది వాటి సంఖ్య మారుతూ ఉంటుంది. 2025-26లో కొత్తగా పాఠశాలలను ప్రారంభించడానికి అనుమతించాలని కోరుతూ సుమారు 500 వరకు దరఖాస్తులు వచ్చినట్టు పాఠశాల విద్య ఉన్నతాధికారులు చెప్పారు. ప్రైవేటు స్కూల్ కొత్తగా ప్రారంభించాలంటే ఉండాల్సిన మౌలిక వసతులు, ప్లే గ్రౌండ్‌తోపాటు టీచర్లు, బోధనేతర సిబ్బంది, భవనాలు తదితర వాటిన్నింటిని పరిశీలించాల్సి ఉంటుంది. పాఠశాల ప్రారంభించే సమయంలో ప్లేగ్రౌండ్‌ను ఎక్కడో చూపిస్తారు.. కానీ పిల్లలను అక్కడికి ఒక్కరోజూ కూడా తీసుకెళ్లని పరిస్థితి ఉంటుంది. అయినప్పటికీ అధికారులు పాఠశాలకు గుర్తింపును ఇస్తుంటారు. ఇక పాఠశాల ప్రారంభించిన తరువాత ఫీజుల విషయంలోనూ ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటారు. ఒక్కో స్కూల్ ఒక్కో రకంగా ఫీజులను వసూలు చేస్తారు. బడ్జెట్ ప్రైవేటు స్కూల్స్‌లో ఒకరకమైన ఫీజు, ప్రైవేటు స్కూల్స్‌లో ఒకరకమైన ఫీజు.. కార్పొరేట్, ఇంటర్నేషనల్, ఇంటిగ్రేటెడ్, ఫౌండేషన్ స్కూల్స్‌లో మరోరకమైన ఫీజులు ఉంటాయి. ఫీజుల నియంత్రణ కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ తమ నివేదికలను సమర్పించగా.. కమిటీ ప్రతిపాదనల మేరకు ఫీజులపై చట్టం చేయాలనే యోచనలో రాష్ట్ర సర్కార్ ఉన్నట్టు ఇప్పటికే ప్రకటించింది. అయితే వచ్చే విద్యా సంవత్సరం 2025-26 విద్యా సంవత్సరంలోనైనా ఫీజుల చట్టం వస్తుందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



ఉగ్రవాదులపై ఆపరేషన్ సిందూర్ సక్సెస్ నేపథ్యంలో కోల్‌కతాలో గురువారం భారత సాయుధ దళాలకు సంఘీభావంగా నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

## పాక్ ప్రధానిని సురక్షిత ప్రాంతానికి తరలించిన సైన్యం

**ఇస్లామాబాద్, మే 8:** పాకిస్తాన్‌పై భారత్‌ప్రయోగిస్తున్న క్షిపణులు, డ్రోన్ల దాడులకు పాకిస్తాన్ వణికిపోతోంది. ఇస్లామాబాద్‌ను కూడా టార్గెట్‌చేయడంతో ఆపై కూడా క్షిపణి దాడులు జరిగాయి. అంతేకాకుండా పాక్‌ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇంటిసమీపంలో డ్రోన్ల దాడులు జరగడంతో షరీఫ్‌ను సైన్యం సురక్షితప్రాంతానికి తరలించింది. పాక్ ప్రధానికి ఎలాంటి ముప్పులేదని ఆయన్ను సురక్షితంగా తరలించినట్లు పాక్‌రేంజర్స్ ప్రకటించింది. అలాగే ఐఎన్ఎస్ విక్రాంత్‌నుంచి కరాచి నౌకాశ్రయంపై భారత్ డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. కరాచి పోర్టులోని ఏడు కీలక కేంద్రాలపై దాడులుజరిగాయి. అలాగే పెషావర్‌లోని నాలుగు కేంద్రాల్లో కూడా డ్రోన్ల దాడులురిగినట్లు తెలుస్తోంది.

## అదుపులో పాక్ పైలట్

>> అదుపులోకి తీసుకుని అక్కడినుంచి తరలించినట్లు తెలుస్తోంది. పాక్‌క్షిపణులను కూల్చివేయడంలో ఎస్ 400 కీలకభూమిక పోషిస్తోంది. ఉదయం లాహోర్ డిఫెన్స్ వ్యవస్థను ధ్వంసంచేసిన భారత్ ఇపుడు ఇస్లామాబాద్, సియాల్‌కోట్, పివోకే, లాహోర్; రావల్పిండి, కరాచి వంటి నగరాలపై డ్రోన్లు, క్షిపణుల వర్షం కురిపిస్తోంది. అయితే పట్టుబడిన పైలట్‌నుంచి పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

## రేపటి నుంచే 'మిస్ వరల్డ్'

>> మరికొంత మంది ప్రతినిధులు వివిధ దేశాల నుంచి రానున్న రెండు రోజుల్లో వస్తారని మిస్ వరల్డ్ నిర్వాహకులు తెలిపారు. వీరికి తోడు 28 మంది మిస్ వరల్డ్ సంస్థ నుంచి నిర్వహణ ప్రతినిధులు, 17 మంది సహాయకులు వచ్చారు. గత వారం రోజులుగా వస్తున్నఅతిథులు అందరినీ తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలకు అనుగుణంగా స్వాగతం పలుకుతూ వారికి బస ఏర్పాట్లను టూరిజం శాఖ కల్పించింది. విదేశీ ప్రతినిధులు బస చేసిన ట్రిడెంట్ హోటల్ దగ్గర పోలీసులు భారీ భద్రత కల్పించారు. గురు,శుక్ర వారాల్లో ఈ కంటెస్టెంట్లు రిహార్సల్స్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. పోటీదారులను వివిధ గ్రూపులుగా ఏర్పాటు చేసి వారు పాల్గొనబోయే కార్యక్రమాల బ్రీఫింగ్ నిర్వాహకులు చేస్తున్నారు. వివిధ దేశాలకు చెందిన కంటెస్టెంట్లు విభిన్న కార్యక్రమాలు, తెలంగాణలో ఉన్న చారిత్రక,పర్యాటక ప్రదేశాల సందర్శనలో పాల్గొంటారు. అలాగే బ్రెస్ట్ క్యాన్సర్ నివారణ, మహిళలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను కూడా మిస్ వరల్డ్ కంటెస్ట్‌లో భాగంగా చేపడుతున్నారు. ఏర్పాట్లపై ఇప్పటకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఉన్నతాధికారులతో సమీక్షించారు. అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. ప్రకృతి, పర్యావరణ పరంగా అన్నిహంగులు ఉన్నా,తెలంగాణ ఆరంగంలో వెనుకబడిందని,ఇకపై తెలంగాణ జరూర్ ఆనా(తప్పకుండా తెలంగాణ రండి, పర్యటించండి.)అనే నినాదాన్ని విస్తృతంగా ప్రపంచవ్యాప్తం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా పర్యాటకరంగం పెరగటం, పెట్టుబడుల సాధన, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ప్రభుత్వంభావిస్తోంది.

## తరిమికొడతాం

>> పేర్కొన్నారు. అంతా ఒకే గొంతుకై, ఒకే స్వరంతో గళం వినిపిద్దామని పిలుపునిచ్చారు.ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమ త్వంపై దాడి చేయాలనుకుంటే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లేనని, ఈ భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లేని అన్నారు. 140 కోట్ల మంది భారతీయులమంతా ఒక్కటేనని అన్నారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవటంలో అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీల మధ్య భిన్న అభిప్రాయాలు ఉండాలని అన్నారు.కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదులను అణిచివేసేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించా రని చెప్పారు. ఇదీ భారతీయుల స్ఫూర్తి అని తెలిపారు. ప్రపంచ దేశాల్లోనే భారత్ ఒక గొప్ప దేశంగా నిలబడిందని, భారత్ అనుసరిస్తున్న శాంతి విధానానికి పరీక్ష పెట్టొద్దని పేర్కొన్నారు. పహల్గాంలో మహిళల సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్ సరైన జవాబు అని తెలిపారు.భారత్ తలుచుకుంటే ప్రపంచపటంలో పాకిస్థాన్ ఉండదని హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉందని, ఆ వీర జవాన్‌లకు 140 కోట్ల భారతీయులు అండగా నిలబడతారని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వదలచుకున్నామని అన్నారు. దేశ రక్షణలో అందరం ఒక్కటేనని చాటుతూ తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తినిచ్చేందుకే సంఘీభావ ర్యాలీ నిర్వహించామన్నారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఒక్కటవుతా మని పేర్కొన్నారు. మేం శాంతి కాముకులం, అది మా చేతగానితనం అనుకుని మా ఆడబిడ్డల నుదిటి సిందూరం తుడిచేయాలనుకుంటే, వారికి ఆపరేషన్ సిందూర్‌తో సమాధానం చెబుతామని హెచ్చ రించారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామని తెలిపారు. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద వరకు ర్యాలీ జరగగా, అక్కడ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ప్రసంగించిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డి మొదట తెలుగులో తర్వాత హిందీలో ప్రసంగించారు. పహల్గాం ఉగ్రదాడుల్లో మరణించిన 26 మంది చిత్ర పటాలకు నివాళులు అర్పించారు. ఇండియన్ ఆర్మీకి మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ర్యాలీలో భారీగా జాతీయ జెండాలు ప్రదర్శించారు.

# 12న ఇ సెట్ పరీక్ష

**19,672 మంది దరఖాస్తు.. 86 పరీక్షా కేంద్రాల ఏర్పాటు**

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బీఈ, బీటెక్, బీ ఫార్మసీ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరం(లేటరల్ ఎంట్రీ)లో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్-2025 ను ఈ నెల 12న నిర్వహించనున్నారు. ఈసీఈ, ఈఐఈ, సీఎస్ఈ, ఈఈఈ, సివిల్, ఎంకానికల్, సిహెచ్ఈ, మైనింగ్, ఎంఈటీ, పీహెచ్ఎం, బీఎస్ఎం కోర్సుల్లో ప్రవేశాలు తీసుకోనున్నారు. ఈ సెట్-2025కి సంబంధించి 19,672 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 86 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఈ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ పి చంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షను ఈ నెల 12న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 25న జారీ చేయగా ..మార్చి 3 నుంచి ఏప్రిల్ 19 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుండగా.. ఉదయం 7.30 గంటల నుంచే అభ్యర్థులను పరీక్షా కేంద్రాలోనికి అనుమతించనున్నారు. ఒక్క నిమిషం లేట్ అయినా అనుమతించరు. హైదరాబాద్ రీజియన్‌లో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా.. తెలంగాణ జిల్లాల్లో మరో 40 కేంద్రాలను కలిపి మొత్తం 86 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లలో ఐటిడిఎ పరిధిలో ఉన్నవారికి ప్రాధాన్య ఇవ్వాలి: మంత్రి సీతక్క

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త :**ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఐటిడిఏ పరిధిలో నివసిస్తున్న వారికే ప్రాధాన్యత ఇవ్వాలని పంచాయితీరాజ్‌శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఐటిడిఏ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై గురువారం సచివాలయంలో గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతిబుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డిలతో మంత్రి సీతక్క సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ఐటీడీఏ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విధివిధానాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని జిల్లాల్లో కలెక్టర్లు పర్యవేక్షిస్తుండగా ఐటీడీఏ పరిధిలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్లకు అప్పజెప్పాలని ఆమె సూచించారు. ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఐటీడీఏ పీవోలకు పంపి అర్హులను గుర్తించాలని ఆదేశాలు జారీ చేశారు.ఐటీడీఏ పరిధిలో చాలామంది ఇంకా పాకల్లోనే నివసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## వ్యవసాయ వ్యర్థాల నుంచి గ్యాస్

**రూ.1,500 కోట్లతో 20 బయోప్లాంట్లు**

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త :** వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం వల్ల నేల ఆరోగ్యం, పంటల నాణ్యత నశించడమే కాక, గాలి కాలుష్యం కూడా పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో రైతులకు ఆదాయ మార్గం కల్పించడమే కాక పర్యావరణ పరిరక్షణను లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ రాష్ట్రం పంట వ్యర్థాల నుంచి బయోగ్యాస్ తయారీ దిశగా శక్తివంతమైన అడుగు వేసింది. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1,500 కోట్ల వ్యయంతో 20 బయోగ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ఒప్పందాలు కుదిరాయి. ప్రతి ప్లాంట్‌కు రోజుకు 15 టన్నుల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంటుందని ఒప్పందాల్లో ప్రతిపాదించారు. ఇలా మొత్తం రోజువారీ ఉత్పత్తి లక్ష్యం 225 టన్నులుగా ఉంది. ఇక ఈ ప్లాంట్లకు ఏటా 7.5 లక్షల మెట్రిక్ టన్నుల వరి గడ్డి వినియోగించనున్నారు. తద్వారా ఉత్పత్తి చేయబోయే బయోగ్యాస్ 82,125 టన్నులుగా ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాకుండా 3 లక్షల టన్నుల సేంద్రియ ఎరువు ఉత్పత్తి అవుతుంది. ఈ ప్రాజెక్టుల ద్వారా 57.84 లక్షల ఎల్పిజి సిలిండర్లకు సమానమైన బయో గ్యాస్ ఉత్పత్తి జరుగుతుందని అంచనా. ఈ ప్రాజెక్టులను మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, ఖమ్మం, సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి, వనపర్తి, మహబూబ్‌నగర్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

## పాతబస్తీలో 13న మిస్ వరల్డ్ ప్రతినిధుల హెరిటేజ్ వాక్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 8:** హైదరాబాద్‌లో నిర్వహించే మిస్ వరల్డ్ ఈవెంట్‌తో చార్మినార్, లాడ్ బజార్ లకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కనుంది. మిస్ వరల్డ్ ఈవెంట్ లో భాగంగా ఈ నెల13 న సాయంత్రం హైదరాబాద్ నగరంలోని చార్మినార్, లాడ్ బజార్‌లలో హైదరాబాద్‌తోపాటు చార్మినార్, లాడ్ బజార్ సాంస్కృతిక వైభవాన్ని, వైవిధ్యాన్ని చారిత్రక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసేల హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నారు. లాడ్ బజార్‌లో మిస్ వరల్డ్ ప్రతినిధులు స్థానిక కళాకారులతో మాట్లాడనున్నారు. 120 దేశాల మిస్ వరల్డ్ ప్రతినిధులు హాజరయ్యే ఈ హెరిటేజ్ వాక్ ను 150 కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఈ ఈవెంట్‌ను తిలకిస్తారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను తెలంగాణకు ఆకర్షించేలా ప్రణాళిలు సిద్ధం చేశారు. చారిత్రక చార్మినార్ కట్టడం, లాడ్ బజార్ ప్రత్యేకతలను మిస్ వరల్డ్ ప్రతినిధులు వివరించి వరల్డ్ టూరిస్ట్ డెస్టినేషన్ స్పాట్‌గా ప్రమోట్ చేయనున్నారు. నిజాం పాలనలో వెలసినలాడ్ బజార్‌కు 400 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. బాంగిల్స్ రాజధానిగా ఈ ప్రాంతం సుప్రసిద్ధం. రంగురంగుల పేర్లు, మణులు, జరీ పనితో కూడిన సాంప్రదాయిక గాజులు ఇక్కడి ప్రత్యేకత. ప్రతి పెళ్లి సీజన్లో ఇది జనాల ఆకర్షణకేంద్రం.ఇక్కడ నాణ్యమైన ముత్యాలు, నగలు సరసమైన ధరల్లో లభిస్తాయి. హస్తకళల హబ్‌గా కూడా పేరుంది. చిత్రకళ, నకాశీ పని, ఇస్లామిక్ ఆర్ట్ వంటి సాంప్రదాయిక హస్తశిల్ప వస్తువులు ఇక్కడ లభిస్తాయి. ఇత్తార్ (సువాసనలు), ఖురాన్ ప్రతులు, సాంస్కృతిక వస్తువులతో ఇది ఇస్లామిక్ ఆర్ట్‌కి ప్రతీకగా ఉంది. ఓల్డ్ సిటీ ఇటుకల రోడ్లు, సజీవమైన దుకాణాలు, సాంస్కృతిక సువాసనలు ప్రతి ఒక్కరినీ ముగ్ధులను చేస్తాయి. 1591లో కుతుబ్ షాహీ రాజు ముహమ్మద్ కులీ కుతుబ్ షా నిర్మించిన చార్మినార్, హైదరాబాద్ సాంస్కృతిక గర్వాన్ని ప్రతిబింబిస్తుంది. నాలుగు మినార్లతో కూడిన ఈ స్మారకం ఇండోఇస్లామిక్ డిజైన్ కు నిదర్శనం. ప్లేగు నివారణ తర్వాత నగర స్థాపనకు గుర్తుగా నిర్మించబడింది. 56 మీటర్ల ఎత్తు, 45 మీటర్ల వెడల్పుతో ఇది హైదరాబాద్ కు "హార్ట్"గా ఉంది.మినార్ల పై నుంచి పాత నగరం, మక్కా మసీదు అద్భుత దృశ్యాలు కనిపిస్తాయి. ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తింపు కోసం ప్రతిపాదించబడింది. ఇది నిజాం కాలం నుంచి నేటి వరకు హైదరాబాద్ ఐకాన్‌గా ఉంది.

# నగరాన్ని కాపాడుకునేందుకే హైడ్రా

**ఆక్రమణదారులకు అదంటే భయం**

**నదుల ప్రక్షాళన మోదీ చేస్తే గొప్ప.. మేం చేస్తే తప్పా?**

**హైడ్రా పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి**




గురువారం హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించిన తర్వాత మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** కబ్జాలతో కను మరుగవుతున్న మహానగరానికి కాపాడుకునేందుకు హైడ్రా పుట్టిందని కూల్చివేతల్లో పేదలపై సానుభూతి చూపించినా.. పెద్దలపై కఠినంగా వ్యవహరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈమేరకు గురు వారం హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధభవన్ వద్ద ఏర్పాటు చేసిన హైడ్రా పోలీస్ స్టేషన్‌ను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవిగుప్త, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హైడ్రా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 122 వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఓల్డ్ సిటీ అంటే ఒరిజినల్ సిటీ అని మన పూర్వీకులు మనకు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మనకు మనుగడ ఉండదని, 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్ నగరాన్ని కాపాడుకునేందుకు హైడ్రా ఉపయోగ పడుతోందని తెలిపారు. 76 ఏళ్లలో రాజ్యాంగాన్ని 100 సార్లకు పైగా సవరించుకున్నామని, మంచి పరిపాలన అందించేందుకే రాజ్యాంగాన్ని అన్నిసార్లు సవరించుకున్నామని, నగరాభివృద్ధి కోసం గత ముఖ్యమంత్రులు ఎన్నో చట్టాలు చేశారని అన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి అప్పటి నిజాం కన్నీరు పెట్టుకున్నారని, కన్నీరు పెట్టుకుని నిజాం హైదరాబాద్‌కు మళ్లీ అలాంటి పరిస్థితి రావొద్దని భావించి గొప్ప ఇంజనీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను పిలిపించి హైదరాబాద్‌లో మూసీకి డ్రైనేజ్ వ్యవస్థ నిర్మించారని గుర్తు చేశారు.

**చెరువులు, నాలాలు ఆక్రమించిన వారికే హైడ్రా అంటే భయం..**

హైడ్రా అంటే ఇళ్లు కూల్చేది అన్నట్లుగా కొందరు దుష్ప్రచారం చేశారని, హైడ్రా అంటే ప్రభుత్వ, ప్రజల ఆస్తులు రక్షించేదని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. చిన్న వర్షం వస్తే నగరంలో కాలనీలు మునిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కాలనీలకు వెళ్లే దారులను పెద్దలు ఆక్రమిస్తున్నారని, కబ్జాలు గుర్తించి చెరువులు, నాలాలు, కాలనీల రోడ్లను హైడ్రా రక్షిస్తోందని తెలిపారు. నదుల ప్రక్షాళన మోదీ చేస్తే గొప్ప.. తెలంగాణ ప్రభుత్వం చేస్తే తప్పా? అని సీఎం ప్రశ్నించారు. మూసీలో ఆక్రమణలు తొలగిస్తే రియల్ ఎస్టేట్ పడిపోతుందని దుష్ప్రచారం చేశారని, కంచె గచ్చిబౌలి భూముల్లో అభివృద్ధి పనులు చేపడితే దాన్ని కూడా అడ్డుకున్నారని, ఎంజీ భారత్ అనే నెపం చేతిలో ఉన్న 400 ఎకరాల భూములను మేం కాపాడామని తెలిపారు.

**హైడ్రాను మరింత బలోపేతం : కమిషనర్ రంగనాథ్**

హైడ్రా అనేది ప్రత్యేక వ్యవస్థగా అవతరించిందని, హైడ్రాకు సీఎం రేవంత్ రెడ్డి అనేక అధికారాలు ఇచ్చారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. అనేక అధికారాలు ఒక దగ్గర కేంద్రీకరించడం వల్ల హైడ్రా పని సులభమవుతుందని, బుల్కాపూర్ నాలాకు సంబంధించిన సమస్యను ప్రత్యేక అధికారాలతో హైడ్రా ఒక రోజులోనే పరిష్కరించిందని గుర్తు చేశారు. దుండిగల్ రెండు చెరువుల మధ్య ఉన్న నాలా సమస్యను పరిష్కరించి అక్కడి ప్రజలకు ఊరట కల్పించామని సంతోషం వ్యక్తం చేశారు.

# ఆపరేషన్ సిందూర్‌పై తప్పుడు ప్రచారంచేస్తే కఠినచర్యలు

**సోషల్ మీడియాను నిశితంగా పరిశీలిస్తున్నాం: సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరిక**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 8:** ఆపరేషన్ సిందూర్‌పై దుష్ప్రచారం చేసే వారిని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ) హెచ్చరించింది. ఆపరేషన్ సిందూర్‌పై నకిలీ వార్తలు(ఫేక్ న్యూస్), తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేసినా, లేదా తప్పుడు పోస్టులు పెట్టినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని పేర్కొంది.

తాము సోషల్‌మీడియాను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో తెలిపింది. సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక ప్రచారంపై నిఘా ఉంచాలని కేంద్ర హోంశాఖ ఇప్పటికే పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసి వంద మందిని మట్టుబెట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్ అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఆ భేటీలోనే అన్ని రాష్ట్రాలకు కేంద్రం పలు కీలక సూచనలు చేసింది. ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ భద్రత గురించి తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే అకౌంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దేశం నుంచి లేదా విదేశాల నుంచి భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే ఆయా సామాజిక మాధ్యమ అకౌంట్లను వెంటనే బ్లాక్ చేయాలని పేర్కొంది. ఈ సందర్భంగా సరిహద్దు ప్రాంతాల్లోని ప్రభుత్వాలకు, భద్రతా దళాలకు మధ్య కమ్యూనికేషన్ సంబంధాలు పెంచాలని హోంశాఖ ఆదేశించింది. ఈ మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అలాంటి ఖాతాలను పర్యవేక్షిస్తోంది.

# ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్లు పెరిగేలా చూడాలి

**జూన్ 6 నుంచి బడిబాట**

**విద్య శాఖ అధికారులకు యోగితారాణా ఆదేశాలు**

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా ఉపాధ్యాయులు, ఎంఇఒలు, డిఇఒలు చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా సూచించారు. పాఠశాల విద్య శాఖ అధికారులతో కార్యదర్శి జూమ్ మీటింగ్ నిర్వహించి పలు సూచనలు చేశారు. రానున్న 2025-26 విద్యా సంవత్సరానికి పలు సూచనలు చేశారు. బడిబయట ఉన్న పిల్లల వివరాలను సేకరించాలని.. వారిలో ఎక్కువ మంది బడుల్లో చేరేలా చూడాలన్నారు. రాష్ట్రంలో జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో కాకుండా ప్రైవేటు స్కూల్స్‌లో చేరడానికి గల కారణాలను అన్వేషించాలన్నారు. జూన్ 6 నుంచి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో పాఠశాలలు ప్రారంభించే దానికంటే ముందుగానే విద్యార్థులకు నోట్‌బుక్స్‌తోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలను అందించేలా చూడాలన్నారు. అలాగే పిల్లలకిచ్చే ఉచిత యూనిఫామ్స్‌ను కూడా స్కూల్స్ ప్రారంభం కంటేముందుగానే చేర్చేలా చూడాలన్నారు. సమ్మర్ క్యాంపులను ఇప్పటి వరకు ప్రారంభించని జిల్లాలు.. వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో 30 మందికంటే ఎక్కువ మంది పిల్లలున్న ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో ఏఐ ఏఎక్స్‌ఎల్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసేలా కలెక్టర్లతో మాట్లాడాలని డీఈవోలను ఆదేశించారు. చిన్న చిన్న మరమ్మత్తులు ఉన్న ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో బడులు ప్రారంభించేకంటే ముందుగానే మరమ్మత్తు పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా డీఈవోలను ఆదేశించారు.

## ఆపరేషన్ సిందూర్‌ను ఎగతాళి చేసిన ప్రొ. సుజాతపై చర్యలు తీసుకోవాలి

**గవర్నర్‌కు, సిఎంకు లేఖ రాసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** ఆపరేషన్ సిందూర్‌ను ఎగతాళి చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం, భారత సైనికుల త్యాగాన్ని అపహాస్యం చేయడమే అని, వారి త్యాగాన్ని, ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా పోస్టు ఉందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆపరేషన్ సింధూర్‌ను ఎగతాళి చేసిన శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్, తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ అడ్వైజరీ మెంబర్ సూరపెల్లి సుజాతపై చర్యలు తీసుకోవాలని గవర్నర్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ లేఖ రాసారు. "సిందూరం అంటే రక్తసింధూరం లాంటిదా? నేనేదో భక్తి, పూజ, శుభానికి సంకేతం అనుకునేదాన్ని, యుద్ధాలు శవాలను, శకలాలను మిగులుస్తాయి. కాని శాంతిని కాదు. బాధ్యతాయుతమైన ప్రభుత్వ పదవిలో ఉండి, విద్యార్థులకు దేశభక్తి నింపాల్సింది పోయి, దేశద్రోహిలా పోస్టులు పెట్టడం బాధ్యతారాహిత్యానికి సంకేతమంటూ పోస్టు చేశారు. ప్రొ. సుజాతను తక్షణమే తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ అడ్వైజరీ బోర్డు నుంచి తొలగించాలి. ప్రభుత్వ ఉద్యోగిగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు.

## ఇంజినీరింగ్‌లో మార్కులు తక్కువ వచ్చాయని విద్యార్థిని ఆత్మహత్య

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త:** ఇంజనీరింగ్ చదువుతున్న కన్నెవేని సంజన రెడ్డి మార్కులు తక్కువ వచ్చాయని మనస్థాపంచింది బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది. టౌన్ ఎస్సై మన్మథరావు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపులో నివాసం ఉంటున్న కన్నవేణి మల్లారెడ్డి కూతురు సంజన రెడ్డి హైదరాబాదులో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం పూర్తి కాగా మార్కులు తక్కువ వచ్చాయని మనస్థాపం చెంది ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తండ్రి మల్లారెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బలూచిస్థాన్‌లో పాక్ జెండాలు తొలగింపు

**స్వతంత్ర దేశంగా చెపుతున్న లిబరేషన్ ఆర్మీ**

**పాక్‌లో మూసివేసి తమ వద్దకు రావాలని విదేశీ రాయబారులకు పిలుపు**

**ఖైబర్‌ఫక్తూన్‌క్వా, మే 8:** పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో స్వాతంత్ర్య పోరాటం మరో మారు తీవ్రరూపం దాల్చింది. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) తన కార్యకలాపాలను ముమ్మరం చేయడంతో పాకిస్థాన్ ప్రభుత్వానికి కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న తరుణంలో, ప్రస్తుత పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకుంటూ బీఎల్ఏ తమ ప్రత్యేక దేశ డిమాండ్‌ను బలంగా వినిపిస్తోంది. బలూచిస్థాన్ లోని అనేక ప్రాంతాల్లో స్థానిక బలూచ్ ప్రజలు పాకిస్థాన్ జాతీయ పతాకాలను తొలగించి, వాటి స్థానంలో బలూచిస్థాన్ జెండాలను ఎగురవేస్తున్నారు. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా, బలూచిస్థాన్ స్వాతంత్రానికి అనుకూలంగా నినాదాలు చేస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో కనిపిస్తున్నాయి. భారత ఆపరేషన్ సిందూర్, డ్రోన్ దాడుల వంటి పరిణామాల నేపథ్యంలో ఈ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని కొన్ని వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామాలపై మీర్ యార్ బలూచ్ అనే వ్యక్తి చేసిన ట్వీట్ సామాజిక మాధ్యమంలో వైరల్ అయింది. బలూచ్ ప్రజలు తమ సొంత జెండాలను ఎగురవేయడం, పాకిస్థానీ జెండాలను దించివేయడం ప్రారంభించారు. ప్రపంచ దేశాలు పాకిస్థాన్ నుంచి తమ దౌత్య కార్యాలయాలను ఉపసంహరించుకుని, కొత్తగా ఆవిర్భవిస్తున్న బలూచిస్థాన్ దేశానికి మార్చాల్సిన సమయం ఆసన్నమైంది. పాకిస్థాన్‌కు వీడ్కోలు, బలూచిస్థాన్‌కు స్వాగతం అంటూ ఆ ట్వీట్‌లో బీఎల్ఏ తరఫున పిలుపునిస్తున్నట్లుగా పేర్కొన్నారు. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఇది వరకే పాకిస్థాన్ సైనికులను లక్ష్యంగా చేసుకుని దాడులను కొనసాగిస్తోంది. ఈ దాడులకు తోడు, ఇప్పుడు సాధారణ బలూచ్ పౌరులు కూడా పాకిస్థాన్ జెండాలను తొలగించే కార్యక్రమాల్లో పాల్గొనడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. 1971 నుండి బలూచిస్థాన్ ప్రత్యేక దేశం కోసం పాకిస్తాన్‌తో సంఘర్షణ కొనసాగుతూనే ఉంది. ప్రస్తుత ప్రాంతీయ ఉద్రిక్తతలను బలూచ్ లిబరేషన్ ఆర్మీ తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేయడానికి ఒక అవకాశంగా భావిస్తున్నట్టు విశ్లేషకులు భావిస్తున్నారు.

# మిస్ వరల్డ్ కార్యక్రమానికి సిద్ధమైన పోటీదారులు

**గచ్చిబౌలిలో అలరించిన కంటెస్టెంట్స్ రిహార్సల్లు**

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త :** గచ్చిబౌలి స్టేడియంలో మే 10న జరగనున్న మిస్ వరల్డ్-2025 ప్రారంభ కార్యక్రమానికి పోటీదారులు సిద్ధంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో గురువారం జరిగిన రిహార్సల్స్ ఉత్సాహంగా కొనసాగాయి. ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్న వివిధ దేశాల పోటీదారులు స్టేజ్‌పై తమ నడకలతో, నవ్వులతో, ఆకర్షణీయ కాస్ట్యూమ్స్‌తో అందంగా కనిపించారు. వారి ప్రతిభకు తగిన కార్యక్రమాలను ఎంపిక చేసుకొని ప్రాక్టీస్ చేశారు. సమయాను కూలంగా స్టేజ్ ఎంట్రీలు, గ్రూప్ మూవ్‌మెంట్స్, లైటింగ్, మ్యూజిక్ సెట్ అప్ తదితర అంశాలను నిర్వాహకులు పరిశీలించారు. ప్రధాన కార్యక్రమానికి ముందస్తుగా ప్రతి అంశాన్ని శ్రద్ధగా పరిశీలిస్తూ రిహార్సల్స్ పూర్తిచేశారు.ఈ ప్రారంభ వేడుకలో భారతీయ, అంతర్జాతీయ సాంస్కృతిక మేల వింపుగా కార్యక్రమం ఆకట్టుకునేలా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. వీవీఐపీ బ్లాకులు, మీడియా గ్యాలరీ, భద్రత, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి.

# ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలా?

**పాక్ వైఖరిని ఆక్షేపించిన భారత్**



**న్యూఢిల్లీ, మే 8:** ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిన పాక్‌ప్రభుత్వంపై భారత్ ధ్వజమెత్తింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ పెంచి పోషిస్తున్నదనడానికి ఇంతకంటే ఉదాహరణలు ఏమున్నాయని భారత్ విదేశాంగ కార్యదర్శి, రక్షణశాఖ అధికారులు ధ్వజమెత్తారు. తాము చేసిన ఉగ్రదాడుల్లో ముగ్గురు చనిపోయారని, వారికి పాకిస్తాన్‌ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిందని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్‌లో 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారని అధి కారులు తెలిపారు. ఉగ్రాడిలో చనిపోయిన టెర్రిస్టుల శవపేటికలకు పాకిస్తాన్ జాతీయ జెండాను కప్పి ప్రభుత్వ లాంఛనాలు అమలు చేసారని దుయ్యబట్టారు. తాముచేసిన దాడుల్లో చనిపోయింది మొత్తం ఉగ్రవాదులేనని, వారం దరికీ ప్రభుత్వ అధికారిక లాంఛనాలు అమలుచేయడం పాకిస్థాన్‌కు అలవాటుగా మారిం దన్నారు. క్వారి అబ్దుల్ మాలిక్ ఖాలిద్, ముదాస్సిర్‌లకు ప్రభుత్వ లాంఛ నాలతో అంత్యక్రియలు నిర్వహించారు. పాకిస్థాన్ ఆర్మీ అధికారులు కూడా వీరి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.
వీరు ముగ్గురూ కూడా నిషేధిత జమాత్ ఉద్ దవాకు చెందిన ఉగ్రవాదులని హాఫీజ్ సయీద్ నిర్వహిస్తున్న ఉగ్రసంస్థలో చురుకుగా పాల్గొంటున్నారన్నారు.
దాడులు జరిపిన మురిద్కేలోనే వీరి అంత్యక్రియలు జరిగాయి. మురిద్కే పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో ఉంది. భారత్ అంచనాల ప్రకారం పాకిస్థాన్‌లో ఈ కేంద్రాల్లోనే ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నట్లు తేలింది. ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రంగా పాకిస్తాన్ నిలుస్తోందని, ఉగ్రవాదంలోనే ప్రతిష్టపెంచుకుంటున్నదని భారత్ అంతర్జాతీయ వేదికలపై పదేపదే గుర్తుచేసింది. అయినా కూడా తరచూ ఉగ్రమూకల దాడులు చేస్తున్నాయన్నారు.

# తలసేమియాపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:**తలసేమియాతో దేశవ్యాప్తంగా 15 లక్షల మంది చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం ఢిల్లీలో అంతర్జాతీయ తలసేమియా డే సందర్భంగా కోలిండియా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ దేశంలో తలసేమియాను పారదోలేందుకు సమాజం మొత్తం ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. అభం శుభం తెలియని చిన్నారులతోపాటు వారి కుటుంబసభ్యులంతా మానసికంగా, ఆర్థికంగా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ వ్యాధిపై సమాజంలో అవగాహన కల్పించడాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశంలో కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ పథకం కింద పేద, మధ్య తరగతికి చెందిన కోట్ల మంది ప్రజలకు ఉచితంగా వైద్యం అందుతుందన్నారు. ఒకప్పుడు అనారోగ్యం పాలైతే ఆస్తులు అమ్ముకొని, అప్పులు చేసి మరీ చికిత్సలు చేయించుకోవాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ పథకం వచ్చినప్పటి నుంచి పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజలకు ఆస్పత్రుల ఖర్చులు భరించాల్సి అవసరం లేకుండా పోయిందన్నారు. దేశ ఆర్థిక, సామాజిక వృద్ధిలో పాలుపంచుకునేందుకు కోలిండియా ఎప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు. ఇందులో భాగంగా గత 10 ఏళ్లుగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద దాదాపు రూ.6 వేల కోట్లుకు పైగా నిధులు ఖర్చు చేసిందన్నారు. దేశంలోని మారుమూల ప్రాంతాల్లో ముఖ్యంగా గనుల కార్యకలాపాలు జరుగుతున్న ప్రాంతాల్లో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అంకితభావంతో పనిచేస్తుందన్నారు. తలసేమియా బాల సేవ యోజన ద్వారా తలసేమియా బాధితులకు కోలిండియా చికిత్స అందిస్తుందన్నారు. దేశంలో తలసేమియాతో దాదాపు 15 లక్షల మంది బాధపడుతున్నారని, వీరికి ఎప్పటికప్పుడు రక్తమార్పిడి చేయిస్తూ ఉండాలన్నారు. దీంతో చిన్నారుల కుటుంబాలు తీవ్ర మనో వేదనకు గురవుతుంటారన్నారు. ఈ వ్యాధికి సంబంధించి మందులు కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వచ్చేదన్నారు. ఈ నేపథ్యంలో తలసేమియా చిన్నారులను ఆదుకునేందుకు కోలిండియా పెద్ద మనసుతో ముందుకొచ్చిందన్నారు. కోలిండియా ఆధ్వర్యంలో రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేసి, దాదాపు 700కు పైగా బోన్ మ్యారో (ఎముక మజ్జ) మార్పిడి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించారన్నారు. తొలుత ఈ పథకాన్ని 4 ఆస్పత్రుల్లో ప్రారంభించి, ఇప్పుడు 17 ఆస్పత్రుల్లో ఈ సేవలు అందిస్తున్నారు. భవిష్యత్తులో ఒక్కో రాష్ట్రంలో కనీసం ఒక్కో ఆస్పత్రిని ఈ జాబితాలో చేర్చి, తలసేమియా చిన్నారులకు చికిత్స అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఆస్పత్రుల్లో తలసేమియాతో పాటు అప్లాస్టిక్ అనీమియాకు చికిత్స అందిస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా దీనిపై సమాచారం అందించేందుకు కోలిండియా పోర్టల్ రూపొందించింది. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ద్వారా కూడా మైనింగ్ జరిగే ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నామన్నారు. ఇప్పటివరకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేశామన్నారు. టిబి ముక్త భారత్ తరహాలోనే తలసేమియా ముక్త భారత్ దిశగా మనం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తలసేమియాకు చికిత్స అందించడంతో పాటు ఎలా నివారించవచ్చో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అందరూ కలిసి అంకితభావంతో పనిచేస్తే తలసేమియాను నిర్మూలించవచ్చు అన్నారు.

కాళోజీ నారాయణ రావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, తెలంగాణ, వరంగల్
ఆటోనగర్ రోడ్, వరంగల్-506 002.
ఫోన్ నం.0870-2454555, ఇ-మెయిల్ Id: knruhswgl15@gmail.com
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీస్ నం: 02/E2/KNRUHS/2025, తేది: 08.05.2025
"KNRUHS అడ్మినిస్ట్రేటివ్ భవనం, తెలంగాణ, వరంగల్ వద్ద ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా సౌర రూఫ్‌టాప్ యొక్క సరఫరా & స్థాపన" పని నిమిత్తం 09.05.2025 నుండి 16.05.2025కు ఇ-టెండర్లు కోరబడుతున్నవి. ఇ-టెండర్ యొక్క పూర్తి వివరాలు వెబ్‌సైట్: tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- రిజిస్ట్రార్, KNRUHS, TS, వరంగల్
DIPR.No.1596-PP/CL/Advt/1/2025-26, తేది: 08.05.2025

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad.
O.A. No. 79 OF 2025
Summons under sub-section (4) of Section 19 of the Act, Read With Sub-Rules (2A) of Rule 5 of the Debt Recovery Tribunal Procedure Rules, 1993
Between:
CANARA BANK, Uppal Branch ...APPLICANT
And
1. M/s. Aqua Polyplast
2. R.Uday Shankar Sagar ...DEFENDANTS
And
2. R.Uday Shankar Sagar, S/o R.Shankaraiah, Aged about: 84 Years, R/o Door No. 1-7-71/67/A, Plot No.67, Devi Nilayam, Maheshwari Nagar, Street No.8, Habsiguda, Hyderabad-500007. ...DEFENDANT NO.2
SUMMONS BY PAPER PUBLICATION
WHEREAS OA/79/2025 was listed before Hon'ble Presiding Officer/Registrar on 10.06.2025. Whereas this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.2,21,19,112.41 (application along with copies of documents etc., annexed). In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 10-06-2025 at 10:30 AM, failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of this tribunal on this 5th day of May, 2025.
Registrar,
Debts Recovery Tribunal-II, Hyderabad

కొంత మందిని ఎల్లకాలం, అందరిని కొంతకాలం మోసం చేయగలరేమో కాని ఎల్లకాలం అందరిని మోసం చేయాలనుకోవడం అసాధ్యం.

-అబ్రహాం లింకన్

# సూత్రధారులే మూలం

ఎన్ని చట్టాలు చేసినా, మరెంతమంది అధికారులను నియమించినా, మరెన్ని సార్లు హెచ్చరించినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అరుదైన ఎర్రచందనం వృక్ష సంపద తరలిపోతూనే ఉన్నది. పట్టుబడిన స్మగ్లర్లపై కేసులు నమోదు చేస్తూనేఉన్నారు. జైళ్లకు పంపుతున్నారు. కొన్ని సందర్భాల్లో కాల్పులకూడా వెనుకాడడం లేదు. అయినా ఇవేమీ ఈ స్మగ్లింగ్‌ను ఆపలేకపోతున్నాయి. గత నెలలో కోట్లాది రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలు స్మగ్లర్లతోసహా పట్టుబడ్డాయి. గత నెలే కాదు అంతకుముందు కూడా ఈ ఎర్రచందనం తరలింపు నిరాటంకంగానే కొనసాగింది. ఈ అరుదైన ఎర్రచందనం వృక్షసంపదను కాపాడేందుకు ప్రత్యేకటాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. అవసరమైన అన్ని హంగులను కల్పించారు. ప్రాణాలకు తెగించి సిబ్బంది శక్తిమేరకు కృషి చేస్తున్నారు. ఏకంగా పదుల సంఖ్యలో స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చేతిలో మరణించినా ఏ మాత్రం వెరవడం లేదు. కొన్ని సందర్భాల్లో సిబ్బందిపై దాడులకు, చివరకు చంపడానికి కూడా స్మగ్లర్లు వెనుకాడడం లేదు. ఇందుకు వారు వాడుతున్న తుపాకులు, మారణాయుధాలే సజీవ సాక్ష్యం. గత యేడాది ఎర్రచందనం తరలిస్తున్న ఒక కారును కానిస్టేబుల్ ఆపే ప్రయత్నం చేయడంతో తొక్కించుకుంటూ స్మగ్లర్లు వెళ్లిపోయారు. తీవ్రంగా గాయపడ్డ కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే మరణించాడు. అయితే తమ సహచర ఉద్యోగిని ఢీకొట్టి పారిపోతున్న వాహనాన్ని మిగిలిన సిబ్బంది వెంబడించి కొంతదూరం వెళ్లిన తర్వాత పట్టుకోగలిగారు. వారు తమిళనాడుకు చెందినవారుగా గుర్తించారు. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అత్యంత విలువైన వృక్షసంపద తరలిపోతూనే ఉన్నది. ప్రతిసారి కూలి కోసం వచ్చి, చెట్లను కూలగొడుతున్న కూలీలే పట్టుబడుతున్నారు తప్ప వారి వెనుక ఉన్న పెద్దల హస్తం వెలుగుచూడడం లేదు. ఆ ప్రాంతంలో ఎవరిని అడిగినా ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరిది ఉందో కథలు కథలుగా చెప్తారు. అయినా పాలకపెద్దలు ఆ వైపు దృష్టిసారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా ఈ అక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు ప్రయత్నం చేయడం ప్రయోజనం లేకుండాపోతున్నది. ఆంధ్రప్రదేశ్, కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో మాత్రమే ఈ ఎర్రచందనం వృక్షాలు విస్తరించి ఉన్నాయి. వీటిని 1973లో అరుదైన వృక్షజాతులజాబితా సైడ్స్‌లోకి చేర్చారు. దీంతో ఎర్రచందనం దుంగల ఎగుమతిపై నిషేధం అమలులోకి వచ్చింది. వాస్తవంగా చూస్తే ఈ ఎర్రచందనానికి మనదేశంలో పెద్ద గిరాకీ లేదు. మార్కెట్ కూడా లేదని చెప్పొచ్చు. జపాన్, చైనా దేశాల్లో ఊహించని రీతిలో డిమాండ్ ఉంది. అవి అంతకంతకు పెరుగుతుండడంతో కోట్లాది రూపాయల ఆదాయం వస్తుండడం స్మగ్లర్లు ఈ దుంగలను విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సముద్ర మార్గాల ద్వారా దేశ సరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలు అనుసరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే వ్యవసాయోత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులు పొంది తరలింపు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. చెన్నై, ముంబయి, కొచ్చి తదితర రేవుల నుండి ఓడల ద్వారా తరలిపోతున్నాయి. రోడ్డు మార్గాలను కూడా వదిలిపెట్టడం లేదు. ఢిల్లీ, చండీగఢ్‌లోని గోదాముల్లో దాచిన సరుకును ఒక వ్యూహం ప్రకారం నేపాల్‌కు తరలిస్తున్నారు. అక్కడి నుంచి చైనాకు రవాణా అవుతున్నది. అదేకాదు, మణిపూర్,మిజోరం రాష్ట్రాల నుంచి కూడా యధేచ్ఛగారవాణా జరుగుతున్నట్లు సమాచారం. ఈ చెట్లకు ఎందుకు ఇంత విలువ వస్తున్నది? ఎందుకు ఉపయోగిస్తున్నారనే విషయాల్లో ఇప్పటికీ స్పష్టత లేదు. సంగీత పరికరాలకు, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదనే ప్రచారం జరిగినా అది తప్పు అని తేలిపోయింది. అణు ఇంధనం తయారీలోనూ, శృంగార సామర్థ్యం పెంచేమందుల్లో వీటిని వాడుతున్నట్లు ఊహాగానాలు వెలువడుతున్నాయి. మరోకపక్క అటు జపాన్ కానీ, ఇటు చైనా కానీ వాటిని తాము ఎందుకు కొంటున్నారు, ఎందుకు ఉపయోగిస్తున్నామనే విషయం ఏమాత్రం బయటపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వీటి ధర మాత్రం యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. అంతర్జాతీయ బయో డైవర్సిటీ సంస్థ అధ్యయనం ప్రకారం ఒక టన్ను ఎర్రచందనానికి ఆరేడు కోట్లు పలుకుతుందని చెబుతారు. అందుకే రాయల సీమలోని కొన్ని మాఫియా ముఠాలు, కొందరు ఫ్యాక్షన్ నేతలు, మరికొందరు రాజకీయ నాయకులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను తమ వ్యాపకంగా మార్చుకున్నారు. దీనికి తోడు అటవీ శాఖ సిబ్బంది అధికారులు కొందరు వారితో చేతులు కలుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. చట్టాల్లోని లొసుగులు కూడా స్మగ్లర్ల పాలిట వరాలుగా మారుతున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగా మిగులుతున్నాయనేందుకు వీగిపోతున్న కేసులను పరిశీలిస్తే అర్థమవుతుంది. దీంతో పట్టుబడుతున్నది, జైళ్లల్లో మగ్గుతున్నది కేవలం పొట్టకూటి కోసం రోజువారీ కూలీకి వస్తున్న తమిళనాడుకు చెందిన నిరుపేదలే. ఇలా పట్టుబడిన వారు కూడా శిక్షలు అనుభవించి మళ్లీ అదే వ్యాపకంలో మునిగిపోతున్నారు. డబ్బు ఆశ చూపి కొందరు పెద్దలు అమాయక కూలీలను ఇందులోకి దించుతున్నారు. వీరి వెనుక ఉన్న సూత్రధారులు బయటకు రావడం లేదు. ఆ సూత్రధారులను బయటకు తీసి మూలాలపై చర్యలు తీసుకుంటేనే ఈ వృక్ష సంపదను కాపాడగలుగుతారు.

జీవితంలో ప్రతి నిముషాన్ని వ్యర్థం చేయక ఉపయోగించుకో, లేకుంటే నీవు వృథా చేసినట్టి కాలం భవిష్యత్తులో నీ అదృష్టాన్ని తారుమారు చేయగలదు.




నెపోలియన్

అవసరానికి ఆదుకొనే మిత్రులున్న వ్యక్తి అదృష్టవంతుడు. కానీ మిత్రుల సహాయాన్ని స్వీకరించాల్సిన అవసరం రాని వ్యక్తి ఇంకా అదృష్టవంతుడు.



వార్విక్

# ప్రజావాక్కు



## శత్రువుకి బలమైన సందేశం

**భారతదేశం** తలపెట్టి, ముప్పావు గంటలోనే ముగించిన, సైనిక చర్య ఆపరేషన్ సిందూర్ అభినందనీయం. రెండు వారాల క్రితంకాశ్మీరులోని పహెల్గాంలో అమాయక పర్యాటకులపై దాడికి తెగబడ్డ పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల మూలాల్ని అంతంచేసే తలంపుతో తలపెట్టిన ఈ సైనిక చర్య భారత్ శక్తియుక్తులను తెలిపేది. తీవ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు తాజా హెచ్చరిక లాంటిది. భారత దేశానికి వ్యతిరేకంగా తీవ్రవాదాన్ని ప్రోత్సహించడంపాకిస్థాన్‌కు కొత్తకాదు.1947నుండి ఇప్పటికి నాలుగు సార్లు యుద్ధానికి తెగబడినా,లెక్కకు మిక్కిలి సార్లు భారత్‌పైకి ఉగ్రవాదుల్ని ఉసిగొల్పినా భారత్ సంయమనం కోల్పోలేదు.ఆ సందేశం అర్థంచేసుకుని ఉగ్రవాదుల్ని వదులుకోవడమా,లేదా భారత్‌తో తలపడి సర్వనాశనాన్ని కొని తెచ్చుకోవడమాఅన్నది ఆదేశపువిజ్ఞతపై ఆధారపడి ఉంది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## గురుకుల ఇంటర్ సమ్మర్ క్యాంపులు

**ఇటీవల**ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు నిర్వహించడం చాలా సంతోషకరం.ఒక సంవత్సర కాలంపాటు చదివిన విద్యార్థులుఫెయిల్ అయారు.కానీ కేవలం 20రోజులలో సమ్మర్ క్యాంపులు నిర్వహించి తప్పనిసరిగా అన్ని సబ్జెక్టులు పాస్ కావాలని లేనిచోమెమోలు జారీ చేయడం సరికాదు. ఇలా అయితే విద్యార్థులు లెక్చరర్స్ భవిష్యత్తులో వచ్చే క్యాంపుకు ఆసక్తి చూపుతున్నారు. ఉన్న 10 రోజులలో అందరు విద్యార్థులు హాజరయ్యే విధంగా ప్రిన్సిపాల్ కృషి చేయాలి. వేసవి సెలవులలో సమ్మర్ క్యాంపుకు వచ్చిన లెక్చరర్స్‌కు అదనపు వేతనాలు ఇవ్వాలి.

-రాపాక రవీందర్, జనగాం

## దడ పుట్టిస్తున్న సుంకాలు

**అమెరికా** అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధిస్తున్న సుంకాలు ప్రపంచ దేశాలకు దడ పుట్టిస్తున్నాయి. చిన్న చిన్న కారణాలు చూపి వీసాలు, వగైరా రద్దు చేయడానికి వెనుకాడడం లేదు. వ్యాపారులు, విద్యార్థులు ఉద్యోగులపై ఆంక్షల పంజా విసురుతున్నారు. అక్కడ మనవారి పరిస్థితి గందరగోళంగా ఉంది. ట్రంప్ 2.0 హయాంలో కనీవినీ ఎరుగని రీతిలో వాణిజ్య యుద్ధానికి తెరతీసింది.

-ఆర్. వెంకటేశ్, బెంగళూరు

## తూకాలలో మోసాలు ఆగేదెలా?

**రాష్ట్ర** వ్యాప్తంగా వివిధ జిల్లాలలోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించే షాపులలో తూకంలలో భారీ మోసాలు జరుగుతున్నాయి.దీని వల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. ఒక కిలో కూరగాయలు కొన్న ఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారు పెట్టె తూకం బాట్లు కిలో వుండడం లేదు. ఎలెక్ట్రానిక్స్ కాంటాలో కూడా మోసం చేయడం జరుగుతుంది. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో పడి వారిమీద చర్యలు తీసుకోవడం లేదు. పండ్ల మార్కెట్‌లో కూడా మోసాలు జరుగుతున్నాయి. ఇకనయినా తూనికలు కొలతలశాఖ అధికారులు స్పందించి నిఘావేసి పట్టుకుని కేసులు నమోదు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

## మెరుపుదాడులు న్యాయమే

**భారత్** జరిపిన మెరుపు దాడులు న్యాయమైన డిమాండును ఒకింత న్యాయం చేసినట్టే. ఎందుకంటే 28 మంది పౌరుల ప్రాణాలను పొట్టన పెట్టుకొని పైశాచిక ఆనందం పొందిన ఉగ్రవాదులను చావుదెబ్బ కొట్టినట్టు అయ్యింది. అంత మాత్రమే కాదు ఉగ్రవాద స్థావరాలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు గట్టి సమాధానము ఇచ్చినట్టు అయ్యింది భారత్ వల్ల పాకిస్థాన్ లోని ఆర్మీ కానీ సాదారణ పౌరులు కానీ నష్టపోలేదని గుర్తించాలి అంత మాత్రమే కాదు ప్రపంచ దేశాల సమ్మతితో భారత్ ఈ పని చేయడంతో పాకిస్థాన్ ఒంటరిగా మారింది. మొత్తం మీద ఈ దాడులు చేయడం ద్వారా దేశ సార్వభౌమత్వాన్ని సమగ్రతను కాపాడడమే ధ్యేయం

-భారత అవినాష్, జనగామ

## అభివృద్ధికి దూరం చేయడం తగదు

**రాష్ట్రంలో** ఏప్రభుత్వం అధికారంలోఉన్నా ప్రజలందరిని సమానంగా చూడమని రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామపంచాయతీ అధికారులను హెచ్చరించాలి. పక్షపాత ధోరణితో గ్రామాల్లో రాజకీయకక్షలు, కార్పణ్యాలు ఎక్కువవుతున్నాయి. మనుషులంటే సరేసరి. ఆ రాజకీయకక్షలు, కార్పణ్యాలు గత ప్రభుత్వం నాటినచెట్లు,మొక్కలపైకూడా చూపిస్తున్నారు. గ్రామంలో ఎవరు ఎవరికి ఓటు వేసినా, వేయకపోయినా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తన,మన అనేభేదం లేకుండా ప్రభుత్వంపై మంచి అభిప్రాయం తీసుకురావాలని ఆలోచించాలి. పని.

-పద్మపుత్ర మల్లికార్జున్, గద్వాల్ జిల్లా

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అకాల వర్షంతో అన్నదాతకు అపార నష్టం!

**అకాల వర్షం వల్ల కల్లాల్లో ఆరపెట్టిన ధాన్యం తడిసిపోవడంతో ధాన్యం నాణ్యత తగ్గి నష్టం వాటిల్లుతుంది. కొనుగోలు కేంద్రాలలో నిల్వచేసిన ధాన్యం కూడా వర్షానికి తడిసి ముద్దయిపోయింది. అకాల వర్షం వల్ల రైతులు ఆరుగాలం కష్టం వృధాగా పోతుంది. దీంతో వారు ఆందోళన చెందుతున్నారు. రైతులు తమ వరి ధాన్యాన్ని కాపాడుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. తూకాలకు సిద్ధం చేసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు తల్లాడిపోయారు. ఎప్పుడు వర్షం పడుతుందో ఎప్పుడు ధాన్యం తడుస్తుందో అన్న ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. తేమ శాతం చూడకుండానే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పగటిపూట ఎండ కొడుతూ రాత్రిపూట వర్షం పడుతుందని ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి రైతులకు నష్టం వాటిల్లకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని రైతులు కోరుకుంటున్నారు.**



డాక్టర్ మోటె చిరంజీవి

ఇటీవల కురిసిన భారీ వర్షాలు తెలుగు రాష్ట్రాల్లో బీభత్సం సృష్టించాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీవర్షాలు కురిశాయి. ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షం రైతులకు తీరని నష్టాన్ని మిగుల్చింది. పలు జిల్లాల్లో పంట నష్టం వాటిల్లగా, రహదారులు, ధాన్యం కేంద్రాల వద్ద అన్నదాతలు ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. కొన్ని ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లు, విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. అన్నదాతపై ప్రకృతి పగబట్టింది. గతంలో కొంత వానకు పడిపోగా, గత కొద్ది రోజులుగా కురిస్తున్న వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. అరబెట్టిన ధాన్యాన్ని వర్షానికి తడవకుండా కాపాడుకోవడానికి అన్నదాతలు ఉరుకులు పరుగులు పెట్టారు. వరితోపాటు మామిడి, మొక్క జొన్న, ఉద్యానం పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కురిసిన అకాల వర్షాలు, గాలివానతో రైతులకు నష్టం కలిగింది. ధాన్యాలు తడిసి రైతులు మార్కెట్లలో అవస్థలుఎదుర్కొన్నారు. పలు జిల్లాల్లో గత కొన్ని రోజులుగా కురిసిన అకాల వర్షం, ఈదురుగాలులు రైతులను నట్టేట ముంచాయి. నల్గొండ, ఖమ్మం, జనగామ, కరీంనగర్, ఆదిలాబాద్,మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో గాలివానకు పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది. మామిడి కాయలు రాలిపోయాయి. కల్లాలు, మార్కెట్లు,కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసింది. చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. పలుచోట్ల సుమారు రెండు గంటలకు పైగా వీచిన బలమైన గాలులకు జనం భయభ్రాంతులకు గురయ్యారు. ఇళ్లు, రైస్ మిల్లుల పైకప్పు రేకులు ఎగిరిపోగా, షెడ్లు, గోడలు కూలిపోయాయి. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లిలో అత్యధికంగా 4 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఖమ్మం జిల్లాలో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ, ఉక్కపోతతో వాతావరణం వేడిగా ఉండగా సాయంత్రం ఒక్కసారిగా మబ్బులు కమ్ముకుంటున్నాయి. భారీ వర్షంతో రోడ్లు మునిగిపోయాయి. పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగులు పడిపోయాయి. జిల్లాలో వైరా కొణిజర్ల, ఏన్కూరు, ముదిగొండ, ఖమ్మం రూరల్ తదితర మండలాల్లోనూ భారీగా వర్షం కురిసింది.



కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిచిపోయింది. వైరాలో చెట్లు నేలకూలాయి.కురిసిన భారీ వర్షానికి ఎదులాబాద్ కొనుగోలు కేంద్రంలోని ధాన్యమంతా పక్కనే ఉన్న కాలువలోకి కొట్టుకుపోయింది. తూకమేసిన ధాన్యం బస్తాలుసైతం తడిసిపోయాయి. ఉదయం రైతులు కాలువలో నుంచి ధాన్యాన్ని తీసి ఆరబెట్టుకున్నారు. ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించేందుకు అధికారులు లారీలను ఏర్పాటు చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఎదులాబాద్, మాధారం కేంద్రాల్లో ధాన్యం సేకరణ నత్త నడకన సాగుతోందని తెలిపారు. కాగా, కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలుకురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, ములుగు,భూపాలపల్లి, పెద్దపల్లి, యాదాద్రి, జనగామ, మంచిర్యాల, ఆసిఫాబాద్, నల్గొండ, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది.కొన్నిచోట్ల ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని తెలిపింది. వ్యవసాయ మార్కెట్ యార్డులలో, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కురిసిన అకాల వర్షానికి ధాన్యం రాశులు తడిసిపోయాయి.తూకాలకు సిద్ధం చేసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు అల్లాడిపోయారు. సీసీ కల్లంపై పోసిన రాశుల కిందకు వర్షపు నీరు చేరడంతో ధాన్యం తడిసింది. మార్కెట్‌కు తీసుకొచ్చిన ధాన్యాన్ని తేమ శాతం ఎక్కువగా ఉందంటూ వ్యాపారులు కొనుగోలు చేయకపోవడంతో కోపోద్రిక్తులైన రైతులు మార్కెట్ గేటును మూసివేశారు. దీంతో అధికారులు రైతులను సముదాయించి, వ్యాపారులను పిలిపించి, వారు ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నారు. మిగతా గ్రామాల రైతుల ధాన్యం తడిసిపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ధాన్యం కుప్పలు తడిసిపోవడంతో, రైతులు తమ పంటను కాపాడుకోవడానికి ప్లాస్టిక్ కవర్లు టార్పాలిన్ కవర్లు వంటి వాటిని ఉపయోగించి దానిని కప్పి వర్షం నుంచి కాపాడుతున్నారు.అకాల వర్షం వల్ల కల్లాల్లో ఆరపెట్టిన ధాన్యం తడిసిపోవడంతో ధాన్యం నాణ్యత తగ్గి నష్టం వాటిల్లుతుంది. కొనుగోలు కేంద్రాలలో నిల్వచేసిన ధాన్యం కూడా వర్షానికి తడిసి ముద్దయిపోయింది. అకాల వర్షం వల్ల రైతులు ఆరుగాలం కష్టం వృధాగా పోతుంది. దీంతో వారు ఆందోళన చెందుతున్నారు. రైతులు తమ వరి ధాన్యాన్ని కాపాడుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. తూకాలకు సిద్ధం చేసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు తల్లాడిపోయారు. ఎప్పుడు వర్షం పడుతుందో ఎప్పుడు ధాన్యం తడుస్తుందో అన్న ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. తేమశాతం చూడకుండానే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పగటిపూట ఎండ కొడుతూ రాత్రిపూట వర్షం పడుతుందని ఆవేదన చెందుతున్నారు.అధికారులు స్పందించి రైతులకు నష్టం వాటిల్లకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని రైతులు కోరుకుంటున్నారు. •

# హోదా పెరిగినా ప్రాధాన్యత ఏది?

అంకం నరేష్

ప్రాథమిక విద్యావ్యవస్థలో వారు సీనియర్ ప్రధానోపాధ్యాయులు. కానీ హోదా పెరిగినా వారి ప్రాధాన్యత పెరగడం లేదు. రావలసిన హక్కులు ఇవ్వవలసిన బాధ్యతలు ఇవ్వడం లేదు. సరైన జాబ్ చార్ట్ లేక ఏళ్లుగా అన్నింటిలో వివక్ష ఎదుర్కొంటున్నారు. పాఠశాల సముదాయ సమావేశాలను కార్యదర్శి హోదాలో నడిపించాల్సిన పిఎస్ హెచ్ఎంలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల పొందవలసిన హోదా పొందడం లేదు. అలాగే ఉన్నత పాఠశాలల్లో బోధించే స్కూల్ అసిస్టెంట్లతో సమాన హోదా కలిగిన పిఎస్ హెచ్ఎంలకు పరీక్ష విధులు, ఎన్నికల విధులలో వారితో సమాన హక్కులు దక్కడం లేదు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 5500 మంది వరకు ప్రాథమిక పాఠశాలలో పిఎస్ హెచ్ఎంలు పనిచేస్తున్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వు నెంబర్ 6225 ప్రకారం ప్రాథమిక పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులకు జరిగే పాఠశాల సముదాయ సమావేశంలో కన్వీనర్ అయిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడుతో పాటు ఆ పాఠశాల సముదాయంలో పనిచేస్తున్న సీనియర్ పిఎస్ హెచ్ఎంకు కార్యదర్శి హోదా ఇవ్వాలి. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు కార్యదర్శి హోదాలో ఎస్‌జిటి ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశాలను నిర్వహించాలి. కానీ ఆదేశాలు ఉన్నా కొందరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల కార్యదర్శి హోదాను పొందలేకపోతున్నారు. అలాగే కాంప్లెక్స్ పాఠశాలకు వచ్చే నిధుల ఖర్చు విషయంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పిఎస్ హెచ్ఎంతో కలిపి సంయుక్తంగా బ్యాంకు ఖాతా తెరిచి నిధులను ఖర్చుపెట్టాలి. కానీ చాలాచోట్ల అలా జరగడం లేదు. ఇటీవల జరిగిన పిఎస్ హెచ్ఎం పదోన్నతులలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాలలకు కాకుండా మంజూరి పోస్టు ఉండి తక్కువ విద్యార్థులు ఉన్నా కూడా అక్కడ పిఎస్ హెచ్ఎం పోస్టులను ఇచ్చారు. దీనివల్ల హోదా పెరిగినా ప్రాధాన్యత పెరగని పరిస్థితి నెలకొంది. అలాగే హేతుబద్ధీకరణ నిబంధనలలో పిఎస్ హెచ్ఎం పోస్టులను సీనియర్ ఎస్జీటీగా



పరిగణలోకి తీసుకోవడం వల్ల చాలామంది ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బదిలీలలో తీవ్రంగా నష్టపోతున్నారు. పిఎస్ హెచ్ఎం పోస్ట్ అనేది స్కూల్ అసిస్టెంట్స్ పోస్ట్‌తో సమానహోదా కలిగిన పోస్ట్ కానీ ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ఇతర విధులలో కూడా వివక్ష ఎదుర్కొంటున్నారు.ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సామాజిక ఆర్థిక కులసర్వేలో హోదాకు తగిన సూపర్వైజర్ బాధ్యతలు ఇవ్వకుండా ఎన్యుమరేటర్‌గా చాలా జిల్లాల్లో ఎంపిక చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు ఇతర ఎన్నికలలో ఎన్నికల సిబ్బంది ఎంపికలో భాగంగా సీనియర్ స్కూల్ అసిస్టెంట్లకు సహాయ రిటర్నింగ్ అధికారులుగా బాధ్యతలు ఇస్తున్న అదే సమాన హోదా కలిగిన పిఎస్ హెచ్ఎంలకు ఆ బాధ్యతలు కేటాయించడం లేదు. రేషనలైజేషన్ నిబంధనలో భాగంగా ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులను వేరుగా లెక్క కట్టినట్లు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులను లెక్కకట్టాలి. అలాగే విద్యార్థులతో సంబంధం లేకుండా ప్రతి పాఠశాలకు ఒక పిఎస్ హెచ్ఎంను ఇవ్వాలి. ప్రాథమిక పాఠశాలలకు సంబంధించిన బోధన అభ్యసన ప్రక్రియ బోధన పద్ధతులపై ఏళ్లుగా పనిచేస్తున్న పిఎస్ హెచ్ఎంలకు అనుభవం ఉంది. కావున ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ పోస్టు అయిన మండలం నోడల్ అధికారి పోస్టును అన్ని అర్హతలు ఉన్న సీనియర్ పిఎస్ హెచ్ఎంలకు ఇస్తే క్షేత్రస్థాయిలో ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ పటిష్టమవుతుంది. అలాగే పిఎస్ హెచ్ఎంలకు సంబంధించిన జాబు చార్ట్‌ను రూపొందించి వారి బాధ్యతలను విధులను పొందుపరచాలి. ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి పిఎస్ హెచ్ఎంకు గెజిటెడ్ హోదా ఇవ్వాలి. మొత్తంగా ప్రభుత్వం చిన్నబడుల పెద్ద సార్ల సమస్యలను పరిష్కరించాలి. ఉన్నత పాఠశాలల్లో బోధించే స్కూల్ అసిస్టెంట్లతో సమాన హోదా కలిగిన పిఎస్ హెచ్ఎంలకు పరీక్ష విధులు, ఎన్ని కల విధులలో వారితో సమాన హక్కులు కల్పించాలి. పాఠశాల విద్యలో పునాది అయినా ప్రాథమిక విద్య బాగుపడితేనే ఉన్నత విద్య పటిష్టమవుతుంది. •

# సముద్ర శక్తిగా రాంబిల్లి స్థావరం

యేచన్ చంద్ర శేఖర్

ఆధునిక జలాంతర్గాములు (సబ్ మెరైన్) సాంప్రదాయ అణ్వాయుధాల ద్వారా సముద్రం,భూమిపై దాడి చేయగలవు. యుద్ధ అవసరాలతో పాటు జలాంతర్గాములను, ప్రత్యేకదళాల కార్యకలాపాలు నిఘాకు సైతం ఉపయోగించవచ్చు. ప్రపంచంలోని ఆధునిక నావికాదళాలు జలాంతర్గాములను ప్రధానంగా ప్రాదేశిక జలాల్లో శత్రు మూకలను నిరోధించేందుకు ఉపయోగిస్తాయి. గ్లోబల్ ఫైర్‌పవర్ ర్యాంకింగ్స్ ప్రకారం ప్రపంచంలో శక్తివంతమైన జలాంతర్గాములు గల దేశాల జాబితాలో వరుసగా అమెరికా, రష్యా, చైనా, ఇరాన్, జపాన్, దక్షిణ కొరియా భారత్ ఏడవ స్థానంలో ఉంది. సెప్టెంబర్ 2024నాటికి ప్రపంచ వ్యాప్తంగా అమెరికా, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్, చైనా భారతదేశం మాత్రమే అణుశక్తితో నడిచే జలాంతర్గాములను కలిగి ఉన్నాయి. అయితే హిందూ మహాసముద్రంలో విస్తరిస్తున్న చైనా ప్రభావాన్ని ఎదుర్కోవాలనే ఉద్దేశంతో భారతదేశం ఒక కొత్త అత్యాధునిక నావికా స్థావరాన్ని ఆవిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని రాంబిల్లి గ్రామాన్ని ఎంచుకుంది. ఈ స్థావరం, భారతదేశ యుద్ధనౌకలు అణుశక్తితో నడిచే జలాంతర్గాములకు కేంద్రంగా పనిచేస్తుంది. దక్షిణాసియా భద్రతా వ్యవహారాల అంశాల నిపుణులు, కింగ్స్ కాలేజ్ లండన్‌లో సీనియర్ అంతర్జాతీయ సంబంధాల లెక్చరర్ వాల్టర్ లాడ్విగ్ ప్రకారం, కొత్త ఐఎన్ఎస్ అరిధమాన్‌తో సహా భారతదేశ అణుశక్తితో నడిచే బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గాముల సముదాయానికి ఈ కేంద్రం మద్దతు ఇస్తుంది. "ప్రాజెక్ట్ వర్ష" కింద రాంబిల్లి స్థావరం మొదటి దశ దాదాపు పూర్తయింది. 2026లో ప్రారంభించబడిన తర్వాత, దీనిని ప్రాజెక్ట్ సీబర్డ్ కింద కార్వార్ స్థావరంలో జరుగుతున్నట్లుగా దశలవారీగా విస్తరించే అవకాశం ఉంది.ఇది భారత నావికాదళం సామర్థ్యాన్ని మెరుగుపరచడంతోపాటు అణు జలాంతర్గాముల కార్యాచరణ గోప్యతను నిర్ధారిస్తుంది. ఈ సంవత్సరాంతంలో రాంబిల్లి వద్దఏర్పడబోయే ఈ స్థావరంలో అణుశక్తితో నడిచే మూడవ జలాంతర్గామి అయిన ఐఎన్ఎస్ అరిధమాన్‌ను ప్రవేశపెట్టనుంది. 7,000టన్నుల బరువుతో అణు బాలిస్టిక్ క్షిపణులతో అమర్చబడిన ఈ నౌక గతంలో ప్రవేశపెట్టబడిన ఈ శ్రేణికి చెందిన ఐఎన్ఎస్ అరిహంత్ ఐఎన్ఎస్ అరిఘాత్ కంటే పెద్దది. ఈ అణు జలాంతర్గాములు ప్రస్తుతం సముద్రంలో భారతదేశం అణు నిరోధక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నాయి. హిందూ మహా సముద్రం విస్తృత ఇండోపసిఫిక్ ప్రాంతంలో వ్యూహాత్మక ఆధిపత్యం కోసం భారత్‌చైనాల మధ్య పెరుగుతున్న పోటీ నేపథ్యంలో ఇది అత్యంత కీలకమైన పరిణామం. ఇప్పటి వరకు, ప్రపంచంలో కేవలం రష్యా, చైనాలు మాత్రమే స్థావరాలను ఏర్పాటు చేసుకున్నాయి. భారతదేశం విశాఖపట్నంలోని తూర్పు నేవల్ కమాండ్ నుండి 50 కిమీ (31 మైళ్ల) దూరంలో వ్యూహాత్మకంగా నిర్మిస్తున్న రాంబిల్లి స్థావరంలో ఏకంగా 12 జలాంతర్గాములను, ప్రత్యేకించి అణు జలాంతర్గాములను లంగరు వేసుకోవచ్చు. చైనా హైనాన్ ద్వీపంలో గల అణు జలాంతర్గామి స్థావరం లాగానే రాంబిల్లిలో కూడా సముద్రపు నీటిలోతు ఎక్కువగా ఉండడంతో జలాంతర్గాములు ఉపగ్రహాల నిఘా పరిధిలోకి వచ్చే



అవకాశాలు ఉండకపోవడమే కాకుండా సునాయాసంగా సంచరించగలవు. జలాంతర్గాములు సముద్రంలోని సొరంగ మార్గాల ద్వారా హబ్‌కు చేరుకునేలా నిర్మాణాలు చేపట్టేందుకు పదేళ్లకుపైగా పట్టింది. 2004లో ప్రారంభించబడిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెసల్ (ఏటీవీ) ప్రాజెక్టులో భాగంగా స్ట్రాటజిక్ స్ట్రయిక్ న్యూక్లియర్ సబ్‌మెరైన్స్ (ఎస్ఎస్బిఎన్) పేరుతో నాలుగు అణుజలాంతర్గాముల నిర్మాణానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెసల్ (ఏటీవీ) ప్రాజెక్టును 2004లో ప్రారంభించారు. రష్యా సహకారంతో మొట్టమొదట ప్రారంభమైన ఐఎన్ఎస్ అరిహంత్‌ను అనేక ట్రయల్స్ అనంతరం ఆగస్టు 2016లో నేవీకి అప్పగించారు.రెండవ జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్‌ను 2024 ఆగస్టు 29న రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేతుల మీదుగా జాతికి అంకితం చేశారు. వీటిని అరిహంత్ క్లాస్ అణు జలాంతర్గాములుగా పరిగణిస్తారు. ఈ ప్రాజెక్ట్‌లో వస్తున్న మూడో అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిధమాన్ గతేడాది అక్టోబరులోనే ట్రయల్స్‌కు వెళ్లింది. దీన్ని త్వరలోనే కమిషనింగ్ చేసినేవీకి అప్పగించనున్నారు.7వేల టన్నుల సామర్థ్యంతో 3,500 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగల ఈ అణు జలాంతర్గామి మరిన్ని కే4 క్షిపణులను మోసుకెళ్తుంది. రాంబిల్లిలోని "ప్రాజెక్ట్ వర్ష తూర్పు తీరంలో పహారా కాస్తుంది. కార్వార్ నౌకాదళ స్థావరంలో పలు మౌలిక ప్రాజెక్టుల ప్రారంభంతో 32నౌకలు, జలాంతర్గాములతోపాటు మరికొన్ని నౌకలు అందుబాటులోకి రానున్నాయి. అత్యధిక కాలంపాటు నీటి అడుగున ఉండేందుకు, ఖండాంతర క్షిపణులను గుట్టుగా మోసుకెళ్లేందుకు అణు జలాంతర్గాములకు లోతైన సముద్ర జలాలు అత్యంత అనువైన ప్రాంతం. అంతేకాదు రూ.90 వేల కోట్ల వ్యయంతో రహస్యంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెసెల్ (ఏటివి) ప్రాజెక్ట్‌లో భాగంగా నాల్గవ ఎస్ఎస్బీఎన్ ఇప్పటికే నిర్మాణంలో ఉంది.ఇదిదాదాపు రెట్టింపు సామర్థ్యం అనగా 13,500టన్నులతో ప్రస్తుత 83 మెగావాట్ల డిజైన్ కన్నా మరింత అధునాతనమైన 190 మెగావాట్ల ప్రెషరైజ్డ్ లైట్‌వాటర్ సాంకేతికతతో అందుబాటులోకి రానుంది. ఇవే కాకుండా సంప్రదాయ యుద్ధాలకోసం రూపొందించిన ఆరు అణుశక్తితో నడిచే దాడి జలాంతర్గాముల (ఎస్ఎస్ఎన్)కోసం గత సంవత్సరం అక్టోబర్‌లో, భద్రతా వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ రూ.40 వేల కోట్ల బడ్జెట్‌తో దాదాపు 9,800 టన్నుల బరువున్న మొదటి రెండు జలాంతర్గాముల నిర్మాణానికి అనుమతి ఇవ్వడం గమనార్హం. రాంబిల్లి భారతదేశ తూర్పు పార్శ్వాన్ని సురక్షితం చేసే బాధ్యతను చేపడుతుండగా, పశ్చిమ తీరాన్ని కూడా ఏమాత్రం విస్మరించడంలేదు. భారత ప్రభుత్వం ఇటీవల కార్వార్‌లో ప్రాజెక్ట్ సీబర్డ్ కింద రూ.2 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో కొత్త కార్యాచరణ, మరమ్మత్తు లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలను ప్రారంభించింది. ఈ నవీకరణ పనులు పాకిస్థాన్ దుందుడుకు చర్యలను ధీటుగా తిప్పికొట్టేందుకు భారత నావికాదళానికి కీలకమైన వ్యూహాత్మక మద్దతును అందిస్తాయి. ప్రాజెక్ట్ ఎస్4గా పిలవబడే నాల్గవ అణు జలాంతర్గామి కూడా ప్రస్తుతం ట్రయల్స్‌లో ఉంది. ఇది ప్రాజెక్ట్ సీబర్డ్"లో భాగంగా కర్ణాటకలోని కార్వార్ స్థావరం పశ్చిమ తీరాన్ని కాపాడుతోంది. "ప్రాజెక్ట్ సీబర్డ్"దశఐఏప కార్వార్లో 32యుద్ధనౌకలను మోహరించేందుకు వీలు కల్పిస్తుంది. లోపలి నౌకాశ్రయం ఇప్పటికే సిద్ధం కాగా అవసరమైన బ్రేక్ వాటర్స్ జెట్టీలతో బాహ్యానౌకాశ్రయం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. దశ ఐఐబి పూర్త యిన తర్వాత, 25 కి.మీ. పొడవైన స్థావరం 50 యుద్ధ నౌకలు, జలాంతర్గాములు 40 సహాయక నౌకలను మోహ రించేందుకు అనువుగాఉంటుంది.భారతదేశ ప్రాదేశిక జలాల పరిరక్షణలో భాగంగా వ్యూహాత్మక నిరోధకతను స్థాపించడంలో భారత నావికాదళం పాత్ర ఎంతో కీలకమైనది. ముఖ్యంగా హిందూ మహా సముద్రప్రాంతంలో చైనా ప్రభావంపెరు గుతున్న సందర్భంలో, సంభావ్య ప్రత్యర్థులను అరికట్టడాని కి, నావికాశక్తిని ప్రదర్శించాలని లక్ష్యంగా పెట్టుకుంది.స్వదేశీ విమాన వాహకాలు జలాంతర్గాములు వంటి అధునాతన నావికాదళ ఆస్తుల అభివృద్ధితో, పటిష్టమైన సముద్ర శక్తిగా మారడానికి రాంబిల్లి స్థావరం ఒక గొప్ప మైలురాయి. •

# ఉగ్రస్థావరాలను మట్టుబెట్టాం




## క్షిపణి వ్యవస్థలను ధ్వంసంచేసాం

### అఖిలపక్ష సమావేశంలో నాయకులకు వివరించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్

**న్యూఢిల్లీ, మే 8:** పాకిస్తాన్‌లో ఉగ్ర స్థావరాలను ధ్వంసంచేసిన తర్వాత లాహోర్‌లోని క్షిపణి డిఫెన్స్ వ్యవస్థను సైతం ధ్వంసం చేసిన భారత రక్షణరంగ కార్యాచరణను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్ష సమావేశంలో విపక్షాలకు వివరించారు. గురువారం న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ అధ్యతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో అన్ని పార్టీల నాయకులకు ఆపరేషన్ సింధూర్ వివరాలను వెల్లడించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై జరిగిన దాడులు, పివోకేలో జరిగిన దాడుల వివరాలను వివరించారు. సమావేశంలోనే 100 మందికిపైగా ఉగ్రవాదులను హతమార్చినట్లు రాజ్‌నాథ్ తెలిపారు. ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుందని, పాకిస్థాన్ మళ్లీ దాడులకు పూనుకుంటూ భారత్ పరంగా ఈసారి మరింత తీవ్రంగా ఉంటుందని వెల్లడించారు. పాకిస్థాన్ ముందురోజు సరిహద్దులవెంబడి చేసినకాల్పుల్లో అమాయకులైన 16 మంది చనిపోయారని కూడా రాజ్‌నాథ్ వివరించారు. దీనితో లాహోర్‌లో ఉన్న క్షిపణి వ్యవస్థల నిల్వకేంద్రాన్ని ధ్వంసంచేసామని వివరించారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌పై జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయ సాధనకోసమే ఈసమావేశం నిర్వహించామని, పార్టీల నాయకులందరూ కూడా ఒకే మాటపై ఉన్నారని వివరించారు. అంతేకాకుండా దేశపౌరుల రక్షణ, భద్రతపైనా కొందరునేతలు ఆందోళన వ్యక్తంచేసారని, ప్రత్యేకించి సరిహద్దుల్లో ఉన్న ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చెపుతూనే జాతిమొత్తం ప్రభుత్వానికి అండగా నిలుస్తుందని, ఉగ్రవాదంపై పోరులో దేశం మొత్తం సమైక్యంగా నిలుస్తుందని చెప్పారని కేంద్ర మంత్రి వివరించారు. కేవలం ప్రభుత్వాల ఏర్పాటుకోసం మేం రాజకీయాలు చేయబోమని జాతినిర్మాణంకోసం కృషిచేస్తామని చెప్పారు. ఇదొక కొనసాగుతున్న కార్యాచరణ అని అందువల్ల సాంకేతిక వివరాలను అందించలేమని ఆపరేషన్ సింధూర్ ఇకపైనా కొనసాగుతుందని అన్నారు. సైనిక కార్యాచరణలో ఉన్నందువల్లనే సాయుధ దళాల అధికారులు ఈసమావేశంలో పాల్గొనలేకపోయారని మంత్రి వివరణ ఇచ్చారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గేలు సమావేశం తర్వాత మాట్లాడుతూ ప్రభుత్వానికి ఉగ్రవాద నిర్మూలన కార్యాచరణలో సంపూర్ణ మద్దతునిస్తామని చెప్పారు. ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు నిస్తున్నామని కొన్ని అంశాలను లేవనెత్తాలని భావించినా ఇది సందర్భం కాదని వాటిజోలికి వెళ్లలేదన్నారు. మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేయడంలో సాయుధదళాలు విశేష కృషిచేసాయని ప్రశంసించారు. టిఆర్ఎఫ్‌కు వ్యతిరేకంగా అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయాలని, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోకూడా టిఆర్ఎఫ్‌ను నిషేధిత సంస్థగా ప్రకటించాలని డిమాండ్‌చేయాలని సూచించారు. అఖిలపక్ష సమావేశంలో కేంద్ర మంత్రులు అమిత్‌షా, జైశంకర్,జెపినడ్డా, నిర్మలా సీతారామన్‌లు ప్రభుత్వం తరపున హాజరయ్యారు. కాంగ్రెస్‌నుంచి రాహుల్‌గాంధీ, ఖర్గే, టిఎంసి నుంచి సందీప్ బందోపాధ్యాయ్, డిఎంకెనుంచి టిఆర్‌బాలు వంటిప్రముఖులు పాల్గొన్నారు. ఇతరత్రా సమాజ్‌వాదిపార్టీనుంచి రామ్‌గోపాల్ యాదవ్, ఆప్‌నుంచి సంజయ్‌సింగ్; శివసేన థాకరేనుంచి సంజయ్‌రౌత్, ఎన్సీపీ పవార్ విభాగంనుంచి సుప్రియా సూలే, బిజెడినుంచి సస్మిత్‌పాత్రా, సిపిఎంనుంచి జాన్ బ్రిట్టాస్‌లు పాల్గొన్నారు. అలాగే జెడియు నుంచి సంజయ్ ఝా, కేంద్ర మంత్రి ఎల్జేపీ అధినేత చిరాగ్ పాశ్వాన్‌లు కూడా వచ్చారు.



## లాహోర్ పరిసరాల్లో భారత్ క్షిపణి దాడి

### భీతిల్లి పరుగులు తీసిన పాక్ ప్రజలు

**న్యూఢిల్లీ, మే 8:** సరిహద్దుల్లో ఉద్రిక్తతలను రెచ్చగొడుతూ కాల్పులకు తెగబడుతున్న పాకిస్తాన్‌కు భారత్ రక్షణ దళాలు గట్టిగానే బుద్ధిచెప్పాయి. లాహోర్‌లోని క్షిపణి వ్యవస్థల కేంద్రాన్ని ధ్వంసంచేసి సత్తాచూపించాయి. జమ్ముకాశ్మీర్, పంజాబ్, గుజరాత్‌లలో దాడులకు ఉపక్రమించేందుకు పాకిస్తాన్ కుట్రలుచేస్తున్నట్లు సమాచారం పసిగట్టిన కేంద్రం ఉత్తర భారత్‌లోని 15 నగరాలు, దేశంలోని పశ్చిమ ప్రాంత నగరాల్లోను దాడులకు పన్నాగం చేస్తున్నట్లు తెలియడంతో వెంటనే అప్రమత్తం అయింది. పాకిస్తానీ ఎయిర్ డిఫెన్స్ రాడార్లు, క్షిపణి వ్యవస్థలే లక్ష్యంగా దాడులుచేసింది. లాహోర్‌తోపాటు మరికొన్ని ప్రాంతాల్లోని పాక్ రక్షణ వ్యవస్థలు టార్గెట్‌గా ధ్వంసంచేసింది. భారత్‌లో కీలకంగా ఉన్న శ్రీనగర్, పఠాన్‌కోట్, అమృత్‌సర్, లూథియానా, చండీఘర్ ఇతర ప్రాంతాల్లో పాకిస్థాన్ దాడులుచేయడంతో భారత్ ప్రతిగా లాహోర్ పరిసరాల్లో దాడులుచేసింది. అదే స్థాయిలో, అదే తీవ్రతతో భారత రక్షణ దళాలు దాడులుచేసినట్లు భారత ఆర్మీ ప్రకటించింది. భారత్ ఇజ్రాయిల్ సహకారంతో తయారయిన హార్పీడ్రోన్లను పాక్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ధ్వంసం చేసేందుకు వినియోగించింది.

భారత్‌లోని రావల్పిండి క్రికెట్ స్టేడియంపైనా దాడిచేయడంతో మ్యాచ్‌ను కరాచికి మార్చివేసారు. అలాగే భారత నగరా లను టార్గెట్ చేసిన పాక్ ఎయిర్‌డిఫెన్స్‌లను ధ్వంసంచేసేందుకు రష్యా తయారీ ఎస్ 400 క్షిపణి వ్యవస్థలను వినియోగించింది. భారత క్షిపణి వ్యవస్థలను పాకిస్థాన్ రాడార్లు గుర్తించలేకపోయాయి. పెషావర్ జల్మి, కరాచికింగ్స్ మధ్య జరిగే మ్యాచ్‌ను అత్యవసరంగా మారిన దీనితో ఇపుడు పాకిస్థాన్‌లోని కీలక నగరాల్లో ప్రజలు భయపడిపోతున్నారు. రావల్పిండి క్రికెట్ స్టేడియంలో క్షిపణి దాడి జరగడంతో పిసిబి నిర్వహిస్తున్న మ్యాచ్‌ను కరాచి స్టేడియంకు మార్చివేసారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌లో వణుకు బయలుదేరింది.

## నిఘా వ్యవస్థ పటిష్టతకు ఇస్రో 52 ఉపగ్రహాలు

**న్యూఢిల్లీ, మే 8:** నిఘా సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా భారత్ చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే వచ్చే ఐదేళ్లలో ఇస్రో 52 నిఘా ఉపగ్రహాలను భూకక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉందని ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్, ఆథరైజేషన్ సెంటర్ (ఇన్‌స్పేస్) ఛైర్మన్ పవన్ కుమార్ గోయెంకా పేర్కొన్నారు. ఢిల్లీలో బుధవారం జరిగిన గ్లోబల్ స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ కాన్ఫరెన్స్ 2025 కార్యక్రమంలో ఈ మేరకు వెల్లడించారు. అంతరిక్ష ఆధారిత నిఘా వ్యవస్థ విషయంలో భారత్ ఇప్పటికే బలమైన సామర్థ్యాలు కలిగి ఉంది. అయితే దానిని నిరంతరం మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలోనే రక్షణ రంగం నిఘా సామర్థ్యాలను మరింత పెంపొందించేందుకు రానున్న ఐదేళ్లలో 52 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ విషయంలో ప్రైవేటు రంగాన్ని కూడా భాగస్వామ్యం చేస్తాం. భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టే 52 ఉపగ్రహాల్లో సగం ప్రైవేటు రంగం ద్వారా సమకూర్చుతుంది అని పవన్ కుమార్ తెలిపారు.

మిగిలిన ఉపగ్రహాలను ఇస్రో నిర్మిస్తుంది. ఈ ఉపగ్రహాలు శత్రువుల కదలికలను పసిగట్టేందుకు, సరిహద్దులను పర్యవేక్షించేందుకు, సైనిక కార్యకలాపాల సమయంలో సమన్వయాన్ని మెరుగుపర్చేందుకు త్రివిధ దళాలకు సాయపడతాయి. అయితే ఈ నిఘా సామర్థ్యాల పెంపు నిర్ణయాలు కేంద్ర హోంశాఖ, రక్షణశాఖ చేతుల్లోనే ఉంటాయి అని పవన్ కుమార్ గోయెంకా పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో ఈ సామర్థ్యాలు అవసరం మరోవైపు, ఇస్రో తన స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్వీ) సాంకేతికతను ప్రైవేటు రంగానికి బదిలీ చేసే ప్రక్రియలో ఉందని పవన్ కుమార్ గోయెంకా ఉన్నారు. అదే తక్కువ సమయంలో భూ దిగువ కక్ష్యలోకి చిన్న ఉపగ్రహాలను ప్రవేశపెట్టేందుకు ఎస్ఎస్ఎల్వీని అభివృద్ధి చేశారు.

ఇవి 10 కిలోల నుంచి 500 కిలోల బరువున్న ఉపగ్రహాలను 500 కి.మీ వరకు కక్ష్యకి ప్రవేశపెట్టగలవు. అత్యవసర సమయాల్లో రక్షణ బలగాలకు ఈ సామర్థం అవసరం అవుతుంది. ఎస్ఎస్ఎల్వీ సాంకేతిక పరిజ్ఞానం బదిలీకి సమయం ఆసన్నమైందని, మరికొద్ది రోజుల్లోనే దీనిపై కూడా ప్రకటన వెలువడే అవకాశం ఉందని గోయెంకా తెలిపారు.

## ఆపరేషన్ సింధూర్‌కు గంగా హారతి



**రిషికేశ్, మే 8:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్‌పై భారత ఆర్మీ మెరుపు దాడులు జరపడంపై యావత్ దేశం గర్వంతో ఉప్పొంగిపోతోంది. దేశ సైనికుల ధైర్యసాహసాలు, సేవలను కొనియాడుతోంది. అయితే రిషికేశ్‌లోని అధ్యాత్మిక కేంద్రం పరమార్థ్ నికేతన్ బుధవారం సాయంత్రం గంగా హారతిని 'ఆపరేషన్ సిందూర్'కు అంకితం చేసింది. రిషికేశ్‌లోని పరమార్థ్ నికేతన్‌లో జరిగిన గంగా హారతిని భారత దేశ దృఢ సంకల్పం, అసాధారణ సైనిక పరాక్రమం, వ్యూహాత్మక ధైర్యానికి అంకితం చేశారు. అలాగే భారత త్రివర్ణ పతాకాల ముందు దీపం వెలిగించి ఆపరేషన్ సిందూర్‌కు అంకితమిచ్చారు. ఈ కార్యక్రమంలో పరమార్థ్ నికేతన్ అధినేత స్వామి చిదానంద సరస్వతి, దేశవిదేశాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. ఈ గంగా హారతి భారత సైన్యం తీసుకున్న చారిత్రాత్మక అడుగుకు అంకితమని పరమార్థ్ నికేతన్ అధినేత స్వామి చిదానంద సరస్వతి తెలిపారు. దేశ సంకల్పం, బలం, తేజస్సుకు ఈ హారతి ఒక శ్లోకం లాంటిదని కొనియాడారు. ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్యే కాదు, దేశ గుర్తింపు, సార్వభౌమాధికారం, ఆత్మగౌరవానికి చిహ్నంగా అభివర్ణించారు. భారతదేశ శాంతిని దాని బలహీనతగా భావించే శక్తులకు ఇదొక సందేశం. శత్రువు మన సహనాన్ని పరీక్షించకూడదు. భారత్ శాంతిని కోరుకుంటోంది. మాకు చర్చలు కావాలి. ఉగ్రవాదం కాదు. మన సహనాన్ని పరీక్షించినప్పుడల్లా, భారతదేశం అదే ఉత్సాహంతో స్పందిస్తుంది. ఆపరేషన్ సిందూర్ అనేది భారతసైన్యం తాలుక సాహసోపేతమైన ప్రతీకారం. పహల్గాంలో భారతీయులపై జరిగిన దాడి భారతదేశ ఆత్మపై జరిగిన దాడి. అది భారతమాత గుండెపై జరిగిన పాశవిక దాడి. పాక్ చేసిన దుశ్చర్యకు మన సైనికులు ప్రతీకారం తీర్చుకున్నారు. అందుకు గర్విస్తున్నాం. ఈ దాడి కేవలం ఆరంభం మాత్రమే. భారత్ ఎప్పుడూ ఎవరీ జోలికి పోదు. కానీ తమ జోలికొస్తే వదిలిపెట్టదు.

ఈ ఆపరేషన్ మన ధైర్య సైనికుల పరాక్రమం, వ్యూహం, దృఢ సంకల్పానికి నిదర్శనం అని స్వామి చిదానంద తెలిపారు. గంగా హారతి దృశ్యాలు దేశ రక్షణ కోసం యుద్ధం చేయాల్సి వస్తే అది కూడా ఒక తపస్సు లాంటిదేనని మన రుషులు చెప్పారని స్వామి చిదానంద సరస్వతి తెలిపారు. ఆపరేషన్ సిందూర్ అటువంటి యుద్ధ సాధనలలో ఒకటన్నారు. దీనిలో సమతుల్యత, శాంతి రెండూ ఉన్నాయని కొనియాడారు. భారతదేశం ఏ నేలపైనా యుద్ధాన్ని లేదా హక్కులను కోరుకోదని, కానీ తమ సార్వభౌమాధికారంపై దాడి జరిగితే కచ్చితంగా ప్రతిస్పందిస్తుందని పేర్కొన్నారు. భారత్ ఆత్మరక్షణకే ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. దేశ సంస్కృతి వసుధైక కుటుంబం లాంటిదని, కానీ భారత్ తన కుటుంబం కాపాడుకోవడానికి ఎంతవరకైనా వెళ్లగలదన్నారు

## పంజాబ్ సరిహద్దు గ్రామాల్లో క్షిపణి శబ్దాలు



### పొలాల్లోను,ఇళ్లల్లోను పడినట్లు గ్రామస్తుల వెల్లడి

**చండీఘర్, మే 8:** సిలిండర్ ఆకారంలో ఉన్న క్షిపణులు అర్థరాత్రి 1.30 గంటలకు పంజాబ్‌ప్రాంతంలో పడటంతో ప్రజలు కొంత ఆందోళనకు గురయ్యారు. అమృత్‌సర్ బటాలా ప్రాంతంలోని జేతువాల్‌గ్రామంలో క్షిపణి ఆకారంలో ఉన్న డొల్ల సిలిండర్‌లను గుర్తించారు. పాకిస్థాన్‌తో సరిహద్దును పంచుకుంటుండటంతో పంజాబ్‌ను కేంద్రం హై అలర్ట్ రాష్ట్రంగా కేంద్రం ప్రకటించింది. పాకిస్తాన్, పీవోకేల్లోని ఉగ్రస్థావరాలను ధ్వంసంచేసిన తర్వాత తాజాగా లాహోర్‌లోని క్షిపణి వ్యవస్థ కేంద్రాన్ని కూడా ధ్వంసం చేయడంతో ఇపుడు పాక్ ఫోకస్ మొత్తం సరిహద్దు వెంబడి ఉన్న పంజాబ్, రాజస్థాన్, జమ్ముకాశ్మీర్‌లపైనే ఉన్నట్లు తెలుస్తోంది. క్షిపణితరహాలో ఉన్న ఈ సిలిండర్లు జేతువాల్‌గ్రామంలో కొన్ని చోట్ల పడి ఉన్నాయని గ్రామస్తులు ఫిర్యాదులుచేసారు. రాత్రి 1.30 గంటలు దాటిన తర్వాత ఈ పరికరాలు కనిపించాయని, అయితే ఎలాంటి ఆస్తినష్టం జరగలేదని వారు తెలిపారు. బల్‌దేవ్‌సింగ్, మఖాన్‌సింగ్ వ్యవసాయ పొలాల్లో పడి ఉన్నాయని, అయితే ఇప్పటివరకూ ఎలాంటి పేలుళ్లు సంభవించలేదని అధికారులు తెలిపారు. అయితే పోలీసులు, ఫోరెన్సిక్ విభాగం నిపుణులు ఈ క్షిపణి తరహా సిలిండర్లను పరీక్షిస్తున్నట్లు తెలిపారు. ఆర్మీ అధికారులకు కూడా వీటిపై సమాచారం ఇచ్చినట్లు సీనియర్‌పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. రాత్రి 1.30 గంటల ప్రాంతంలో అమృత్‌సర్ వాసులకు వరుసవెంబడి కాల్పులశబ్దాలు వినిపించాయని చెప్పారు. రాత్రి.1.30 గంటల తర్వాత మూడు పేలుళ్లుజరిగాయని, పవిత్రనగరంలో ఈశబ్దాలతో ప్రజలు భయపడిపోయినట్లు అధికారులుతెలిపారు. అయితే జిల్లా యంత్రాంగం ఎలాంటి ఆందోళన వద్దని, భయం వలదని వెంటనే అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు వివరించింది. ఘగ్‌వాల్ గ్రామంనుంచి తెల్లటి సిలిండర్ ఆకారంలో ఉన్న క్షిపణిని స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. అశోక్‌కుమార్ అనే ఇంటియజమాని ఆవరణలో పడి ఉన్నట్లు గుర్తించారు.

పేలుడు శబ్దంకూడా భారీగా వినిపించిందని, గ్రామస్తులంతా లేచి సోదాలు చేసారన్నారు. సమాచారం రావడంతో వెంటనే ఈ సిలిండర్ ఆకారంలో ఉన్న క్షిపణిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పుకార్లు, విషప్రచారాలను నమ్మవద్దంటూ ఎన్డీఆర్ఎఫ్ అధికారులు ప్రజలను చైతన్యపరుస్తున్నారు. బిఎస్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ అధికారులు మొత్తం సరిహద్దురక్షణలో ఉన్నారని, ఎలాంటి విపత్కర పరిస్థితి ఎదురయినా తక్షణ చర్యలు తీసుకుంటామని పోలీసులు ప్రజలకు భరోసా ఇచ్చారు. నేషనల్ హెల్‌మిషన్ డైరెక్టర్ ఈ సందర్భంగా రాష్ట్రంలోని అందరు వైద్య అధికారులకు శెలవులు రద్దుచేసారు. అత్యవసరవిధులకు సైతం సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీచేసారు. పంజాబ్‌లోని ఆరు సరిహద్దుజిల్లాలు ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్; ఫాజిల్కా, అమృత్‌షర్, గురుదాస్‌పూర్, తరన్‌తరన్‌జిల్లాల్లోని అన్ని స్కూళ్లను మూసివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి.



## భారత్‌పై ప్రతీకార దాడులకు పాక్ సైన్యానికి పూర్తి స్వేచ్ఛ -ప్రధాని షెహబాజ్ షరీఫ్

**ఇస్లామాబాద్, మే 8:** భారత సైనిక దాడులకు స్పందనగా తమ దేశ సాయుధదళాలు ప్రతీకార దాడులుచేసే అధికారం ఉందని పాకిస్థాన్ జాతీయ భద్రతా మండలి ప్రకటించింది. ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన జాతీయ భద్రతా మండలి సమావేశంలో ఈనిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో పాక్ మంత్రులు, వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులు, అన్ని సర్వీసుల అధిపతులు సీనియర్ అధికారులు హాజరయ్యారు. భారత్‌నుంచి వస్తున్న దాడులను ప్రతిఘటించేందుకు త్రివిధ దళాలకు రక్షణ వ్యవస్థలకు పూర్తిస్వేచ్ఛఇస్తూ ప్రతిఘటించే అధికారం వారికి ఉందని ఎన్ఎస్ఎ వెల్లడించింది. భారత్ దాడులకు ధీటుగా ప్రతిఘటించేందుకు మూడు దళాలకు పూర్తి అధికారాలను కల్పిస్తున్నట్లు ఎన్ఎస్ఎ వెల్లడించింది.

## పాక్ మిలిటరీ వాహనంపై బలూచ్ లిబరేషన్ బాంబు దాడి

### 14 మంది సైనికుల మృతి

**ఇస్లామాబాద్, మే 8:** బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ఎ) వరుస దాడులతో పాకిస్థాన్ ఆర్మీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. పాక్ సైనిక వాహనంపై బిఎల్ఎ దాడి చేసింది. ఐఇడి బాంబులతో పాకిస్థాన్ ఆర్మీ వాహనాన్ని పేల్చివేసింది. మాచ్‌కుండ్ ప్రాంతంలో బిఎల్ఎ దళాలు ఐఇడి పేల్చాయి. ఈ దాడిలో 14 మంది పాక్ సైనికులు మృతి చెందారు. బలూచిస్థాన్‌లోని బిలాన్ పర్వత ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు దాడుల్లో 14 మంది పాక్ ఆర్మీ హతమయ్యారు. బిలాన్‌లోని మాచ్‌లోని షోర్కాండ్ ప్రాంతంలో పాకిస్థాన్ సైనిక కాన్వాయ్‌పై బిఎల్ఎ రిమోట్ కంట్రోల్ ఐఇడి దాడి చేసింది.

ఈ దాడిలో 12 మంది సైనికులు మరణించారు. మరణించిన సైనికుల్లో స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్ తారిక్ ఇమ్రాన్, సుబేదార్ ఉమర్ షరూక్ ఉన్నారు. ఈ పేలుడు ధాటికి వాహనం పూర్తిగా ధ్వంసమైంది. ఇక మరోచోట బిఎల్ఎ నిర్వహించిన రెండో దాడిలో ఇద్దరు పాక్ జవాన్లు మృతి చెందారు. కచ్‌లోని కులాగ్ టిగ్రామ్ ప్రాంతంలో పాక్ సైనికులను లక్ష్యంగా చేసుకుని ఐఇడి పేలుడు బాంబులు అమర్చి ఇద్దరు సైనికులను హతమార్చారు. ఈ రెండు దాడులు తామే చేశామని బిఎల్ఎ ఓ ప్రకటనను కూడా విడుదల చేసింది. అంతేకాకుండా పాక్ ఆర్మీపై బిఎల్ఎ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. పాకిస్థాన్ ఆర్మీనికి కిరాయి ముఠాగా ఆ ప్రకటనలో తెలిపింది.

కాగా.. రెండు రోజుల క్రితం కూడా బలూచిస్థాన్‌లో జరిగిన ఉగ్రదాడిలో ఏడుగురు ఆర్మీ ప్రాణాలు కోల్పోయారు. కచ్చి జిల్లాలోని మాచ్ ప్రాంతంలో పాక్ ఆర్మీ వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు ఐఇడితో పేల్చేశారు. ఈ పేలుళ్లలో ఏడుగురు పాక్ సైన్యం మృతి చెందారు. అయితే ఈ దాడికి పాల్పడింది బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఉగ్రవాదులుగా పాకిస్థాన్ ఆర్మీ అనుమానిస్తోంది.

మరోవైపు పాకిస్థాన్‌లోని లాహోర్‌లో వరుస పేలుళ్లు జరిగాయి. లాహోర్ వాల్టన్ రోడ్‌లోని సైనిక విమానాశ్రయం వెలుపల మూడు పేలుళ్లు సంభవించాయి. పేలుళ్లను పాక్ అధికారులు ధ్రువీకరించారు. అయితే పేలుళ్ల నష్టంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ పేలుళ్లలతో మందస్తు చర్యల్లో భాగంగా లాహోర్ ఎయిర్‌పోర్టును మూసివేశారు. ఒక్కసారిగా పేలుళ్లు సంభవించడంతో జనం భయంతో అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు.



## జస్టిస్ ఎన్వీ రమణ ప్రజల న్యాయమూర్తి

### జస్టిస్ గవాయి ప్రశంసలు

**న్యూఢిల్లీ, మే 8:** భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణను కాబోయే సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ 'ప్రజల ప్రధాన న్యాయమూర్తి'గా అభివర్ణించారు. సామాన్యులకు న్యాయాన్ని చేరువ చేయడంలో జస్టిస్ రమణ దార్శనికతను, ఆయన చేసిన విశేష కృషిని జస్టిస్ గవాయ్ కొనియాడారు. జస్టిస్ ఎన్వీ రమణ వివిధ సందర్భాల్లో చేసిన ప్రసంగాల సంకలనమైన నెరేటివ్స్ ఆఫ్ ద బెంచ్ ఏ జడ్జ్ స్పీక్స్ పుస్తకావిష్కరణ కార్యక్రమం బుధవారం న్యూఢిల్లీలోని ఢిల్లీ హైకోర్టు ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ గవాయ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. న్యాయమూర్తులు సాధారణంగా ప్రజలతో మమేకం కారని, ఒంటరిగా ఉంటారనే అపోహను జస్టిస్ రమణ ఛేదించారని జస్టిస్ గవాయ్ అన్నారు. 'ప్రజల వద్దకు వెళ్లాలని, వారితో మమేకం కావాలని విశ్వసించిన వ్యక్తి జస్టిస్ రమణ. ఆయన నిజంగా ప్రజల భారత ప్రధాన న్యాయమూర్తి అని నేను భావిస్తున్నాను. బహుశా న్యాయమూర్తులు ప్రజల నుంచి వేరుగా ఉంటారన్న అడ్డుగోడను తొలగించిన తొలి సిజెఐలలో ఆయన ఒకరు' అని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు.

మే 13న ప్రస్తుత సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ విరమణ అనంతరం, మే 14న సిజెఐగా బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ గవాయ్, తనకు, జస్టిస్ రమణకు, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌కు మధ్య మూడు ఉమ్మడి అంశాలు ఉన్నాయని తెలిపారు. మేంముగ్గురం గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చాం. ముగ్గురం వ్యవసాయ కుటుంబాలకు చెందిన వాళ్లం. అలాగే, మేమంతా తొలితరం న్యాయవాదులం అని ఆయనవివరించారు. 2021లో జస్టిస్ రమణ సిజెఐగా ఉన్న సమయంలో ఒకేసారి తొమ్మిది మంది న్యాయమూర్తులు సుప్రీంకోర్టులో ప్రమాణ స్వీకారం చేయడం చరిత్రాత్మక ఘట్టమని గుర్తుచేశారు. ఆ రోజు ప్రమాణం చేసిన వారిలో ఒకరైన జస్టిస్ బివి నాగరత్న, భవిష్యత్తులో భారత తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

ఈ లక్షణాలన్నీ ఆయన తీర్పుల్లోనూ, ఈ పుస్తక రూపంలో మనముందున్న ప్రసంగాల్లోనూ ప్రతిఫలిస్తాయి అని జస్టిస్ గవాయ్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్ కూడా మాట్లాడుతూ జస్టిస్ రమణ నిత్యం సమాజ శ్రేయస్సు గురించే ఆలోచించేవారని కొనియాడారు. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ రమణను ప్రజా స్నేహితుడుగా అభివర్ణించారు. అనంతరం జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ, న్యాయ వ్యవస్థ కేవలం వివాదాలను పరిష్కరించే సంస్థ మాత్రమేకాదని, అది రాజ్యాంగ నైతికతకు ప్రతీక అని, సామాన్యుడికి మిగిలిన చివరి ఆశా కిరణాల్లో ఒకటని అన్నారు. తాను సిజెఐగా ఉన్న సమయంలో న్యాయవ్యవస్థలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడం, కోర్టు విచారణ ప్రక్రియలో భారతీయ భాషలను భాగం చేయడం, ప్రజలకు నాణ్యమైన న్యాయ సహాయం అందేలా చూడటం వంటి అంశాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ పుస్తకం న్యాయ సిద్ధాంతాలపై వ్యాఖ్యానం కాదని, విద్యార్థి నాయకుడిగా, కార్మిక సంఘ కార్యకర్తగా, పాత్రికేయుడిగా, న్యాయవాదిగా, న్యాయమూర్తిగా తాను పొందిన అనుభవాల నుంచి రూపుదిద్దుకున్న ఆలోచనల సమాహారమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు హాజరయ్యారు.

## దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఏడు లక్షల క్రిమినల్ అప్పీళ్లు

**న్యూఢిల్లీ, మే 8:** దేశంలో హైకోర్టు జడ్జీల నియామకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్‌లోని హై కోర్టుల్లో 7 లక్షల క్రిమినల్ అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించింది. ఈ క్రమంలో హైకోర్టు న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించిన పేర్లను త్వరగా సిఫారసు చేయాలని కేంద్రాన్ని కోరింది. దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. అలహాబాద్ హైకోర్టులో గరిష్ఠంగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. అలహాబాద్ హై కోర్టులో 79 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 11 మందే పనిచేస్తున్నారని స్పష్టం చేసింది. అలాగే 94 మంది ఉండాల్సిన బాంబే హైకోర్టు 66 మంది న్యాయమూర్తులతో పనిచేస్తోందని వెల్లడించింది. కలకత్తా హై కోర్టులో మొత్తం 72 మంది న్యాయమూర్తులు ఉండాలి. అక్కడ 44 మంది న్యాయమూర్తులతో హైకోర్టు పని చేస్తోంది. దిల్లీ హైకోర్టులో ప్రస్తుతం 41 మంది జడ్జీలు ఉన్నారు. అక్కడ సాధారణంగా 60 మంది న్యాయమూర్తులు ఉండాలి. హై కోర్టు న్యాయమూర్తుల కొరత వల్ల క్రిమినల్ అప్పీళ్లు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను అరికట్టాల్సి ఉందని సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కొలీజియం సిఫార్సులను త్వరగా క్లియర్ చేయాలని సుప్రీంకోర్టు ధర్మాసనం కోరింది. హైకోర్టు జడ్జీల నియామకానికి సంబంధించిన పెండింగ్ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం త్వరగా క్లియర్ చేస్తుందని ఆశిస్తున్నామని పేర్కొంది. కాగా, కేంద్ర ప్రభుత్వం వద్ద 2023 నాటి నాలుగు సిఫార్సులు, 2024లో చేసిన 13 సిఫార్సులు పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయవ్యవస్థలో పారదర్శకతను పెంపొందించే చర్యల్లో భాగంగా న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను సుప్రీంకోర్టు ఇటీవలే ప్రకటించింది. న్యాయమూర్తులు స్వయంగా అందజేసిన ఆస్తుల వివరాలను సర్వోన్నత న్యాయస్థానం తన వెబ్ సైట్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. వెబ్ సైట్‌లో న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటనే కాకుండా హైకోర్టులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఎంపిక ప్రక్రియ, హైకోర్టు కొలీజియానికి అప్పగించిన బాధ్యతల వివరాలు సహా ఇతర సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది.

# మహిళా సంఘాలకు లక్ష్యానికి మించి రుణ సదుపాయం

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త: మహిళా సంఘాలకు గత యేడాది లక్ష్యానికి మించి రుణ సదుపాయం కల్పించామని, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం ప్రజాభవన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో సెర్ప్ వార్షిక ప్రణాళికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా ఆర్థిక సాధికారతకు ఆలంబనగా నిలుస్తున్న నిలుస్తున్న సెర్ప్ బ్యాంక్ లింకేజీ వార్షిక కార్యాచరణను ఆవిష్కరించు కోవడం సంతోషంగా ఉందన్నారు. గత యేడాదితో పోలిస్తే అదనంగా గత ఏడాది రూ.5 వేల కోట్ల రుణాలు ఇప్పించామని ఇది మహిళా సంఘాల చరిత్రలో ఒక రికార్డు సృష్టించామన్నారు. గత ఏడాది యాక్షన్ ప్లాన్‌ను విజయవంతం చేసుకున్నట్లు గానే ఈ సంవత్సరం కూడా ఈ యాక్షన్ ప్లాన్ విజయవంతం చేయాలన్నారు.అంతే కాకుండా యాక్షన్ ప్లాన్‌కు అనుగుణంగా మహిళా సంఘాలకు రుణ సదుపాయం కల్పించేందుకు బ్యాంకర్లు సిద్ధంగా ఉండాలన్నారు. రుణాలను తిరిగి చెల్లించడంలో మహిళా స్వయం సహాయక బృందాలు తమ నిబద్ధతను చాటుకున్నాయన్నారు. పెద్ద,పెద్ద పారిశ్రామిక వేత్తలు, సూటు,బూటు వేసుకున్న వ్యక్తులు బ్యాంకులకు కన్నాలు వేస్తుంటే స్వయం సహాయక సంఘాలు మాత్రం తీసుకున్న రుణాలను తిరిగి చెల్లిస్తున్నాయన్నారు.అయినా మహిళా స్వయం సహాయక మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు భయపడుతున్నారన్నారు. మహిళా సంఘాల తరుపున మేము బ్యాంకులకు గ్యారెంటీ ఇస్తున్నట్లు ప్రకటించారు.మహిళా సంఘాలు తీసుకునే ప్రతిపైసా చెల్లిస్తామని ఆమె బ్యాంకర్లకు భరోసా ఇచ్చారు. మహిళా స్వయం సహాయక బృందాలు స్వయం ఉపాధి స్థాయి నుంచి సంపద సృష్టించే స్థాయికి ఎదిగాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాల్లో కోటి మంది సభ్యులను చేర్చే లక్ష్యంగా ,అందరిని కోటీశ్వరులుగా చేసే లక్ష్యంతో పని చేస్తున్నట్లు చెప్పారు. ఇందిరా గాంధీ బ్యాంకులను జాతీయకరణ చేయక ముందు బ్యాంకలన్నీ పట్టణాలకే పరిమితమైట్లు ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. బ్యాంకులను జాతీయకరణ చేయడంతో బ్యాంకులన్నీ పల్లెలకు తరలి వెళ్ళాయని అక్కడి పేదలకు లోన్లు కూడా ఇస్తున్నాయన్నారు. అందుకే మహిళా శక్తి పథకానికి ఇందిరమ్మ పేరుపెట్టుకున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు బ్యాంకర్లు ఇచ్చే లోన్లు దేశ ప్రగతికి ఉపకరిస్తాయని, అందుకే బ్యాంకర్లు తమ సహకారాన్ని మరింత విస్తరించాలన్నారు. బ్యాంకు లోన్లకు దూరంగా ఉన్న వర్గాలను గుర్తించి లోన్లు ఇప్పించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మహిళా సంఘాలు తీసుకోబోయే మొత్తం రుణాలను తిరిగి చెల్లిస్తామని బ్యాంకర్లకు ఆమె హామీ ఇచ్చారు. ఈ ఏడాది మహిళా సంఘాలకు లోన్లు ఇవ్వడంలో టార్గెట్ రీచ్ అయిన బ్యాంకర్లను మంత్రి సీతక్క ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌డి కార్యదర్శి లోకేష్‌కుమార్, సెర్ప్ సీఈవో దివ్యాదేవరాజన్, ఇతర ఉన్నతాధితకారులు పాల్గొన్నారు.

## మూసీ పరీవాహక ప్రాంతాలను పరిశీలించిన ఎంఆర్‌డిసిఎల్ ఎండి ఇవి నర్సింహారెడ్డి

హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:మూసీ పరీవాహక ప్రాంత అభివృద్ధి పనుల్లో భాగంగా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ రిజర్వాయర్లను ఎంఆర్‌డిసిఎల్ ఎండి ఇవి నరసింహారెడ్డి పర్యటించారు. గురువారం ఈ రెండు రిజర్వాయర్ల పరిసర ప్రాంతాలను ఉన్నతాధికారుల బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ల స్టోరేజ్ సామర్థం, అందులోకి వచ్చే ఇన్, ఔట్ ఫ్లోకు సంబంధించిన వివరాలను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్యనారాయణ ఎండికి వివరించారు. అనంతరం మూసిలోకి మంచినీటిని విడుదల చేయడం, దానికి సంబంధించి ఇతర సాంకేతిక అంశాలపై అధికారులతో ఎండి అధికారులతో సమగ్రంగా చర్చించారు. మూసి, ఈసా నదుల పొడవునా బాపూఘాట్ వరకు విస్తరించి ఉన్న ప్రాంతానికి సంబంధించిన వివరాలను ఆరా తీసారు. ఈ పర్యటనలో ఎంఆర్‌డిసిఎల్ జాయింట్ ఎండి గౌతమి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్యనారాయణ, చీఫ్ ఇంజినీర్ దత్తుపంత్, మెయిన్ హార్ట్, జలమండలి సూపరింటెండెంట్ ఇంజినీర్ బ్రిజేశ్ పాల్గొన్నారు.

## విద్యను సమాజ ఉన్నతికి వినియోగించాలి

### ఐఐఎం కాశీపూర్ స్నాతకోత్సవంలో రిలయన్స్ సలహాదారు అలోక్‌అగర్వాల్




హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త: విద్యను కేవలం వ్యక్తిగత కెరియర్ కోసం మాత్రమే కాకుండా ప్రజల జీవనవిధానం మెరుగు పరచడంతోపాటు సమాజ ఉన్నతికి వినియోగించాలని రిలయెన్స్ సీనియర్ సలహాదారు అలోక్ అగర్వాల్ పిలుపు నిచ్చారు. ఐఐఎం కాశీపూర్ 12వ స్నాత కోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లింగవివక్ష, ఆర్థిక అంతరాలు లేని సమాజం నిర్మాణంకు ప్రస్తుతం రోజు రోజుకు కొత్తను సంతరించుకొంటున్న సాంకేతిక అంశాలను ఉపయోగిం చుకోవాలని ఆయన సూచించారు. కృత్రిమ మేథా, ఉపగ్రహాలు అద్భుతమైన వేగంతో ఆవిష్క రణలు జరుపు కొంటున్నామని అన్నారు. తొలి రోజుల్లో టెలెక్స్ మిషన్, కంప్యూ టర్ బ్యాంకు ఆఫ్ అమెరికా వద్ద చూసినప్పుడు ఎంతోగొప్పగా ఉండేదని ఇప్పుడు ప్రతి వ్యక్తి చేతిలో ఒక ఐస్‌క్రీమ్‌లా మారి పోయిందని ఆయన అన్నారు. మహిళలు అత్యధికంగా ప్రతిభ చూపుతున్నారని ఎంబిబిఎ ఇఎంబిఎలో ఐదు బంగారు, నాలుగు వెండి, ఒక కాంస్య పతకాలు లభించాయని ఆయన తెలిపారు. 24 మంది విద్యార్థులు అసాధారణ ప్రతిభను ప్రదర్శించారని ప్రతిష్టాత్మక డైరెక్టర్ మెరిట్ జాబితా కింద వారికి సర్టిఫికెట్ ఇచ్చిసత్కరిస్తున్నామని తెలిపారు. 12వ స్నాతకోత్సవంలో 598 మందికి పట్టాలు అందించామని తెలిపారు. 33శాతంకుపైగా మహిళలు ఉన్నారంటే లింగవివక్ష లేని సమాజ నిర్మాణం భారతదేశంలో నానాటికి నిర్మితమవుతుందని అన్నారు. కాశీపూర్ ఐఐఎం డైరెక్టర్ సోమనాథ్ చక్రవర్తి తదితరులు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.

# తల్లిదండ్రుల్లా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలి

### 132 మంది హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు నియామక పత్రాలు

### బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త: హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్(హెచ్‌డబ్ల్యూఒ)లంటే తల్లిదండ్రుల్లా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని.. విద్యార్థుల్లో కాన్ఫి డెన్స్‌ను అభివృద్ధి చేస్తూ వారికి భవిష్యత్ మార్గదర్శకులుగా ఉండాలని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. బిసి సంక్షేమ శాఖలో నూతనంగా నియామకైన 132 మంది హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ కి సచివాలయంలో గురువారం నియామక పత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, కమిషనర్ బాలమాయాదేవి, బిసి గురుకుల సొసైటీ సెక్రటరీ సైదులు, కార్పొరేషన్ చైర్మన్‌లు నూతి శ్రీకాంత్ గౌడ్, మెట్టు సాయికుమార్, జైపాల్, జ్ఞానేశ్వర్, కాల్వ సుజాత, వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్‌గా నూతనంగా నియామక పత్రాలు పొందుతున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. మీరంతా బిసి సంక్షేమ శాఖ కుటుంబంలో చేరుతున్నారని.. పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి ఇది ఆశ్రమమని అన్నారు. ఉపాధ్యాయ, డాక్టర్, జర్నలిజం, రాజకీయాలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ వృత్తిలో ఒక గౌరవాన్ని సాధించుకుంటామన్నారు. రాష్ట్రంలో 703 హాస్టల్స్ ఉంటే వాటిలోని ఖాళీల భర్తీ పూర్తి చేశామన్నారు. డిసెంబర్ 7, 2023న ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వాన 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. విద్యార్థులకి మెస్ చార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని.. బలహీన వర్గాల శాఖ కుటుంబ గౌరవాన్ని పెంపొందించాలన్నారు. పెద్దలకే పరిమితం అయిన సన్న బియ్యం సామాన్యుడి వరకు ప్రభుత్వం అందిస్తుందని.. బలహీన వర్గాల శాఖ మంత్రిగా తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్‌గా కుల సర్వే చేశామన్నారు. వెల్ఫేర్ హాస్టల్ అన్నిటి కంటే మార్గదర్శకత్వంగా ఉండాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో చాలా ఏళ్ల తరువాత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ నియామకాలు జరిగాయని బిసి సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్ అన్నారు. హాస్టల్‌లో చదువుకునే పిల్లలు బాగా చదవాలన్నా.. మంచి క్రమశిక్షణ రావాలన్నా హాస్టల్ వార్డెన్‌లే చూసుకుంటారని అన్నారు. మీ దగ్గర చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నత శిఖరాలకు వెళతారో అదే మీ సక్సెస్ అని అన్నారు.

# తెలంగాణ మిర్చి రైతులకు మోడీ ప్రభుత్వం అండ

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చొరవ.. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పథకం వర్తింపచేస్తామన్న కేంద్రం

హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం(ఎంఐఎస్)లోని ప్రైస్ డెఫిషియెన్సీ పేమెంట్‌ను అమలు చేయడం ద్వారా తెలంగాణ మిర్చి రైతులకు లబ్ధిచేకూర నుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. పంట పండించేందుకయ్యే ఖర్చుకన్నా తక్కువ మొత్తానికి మార్కెట్లో విక్ర యించాల్సిన పరిస్థితి వచ్చినపుడు కనీసం పండించేందుకు అయిన ఖర్చును అయినా అంది స్తూ మిర్చి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ఉండటానికి చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ స్పష్టం చేసింది. ఎంఐఎస్ మార్గ దర్శకాలకు అనుగుణంగా ఈ పథకాన్ని తెలంగాణలో అమలు చేయడానికి సుముఖంగా ఉన్నామని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ శాఖకు కేంద్ర వ్యవసాయ శాఖ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలోని మిర్చి రైతులకు ఎలాంటి నష్టం చేకూరకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏప్రిల్ 4న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి లేఖ రాశారు. ఖమ్మం, మహబూబాబాద్, జోగుళాంబ గద్వాల, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో రైతులు ఎక్కువగా మిర్చి పంట పండిస్తారని, వారికి బహిరంగ మార్కెట్‌లో సాగుధర కన్నా తక్కువ ధర వస్తుండటంతో ఆర్థికంగా నష్టపోతున్నారని, వారిని ఆదుకోవాలని ఆ లేఖలో కోరారు. దీనిపై కేంద్ర వ్యవసాయ శాఖ స్పందిస్తూ 2024-25 లో ఈ పథకం కింద తెలంగాణలో ఉత్పత్తి అయిన మిర్చి పంటలో 1,72,135 మెట్రిక్ టన్నుల పంటకు (తెలంగాణలో ఉత్పత్తి అయ్యే మొత్తం 6,88,540 మెట్రిక్ టన్నుల మిర్చి పంటలో 25 శాతం) ఈ పథకాన్ని వర్తింపజేస్తామని వెల్లడించింది. మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం కింద మార్కెట్ ధరకు, సాగు ఖర్చుకు మధ్య వ్యత్యాసాన్ని రైతులకు చెల్లిస్తామని వెల్లడించింది. మిర్చి పంటకు ఎంఐఎస్ ధరను క్వింటాల్‌కు రూ.10,374గా నిర్ధారించింది. ఎంఐఎస్‌కు, మార్కెట్ ధరకు మధ్య వ్యత్యాసాన్ని రాష్ట్ర ప్రభుత్వం తొలుత రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని మిర్చి రైతులకు జరుగుతున్న నష్టంపై దృష్టి సారించాలన్నారు. ఈ ఖర్చులో రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం భరించాల్సి ఉంటుందని, మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం రీయింబర్స్ చేస్తుందని కేంద్ర వ్యవసాయశాఖ వివరించింది. పంటల ధరల హెచ్చుతగ్గులు వచ్చినప్పుడు రైతులకు కనీస ధర రావాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆయ సురక్షన్ అభియాన్ (పిఎం ఆశ) పథకాన్ని తీసుకొచ్చింది. అందులో భాగంగా మిర్చి సహా హార్టికల్చర్ ఉత్పత్తుల కోసం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీంను తీసుకొచ్చిందన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థుల నైపుణ్య శిక్షణకు వినూత్న కార్యక్రమం

### జెఎన్‌టియు - టిసిఎస్ ఐయాన్ ఒప్పందం

### మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త: యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించే మరో వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్లేస్‌మెంట్ సక్సెస్ ప్రోగ్రాం కింద ఐదు నెలల శిక్షణనిచ్చి ఉద్యోగాలకు సంసిద్ధులుగా తీర్చిదిద్దేందుకు ముందుకొచ్చిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అయాన్ యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గురువారం సచివాల యంలో మంత్రి సమక్షంలో హైదరాబాద్ జెఎన్ టియు - టిసిఎస్ ఐయాన్ సంస్థల మధ్య అవగా హన ఒప్పందం కుదిరింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పి యువతను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ప్రారంభించామని శ్రీధర్ బాబు తెలిపారు. సాంకేతిక నైపుణ్యాలు లేకుండా డిగ్రీలతో ఉద్యోగాలు రావడం కష్టం అన్నారు. దీనిని అర్థం చేసుకున్నందునే శిక్షణ పైన దృష్టి సారించామన్నారు చదువు పూర్తి చేసే సమయానికి ప్రతి ఒక్కరికీ ఏదో ఒక అంశంలో నైపుణ్యం పెంచగలిగితే ఉద్యోగాలు ఇవ్వడం కోసం కంపెనీలు వాటికవే పరుగెత్తుకుంటూ వస్తాయి. టిసిఎస్ ఐయాన్ సంస్థ మొదటి దశలో ప్రతి ఐదు నెలల 20 వారాలకు వంద మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ట్రెయినింగ్ ఇచ్చి ఉద్యోగాలకు సిద్ధం చేస్తుంది. ఆ సంస్థతో ఎంప్యానెల్ అయిన మూడు వేలకు పైగా కంపెనీలు వీరిలో ప్రతిభావంతులను ఎంపిక చేసుకుని ఉద్యోగాలు కల్పిస్తాయి. పైలట్ కార్యక్రమం కింద మొదట మంథనిలోని జెఎన్‌టియు కళాశాల విద్యార్థులకు ప్లేస్ మెంట్ సక్సెస్ ప్రోగ్రాం కింద నైపుణ్య శిక్షణకు ఎంపిక చేస్తాం అన్నారు.

గత ఏడాది దేశంలో యువత ఉపాధి కల్పన 2023లో 44.3శాతం, 42.6శాతానికి పడిపోయిందన్నారు. తెలం గాణలో ఈ పరిస్థితి లేకుండా చూసేందుకే నైపుణ్య శిక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని శ్రీధర్ బాబు వెల్లడించారు. గ్రామీణ ప్రాంత యువతను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగ సంసిద్ధత కార్యక్రమాలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. అవగాహన ఒప్పంద కార్యక్రమంలో టిసిఎస్ ఐయాన్ గ్లోబల్ హెడ్ వెంగుస్వామి, స్కిల్ ఎడ్యుకేషన్ బిజినెస్ హెడ్ స్మృతి ముల్యే, జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్ ప్రొ. టి కిషన్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ఐటి సలహాదారు సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జెఎల్స్‌కు ప్రిన్సిపాల్స్‌గా పదోన్నతులివ్వాలి

### 26 డిఐఇఒ పోస్టులను మంజూరు చేయాలి

### ఇంటర్ విద్య డైరెక్టర్‌కి టిగ్లా విజ్ఞప్తి

హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న అర్హులైన జూనియర్ లెక్చరర్లకు ప్రిన్సిపాల్స్‌గా పదోన్నతులు కల్పించాలని తెలంగాణ ఇంటర్మీడియట్ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ (టిగ్లా) డిమాండ్ చేసింది. వేసవి సెలవుల అనంతరం పునః ప్రారంభయ్యేనాటికి ఖాళీగా ఉన్న 64 ప్రిన్సిపల్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరుతూ ఇంటర్‌విద్య డైరెక్టర్ కృష్ణ ఆదిత్యకి టిగ్లా రాష్ట్ర అధ్యక్షులు ఎం జగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె నయీమ్ పాష గురువారం విజ్ఞప్తి చేశారు. ప్రిన్సిపల్స్ పదోన్నతులతోపాటు 26 జిల్లా ఇంటర్ విద్యాధికారి(డిఐఈవో) పోస్టులను వెంటనే మంజూరు చేయించాలని కోరారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న ఒక అడిషనల్ డైరెక్టర్ పోస్టును, డిప్యూటీ డైరెక్టర్(అడ్మినిస్ట్రేషన్), రెండు అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులు పదోన్నతుల ద్వారా భర్తీ చేయడంతోపాటు ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న కొత్తగా ఏర్పడిన 26 డిఐఈవో పోస్టులను మంజూరు చేయాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి కన్నుమూత

హైదరాబాద్ (ఉప్పల్), మే 8, ప్రభాతవార్త: ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి(80) గురువారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం ఉదయం మృతి చెందినట్లు మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి సోదరుడు ప్రస్తుత ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. దీంతో ఆయన భౌతికకాయాన్ని ఆసుపత్రి నుంచి హబ్సిగూడలోని ఆయన నివాసానికి తరలించారు. బండారి రాజిరెడ్డి మృతి పట్ల సిఎం రేవంత్‌రెడ్డి, మాజీమంత్రి కెటిఆర్ తీవ్ర సంతాపం తెలిపారు. మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, వి.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, పలువురు పార్టీల నేతలు, కాలనీ సంఘాల అధ్యక్షులు నివాళులు అర్పించారు. గత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నుంచి పోటీ చేసి తొలిసారిగా ఉప్పల్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. టిటిడి బోర్డు మెంబర్‌గా, కైలాసగిరి భ్రమరాంభ మల్లికార్జునస్వామి ఆలయం చైర్మన్‌గా ఆయన పనిచేశారు. బండారి రాజిరెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తెలు ఉన్నారు. ఆయన అంత్యక్రియలు శుక్రవారం కీసరలోని ఆయన వ్యవసాయం క్షేత్రంలో జరుగుతాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.



బండారి రాజిరెడ్డి (ఫైల్)

## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి

# తీవ్రవాదరహిత తెలంగాణగా మార్చాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌దే

హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త: తీవ్రవాదరహిత తెలంగాణగా మార్చాల్సిన బాధ్యత సిఎం రేవంత్‌రెడ్డిపై ఉందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వానికి, భారత సైన్యానికి సహ కరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో కూడా అక్రమ వలసదారులను యుద్ధ ప్రాతి పదికన గుర్తించి తిప్పిపంపే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. మరోవైపు దేశ సమగ్రతపై దాడి జరిగిన నేపథ్యంలో భారత సైన్యం మహిళా సైనికులు అత్యంత సాహసోపేతంగా మాతృమూర్తులను సింధూరాన్ని తుడిచివేసిన ఉగ్రవాదులపై దాడి చేసి బుదులు తీర్చుకుంటే ఇక్కడున్న కొంతమంది కుహనా మేధావులు ఆపరేషన్ సిందూర్‌ను హేళన చేసేలా సామాజిక మాధ్య మాల్లో పోస్టులు చేయడం దురదృష్టకరం అన్నారు. ఒక యూని వర్సిటీలో బాధ్యతగల స్థానంలో ఉన్న సూరెపల్లి సుజాత సామాజిక మాధ్య మాల్లో దేశం పట్ల, ఆపరేషన్ సింధూర్ పట్ల హేళనగా పోస్టులు పెట్టడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. సుజాతపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వలసదారులపై కఠిన చర్యలు ఏవి?

### ఒవైసి సోదరుల పార్టీని నొప్పించకూడదనే భయమా?

### ఏదైనా రాజకీయ లెక్కలా?: బిజెపి అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్



హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త: దేశంలో గత యూపిఏ ప్రభుత్వం అక్రమ చొరబాటుదారుల విషయంలో కనికరంతో, దయ చూపింది. దీంతో ఉగ్రవాద ఘటనల ద్వారా మూల్యం చెల్లించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని బిజెపి అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్ అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాల యంలో మీడియాతో మాట్లాడారు. దేశంలో విదేశీ వలసదారులు అక్రమంగా నివసించడంపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ స్పష్టమైన గైడ్‌లైన్లు ఇచ్చింది. అక్రమ వలసదారులను, వీసా గడువు ముగిసినా ఇక్కడే నివసిస్తున్న విదేశీ యులను, పాకిస్థాన్ జాతీయులను తక్షణమే గుర్తించి, వారిని స్వదేశాలకు పంపించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. కానీ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టిం చుకోవడం లేదు. తెలంగాణలో అక్రమ వలసదారులు ఎంతమంది ఉన్నారో అనే విషయంపై నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాద చర్యలకు సహకరిస్తున్న లోకల్ స్లీపర్ సెల్స్ రహస్యంగా రాష్ట్రంలో పనిచేస్తున్నాయని ఐబి, ఎన్‌ఐఏ హెచ్చరిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు సీరియస్‌గా స్పందించడం లేదు? కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ వలసదారుల విషయంలో ఇంతవరకు నివేదిక ఇవ్వలేదన్నారు. తెలంగాణ, ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో పాతబస్తీ ప్రాంతంలో వేలాది మంది అక్రమ వలస దారులు నివసిస్తున్నారు. వీరంతా నకిలీ ఆధార్ కార్డులు, ఇతర పత్రాలు సృష్టించుని, వివిధ సంస్థల సహకారంతో రాష్ట్రంలో, దేశంలో సమస్యలు సృష్టించాలని కుట్రలు చేస్తున్నట్లుగా అనేకసార్లు హెచ్చరించింది. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోలేదు. ఇప్పటికే దేశంలో జరిగిన కొన్ని ఉగ్ర దాడుల ఘటనల్లో హైదరాబాద్‌తో సంబంధం ఉన్నట్లు బయట పడిందన్నారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ వలసదారులను గుర్తించడం, అరెస్ట్ చేయడం వంటి చర్యలు చేపట్టడంలో ఎందుకు విఫలమవుతుందని ప్రశ్నించారు. ఓవైసీ సోదరుల పార్టీని నొప్పించకూడదనే భయమా? ఏదైనా రాజకీయ లెక్కలా? అంటూ ప్రశ్నించారు.

### అక్రమ వలసదారులను పంపించేందుకు సిఎంకు భయమెందుకు? ఆకుల విజయ

తెలంగాణలో అక్రమంగా నివాసముంటున్న వలసదారులను పంపించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు భయపడుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ ప్రశ్నించారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో సమావేశంలో మాట్లాడారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అక్రమ వలస దారులను గుర్తించి, వారిని తిరిగి వెనక్కి పంపి వేయాలని అన్ని రాష్ట్రాలకు సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి కూడా సూచిం చారు. తెలంగాణ రాష్ట్రంలో అక్రమ వలసదారులు ఎంతమంది ఉన్నారు? ఎంతమందిని బయటకు పంపారు? అనే వివరాల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పట్ల ప్రతి భారత పౌరుడు దేశభక్తిని చాటుకోవాలని, దేశగడ్డమీద పుట్టిన ప్రతి ఒక్కరు దేశం పేరును కాపాడాలి. దేశం గురించి గర్వంగా చెప్పుకోవాలన్నారు.

# జిఆర్‌ఎంబి సొంత నిర్ణయాలు మినట్స్‌గా రికార్డులు చేయడం తగదు

### ఇఎన్‌సి అనీల్‌కుమార్



హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త: గోదావరి యాజమాన్య బోర్డు సమావేశాల సమయ నిర్ధారణ నుంచి మొదలు కొని సమావేశంలో జరిగి చర్చ సందర్భంగా వెలువడిన అభిప్రాయలు పరిగణలోకి తీసుకోకుండా సొంతనిర్ణయాలతో రికార్డు చేస్తున్నారని తెలంగాణ నీటిపారుదలశాఖ ఇఎన్‌సి జి అనీల్‌కుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. జిఆర్‌ఎంబి సమావేశాలు ఏర్పాటు చేసే ముందు సభ్యరాష్ట్రాల అభిప్రాయాలను పరిగణలోకితీసుకొని మీటింగ్ షెడ్యూల్ నిర్ణయించాలని సూచించారు. జిఆర్‌ఎంబి, విఐపిల ముఖ్యమైన సమాచారాలు సభ్య దేశాలకు పంపిణీ చేయాలని గోప్యంగా పెట్టడం తగదని అంటూ గోదావరి యాజమాన్య బోర్డు చైర్మన్‌కు తన నిరసన వ్యక్తంచేసూ ఘాటుగా లేఖను రాశారు. జిఆర్‌ఎంబి కార్యదర్శి వ్యవహారంలో ఇరు రాష్ట్రాలు చేసిన ఫిర్యాదులను కూడా మినెట్స్‌ల్ వారికి అనుకూలంగా రాసు కున్నారని ఆయన చేసిన ఆర్థిక అవకతవకలకు కూడా చోటు లేకుండా చేశారని దుయ్యబడుతూ లేఖను రాశారు. స్టాఫ్ నియామకాలపై తెలంగాణప్రభుత్వం కోరుతున్న సవరణల విషయంలో కూడా బోర్డు ఉదాసీనతపై కూడా ఆయన తప్పుపట్టారు. జిఆర్‌ఎంబి సీడ్ మనీ ఇవ్వడంతోపాటు ప్రాజెక్టులు అప్పగిస్తామని ఎక్కడ అనేలేనలేదని దానిని తప్పుగా రికార్డులుచేశారని ఎజెండా ఒకటి నుంచి 17 వరకు మినిట్స్ రికార్డును తప్పుపడుతూ లేఖ రాశారు.

# మూడు కేసుల్లో 14 కిలోల గంజాయి పట్టివేత

హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త: భువనేశ్వర్ నుంచి ముంబాయి వయా సికింద్రాబాద్ మీదుగా వెళ్లే కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి రవాణ అవుతుందనే సమాచారం మేరకు ఎస్‌టిఎఫ్,సిడి,సిఐలు, వెంకటేశ్వర్లు, నాగరాజు సిబ్బంది కలిసి కోణార్స్ ఎక్స్‌ప్రెస్ రైల్లో ఖాజి పేట్ నుంచి సికింద్రాబాద్ వరకు తనిఖీలు నిర్వహిస్తు వచ్చారు.అనుమానం వచ్చిన బ్యాగ్‌లో తనిఖీలు నిర్వహించగా మూడు గంజాయి ప్యాకెట్లు లభించాయి.కాని గంజాయిని తీసుకు వెళ్తున్న వ్యక్తి మాత్రం తప్పించుకున్నట్లు సీఐలు తెలిపారు. పట్టుకున్న గంజాయిని సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించి కేసు నమోదు చేశారు.వైఎంసీఏ నారాయణగూడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఆటోల్లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్‌టిఎఫ్ బీ టీమ్ ఎస్సై బాలరాజు సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రెండు ఆటోల్లో 2.5 కేజీల గంజాయి పట్టుబడింది. విక్కి పటేల్ అనే వ్యక్తి ధూల్‌పేట్‌లో ఒక వ్యక్తి వద్ద 2.5 కేజీల గంజాయిని కొనుగోలు చేసి తీసుకొని వచ్చి నారాయణగూడ వైఎంసీ ప్రాంతంలో తీసుకవచ్చిన గంజాయిలో సమంత్ అనే మరో ఆటో డ్రైవర్‌కు ఇస్తున్న ఎస్‌టిఎఫ్ ఎక్సైజ్ సిబ్బంది దాడిచేసి పట్టుకున్నారు. ఈ కేసుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకొని, రెండు ఆటోలను మూడు సెల్ ఫోన్‌లను సీజ్ చేసి నారాయణ గూడ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. దూల్‌పేట రహింపుర ప్రాంతంలో ప్రాంతంలోని ఒక గృహంలో గంజాయి అమ్మకాలు జరుపుతుండగా హెచ్ టిఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజిరెడ్డి సిబ్బంది నిందితులను పట్టుకున్నారు. గంజాయి అమ్మకాలుతున్న వారి వద్ద 1.518 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని, ధర్మసింగ్, మహేష్‌సింగ్, మనోజ్‌సింగ్‌లను అరెస్టు చేసి దూల్‌పేట్ స్టేషన్‌లో అప్పగించారు. ధూల్‌పేట్‌లో కమలాబాయి అనే మహిళకు స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ జ్యోతి మూడు నెలల జెలు శిక్ష విధించారు.

## అగ్నిప్రమాదానికి గురైన భూదాన గుడిసెలకు నష్టపరిహారం అందించాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి కూనంనేని లేఖ

హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంట్లూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 215 నుండి 224 గల భూదానభూమిలో అగ్నిప్రమాదానికి గురైన గుడిసెలకు నష్టపరిహారం అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. వాటితోపాటు నాగోల్ డివిజన్, సాయినగర్‌లో అగ్నిప్రమాదంతో తగలబడిన గుడిసెలకు నష్టపరిహారం ఇచ్చి ఆ సర్వేనెంబర్‌లో గుడిసెలు వేసుకున్న వారందరికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కూనంనేని గురువారం లేఖ రాశారు. ఏప్రిల్ 26న అగ్నిప్రమాదం సంభవించి 200 వరకు గుడిసెలు తగలబడ్డాయని... అక్కడ నివసిస్తున్న నిరుపేద గుడిసెవాసుందరూ నిరాశ్రయులై వీధిన పడ్డారన్నారు. అలాగే నాగోల్‌లోని సాయినగర్‌లో అగ్ని ప్రమాదంలో కాలిపోయిన గుడిసెలకు నష్టపరిహారంగా ఒక్కొక్కరికి రూ. లక్ష నగదు ఇవ్వాలని.. వేసవి కారణంగా త్రాగునీటి సదుపాయం, మౌలిక వసతులను కల్పించాలని కోరుతూ.. అలాగే ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ కూనంనేని సాంబశివరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.

# పాక్ ఓటిటీలు, సినిమాలు, వెబ్‌సిరీస్‌లపై బ్యాన్

**అక్కడి నుంచి ఏ కంటెంట్ వచ్చినా నిషేధం వర్తింపు**

**కేంద్ర సమాచార శాఖ ఉత్తర్వులు జారీ**

**న్యూఢిల్లీ, మే 8:** పాకిస్థాన్‌లో రూపొందిన మీడియా కంటెంట్ ప్రసారంపై భారత ప్రభుత్వం నిషేధం విధించింది. ఓటీటీ, ఇతర మీడియా ప్లాట్‌ఫామ్స్ కోసం తయారైన వెబ్‌సిరీస్‌లు, సినిమా పాటలు, పాడ్‌కాస్ట్‌లను నిషేధించింది. జాతీయ భద్రత దృష్ట్యా నిషేధం తక్షణం అమల్లోకి వస్తుందని పేర్కొంది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దాడికి ప్రతీకారంగా, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు దాడులు చేశాయి. దీనితో ఇరుదేశాల మధ్య మరింతగా ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ నేపథ్యంలో సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ కీలక నిర్ణయం తీసుకుంది."జాతీయ భద్రత దృష్ట్యా, భారతదేశంలో పనిచేస్తున్న అన్ని ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, మీడియా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లు, ఇంటర్మీడియరీస్ పాకిస్థాన్‌కు చెందిన వెబ్ సిరీస్‌లు, సినిమాలు, పాటలు, పాడ్‌కాస్ట్‌లు సహా ఇతర మీడియా కంటెంట్‌ను నిలిపివేయాలి. అవి సబ్‌స్క్రిప్షన్ మోడల్‌లో లేదా మరేతర మోడల్‌లో అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని ఆపేయాలి. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని కేంద్రసమాచార శాఖ ఆదేశాలు జారీచేసింది.

# ఖమ్మం ఆస్పత్రి మరింత ఆధునీకరణ

## పేదలకు మెరుగైన వైద్యసేవలు అందాలి

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** పేదల ముంగిటకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అందుకు అవసరమైన ఆధునాతన సౌకర్యాలు కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పం పాలని మంత్రులు బృందం జిల్లా అధికారులను కోరింది. డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినాతో కలిసి గురువారం ఖమ్మంలోని జిల్లా కలెక్టరేట్‌సమావేశ మంది రంలో వైద్యఆరోగ్యశాఖ పనితీరుపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ ఎన్ని కోట్లు ఖర్చు అయినా జిల్లాలోని పేద,మధ్య తరగతి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు తగినట్లుగా ప్రతిపాదనలు పూర్తి స్థాయిలో తయారు చేసి అందజేయాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ అప్‌గ్రేడ్ చేసిన ఆస్పత్రిలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఖమ్మం వైద్య కళాశాలలో ఉన్న 100 సీట్లను 150 వరకు పెంచుకునేందుకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని 600 పడకలకు విస్తరణ దిశగా చర్యలు తీసుకోవాలని, జనరల్ ఆసుపత్రి వద్ద అందుబాటులో ఉన్న స్థలం, ఆసుపత్రి ఓ.పి., ఐ.పి. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు బ్రాండింగ్ కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్, రిసెప్షన్, ఆర్వో ప్లాంట్ ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. జనరల్ ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు తప్పనిసరిగా ఉండాలని, ఉమ్మడి జిల్లా ఆసుపత్రులకు తప్పనిసరిగా ఎం.ఆర్.ఐ.ఉండాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చేసిన సమీక్ష అనుగుణంగా నివేదికలు పంపాలని అన్నారు. వైద్య శాఖ మరింత సమర్థ వంతంగా పని చేయాలని, పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద అదనపు ఫ్లోర్ నిర్మాణానికి 12 కోట్లు, టాయిలెట్ బ్లాక్ నిర్మా ణానికి కోటి రూపాయల అంచనాలతో ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. వైద్య కళాశాల వద్ద బాయ్స్ హాస్టల్, కాంపౌండ్ వాల్, అంతర్గత రోడ్డు, 2 బస్సులు, రెండు 108 సర్వీసులు, 4 పి.హెచ్.సి. ల వద్ద 102 సర్వీస్ ల అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో సీపీ సునీల్ దత్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్య నారాయణ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# సీతాఫలం జిఐపై నిపుణుల బృందం

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** జిఐ ట్యాగింగ్ నిమిత్తం రాష్ట్రంలోని బాలానగర్ సీతాఫలం ప్రత్యేక భౌగోళిక లక్షణాలను పరిశీలించేందుకు నిపుణుల బృందం రాష్ట్రానికి వచ్చింది. తదుపరి మహబూబ్‌నగర్ జిల్లాలోని నవాబ్‌పేట మండలం లోని పోమల్, కొల్లూరు, కేశరావల్ పల్లి మరియు కొత్తపల్లిలోని పొలాల గట్లపై ఉన్న సీతాఫలం చెట్లను నిపుణులు అధ్యయనం చేశారు. తరువాత ఈ బృందం వికారాబాద్ జిల్లాలోని చౌదాపూర్ మండలంలోని కొత్తపల్లి మరియు కల్మాన్ కల్వ ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతాలలో సహజంగా పెరిగే సీతాఫల రకాలను అధ్యయనం చేసి, వాటి లక్షణాలను పరిశీలన చేసింది. అలాగే పోమల్ గ్రామంలో రైతులు నిర్వహిస్తున్న సీతాఫల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను అధ్యయనం జరిగింది. దరఖాస్తుకు అవసరమైన ప్రాథమిక సమాచారాన్ని సేకరించామని, చెన్నైలోని భౌగోళిక సూచిక రిజిస్ట్రీకి సమర్పించనున్నట్లు ప్రధాన పరిశోధకుడు డాక్టర్ పిడిగాం సైదయ్య ఈ సందర్భంగా తెలిపారు. దీనికితోడు, భౌగోళిక గుర్తింపు ప్రజలను, సమాజాన్ని మరియు ప్రాంతాన్ని ఎలా అనుసంధానించగలదో బాలానగర్ కస్టర్డ్ యాపిల్ ఒక ప్రధాన ఉదాహరణ అని జిఐ ఫెసిలిటేటర్ శుభజిత్ సాహా అన్నారు. దక్షిణ భారతదేశంలో జిఐ ట్యాగ్ అందుకున్న మొదటి కస్టర్డ్ యాపిల్ రకం ఇదే అవుతుందని చెప్పారు. ఇక ఈ గుర్తింపు గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు అదనపు ఆదాయంతో పాటు, ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని నాబార్డ్ అధికారి పి. మనోహర్‌రెడ్డి తెలిపారు.

# మామిడి పండ్లకు రసాయనాల వాడకంపై దాడులు

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** మామిడి పండ్లలో రసాయనాల వినియోగాన్ని నిరోధించేందుకు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు రాష్ట్రవ్యాప్తంగా అకస్మాత్తు తనిఖీలు నిర్వహించినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మామిడి ఫలాల పక్వానికి కార్బైడ్ వంటివి ఉపయోగిస్తే ప్రజలకు ఆరోగ్యపరమైన ప్రమాదాలు ఏర్పడతాయని చెప్పారు. ఈ మేరకు ఒక ప్రకటనలో భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా నిరంతర తనిఖీలు కొనసాగుతాయని చెప్పారు. రాష్ట్రంలోని వరంగల్ లో 5 చోట్ల, బాటసింగారంలో 7 చోట్ల, జగిత్యాలలో 10 చోట్ల, హైదరాబాద్‌లో పలు చోట్ల ఈ తనిఖీలు నిర్వహించినట్లు వివరించారు. ఈ తనిఖీల్లో కార్బైడ్ వంటివి వాడకపోయినా, పలు చోట్ల ఎథిలిన్ సాచెట్లను మోతాదుకు మించి వాడుతున్నట్టు గుర్తించడం జరిగింది. అలాగే ఎథిలిన్ సాచెట్లు నేరుగా పండ్లకు తగిలేవిధంగా ఉంచడం గుర్తించినట్లు పేర్కొన్నారు. హానికరమైన రసాయనాలు వాడకుండా ఉండాలని, ఎవరైనా కార్బైడ్ వంటి హానికరమైన రసాయనాలు వాడినట్టు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మా సహనాన్ని అలుసుగా తీసుకోవద్దు..

## రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పాక్‌కు హెచ్చరిక



**న్యూఢిల్లీ, మే 8:** పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. 'నేషనల్ క్వాలిటీ కాంక్లేవ్'లో మాట్లాడుతూ దేశభద్రతకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టం చేశారు.'మేం ఎల్లప్పుడూ సంయ మనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం. చర్చల ద్వారా సమస్య లను పరిష్కరించుకోవడాన్ని విశ్వసిస్తాం. దీనర్థం ఎవరైనా మా ఓపికను దుర్వి నియోగం చేయవచ్చని కాదు. మా సహనాన్ని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే.. ఆపరేషన్ సిందూర్ మాదిరిగా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి' అని రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు.

**సైన్యంపై ప్రశంసలు..**

భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఊహించని కచ్చితత్వంతో అమలు చేశాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాయని, ఇందులో అనేకమంది ఉగ్రవాదులు హతమయ్యారని చెప్పారు.

# 18న ఇందిరా సౌరగిరి జలవికాసం పథకం ప్రారంభం

## రూ.12,600 కోట్లతో రూపకల్పన

## రానున్న ఐదేళ్లలో 6 లక్షల ఎకరాలకు సాగునీటి వసతి

## ఉన్నత అధికారులతో ఉపముఖ్యమంత్రి భట్టి సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 8:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈనెల 18న అచ్చంపేట నియోజకవర్గం మన్ననూరులో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకంపై ఉన్నత అధికారులతో ఆయన సమీక్షించారు. గిరిజనులకు ఆర్‌వోఎఫ్‌ఆర్ చట్టం కింద కేటాయించిన భూములను సాగులోకి తీసుకొచ్చేందుకు, గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 12,600 కోట్ల రూపాయలతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ పథకం ప్రారంభానికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు యావత్తు మంత్రి మండలి పాల్గొంటారని తెలిపారు. ఇందుకోసం అధికారులు యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని దానిని అమలు చేసే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. రానున్న ఐదు సంవత్సరాలలో రెండు లక్షల పది వేల మంది రైతులకు సంబంధించిన ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ఉపయోగపడుతుందన్నారు. అడవిలో పోడు భూముల సాగుకు కావలసిన విద్యుత్తు సరఫరాకు అటవీశాఖ అనుమతి నిరాకరించడంతో దశాబ్దాల తరబడి నిరీక్షిస్తున్న గిరిజన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇందిరా గిరి జిల్లా వికాసం పథకం ఒక వరం లాంటిదన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఏకకాలంలో గిరిజనులు పోడు భూములు సాగు చేసుకోవడానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించలేదని అన్నారు. ఈ పథకం అమలులో ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్లు, విద్యుత్తు, ఉద్యాన వన శాఖ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు.

పట్టాలు పొందిన గిరిజనుల గ్రామాలను ఎంపిక చేసి ఆ గ్రామాల్లోని భూముల్లో జల వనరుల లభ్యత కోసం జియాలజికల్ సర్వే, తదుపరి బోర్లు వేయడం, సోలార్ పంపు సెట్లు బిగించడం, ప్లాంటేషన్, డ్రిప్ ఏర్పాటు చేయించి గిరిజన రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. అవకాడో, వెదురు, దానిమ్మ డ్రాగన్ ఫ్రూట్ అంజీర్ వంటి పంటలు గిరిజనులు సాగు చేసేందుకు కార్యచరణ రూపొందించుకొని గిరిజన రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో ఈ పంటల సాగు జరుగుతున్న తీరుపై గిరిజన రైతులకు అవగాహన కల్పించేందుకు స్టడీ టూర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.పామాయిల్, వెదురు వంటి పంటలు చేతికి రావాలంటే కనీసం మూడు సంవత్సరాల సమయం పడుతుందని, ఈలోపు గిరిజనులకు ఆదాయం సమకూరేందుకు అవసరమైన అంతర పంటల సాగును గుర్తించాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. హిమాచల్ ప్రదేశ్‌లో న్యాచురల్ ఫామింగ్ ద్వారా ఆర్గానిక్ కూరగాయలను పండించి ఢిల్లీకి ఎక్స్‌పోర్ట్ చేస్తున్న మాదిరిగా ఐటిడిఏ ప్రాజెక్టు పరిధిలోని ఏజెన్సీ ఏరియాల్లో ఇదే తరహాలో కూరగాయలను పండించి హైదరాబాదుకు ఎక్స్‌పోర్ట్ చేసే విధంగా కూరగాయల సాగుపై గిరిజన రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.దీని ద్వారా రైతులకు అదనంగా ఆదాయం లభిస్తుందని, అడవులను పెంచుతూనే, గిరిజనులకు ఆదాయం సమకూర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

ఈ పథకం అమలు కోసం రూపొందించిన విధి విధానాలను ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ శరత్ డిప్యూటీ సీఎంకు వివరించారు. స్టేట్ లెవెల్ మానిటరింగ్ కమిటీ, డిస్టిక్ లెవెల్ ఇంప్లిమెంటేషన్ కం పర్చేజ్ కమిటీ, ప్రత్యేకంగా పోర్టల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అడవిలో సాగు నీటి వసతి, కరెంటు సౌకర్యం లేకుండా దశాబ్దాల తరబడి పంటలు పండించుకోవడానికి నిరీక్షిస్తున్న గిరిజన రైతులు ప్రభుత్వం తీసుకొస్తున్న ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు ఉప ముఖ్యమంత్రి కి వివరించారు.

ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, అగ్రికల్చర్ సెక్రెటరీ రఘునందన్ రావు, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్, సిఎండి ముషారఫ్ ఫరూకి,ఎన్‌పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, ఉద్యాన శాఖ కమిషనర్ యాస్మిన్ భాష తదితరులు పాల్గొన్నారు

# ఉద్యాన పంటలకు మరింత ప్రోత్సాహం

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉద్యాన పంటలకు ప్రోత్సాహం ఇవ్వాలని ఆ శాఖ అధికారులు నిర్ణయించారు. సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకంలో భాగంగా పండ్ల తోటలతో పాటు, పూల తోటల పెంపకానికి ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు. కొత్త పండ్ల తోటలు బొప్పాయి, అరటి, అల్లనేరడు, సీతాఫలం, మామిడి, నిమ్మ, జామ, బత్తాయి, పూల సాగుకు 40శాతం రాయితీ వర్తింపజేయనున్నారు. అదేవిధంగా వంగ, టమాట, పచ్చిమిర్చి, కూరగాయల నారును ఈ పథకం కింద రైతులకు సరఫరా చేయాలని ప్రతిపాదించారు. మామిడి, బత్తాయికి సంబంధించి పాత తోటలు పునర్జీవం కింద 40 శాతం రాయితీ ఇస్తారు. పాలీ, గ్రీన్‌హౌస నిర్మాణం, మల్చింగ్ పద్ధతిలో సాగుకు 50శాతం రాయితీ ఇవ్వనుండగా, సమగ్ర తెగులు నివారణకు, సమీకృత పోషణ నిర్వహణకు 50శాతం రాయితీ ఇవ్వనున్నారు. ఉద్యాన పంటల రైతులకు ట్రాక్టరు, పవర్‌టిల్లర్, పవర్ వీడర్, రష్ కట్టర్, స్ప్రేయర్లను కేటాయిస్తారు. అదేవిధంగా వర్మికంపోస్టు యూనిట్లకు 50శాతం రాయితీ ఇవ్వనున్నారు. పండ్ల తోటలతో పాటు, కూరగాయలకు, మిరప, ఆయిల్‌పామ్ సాగుకు బిందు, తుంపర సేద్యాన్ని రాయితీపై పరికరాలు అందించనున్నారు. ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం రాయితీ, బీసీ, సన్నచిన్నకారు రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 80 శాతం రాయితీ ఇవ్వనున్నారు. శాశ్వత పందిరి పద్ధతిలో తీగజాతి కూరగాయల సాగును ప్రోత్సహించనున్నారు. వీటికి కూడా 50శాతం రాయితీ ఇవ్వనున్నారు. అలాగే ఎన్‌బీఎం కింద వెదురు మొక్క పెంపకానికి ప్రోత్సాహకం అందించనున్నారు. ఎకరానికి 50శాతం రాయితీపై రూ.14,400లు రైతులకు అందజేస్తారు. అలాగే కొత్త మల్బరీ తోటల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ఎకరానికి రూ.60వేల నుంచి రూ.78వేలు, అదేవిధంగా రూ.2.25లక్షల నుంచి రూ.2.90లక్షలు రేరింగ్ షెడ్ నిర్మాణంతో పాటు క్రిమిసంహారక మందుల సరఫరా, ఉద్యాన యాంత్రీకరణ పరికరాలకు 50శాతం రాయితీ ఇవ్వనున్నారు. మల్బరీ సాగు ద్వారా పట్టు పురుగులు ఉత్పత్తి చేసే రైతులకు పట్టుగూళ్లకు కిలోకు రూ.75ను ప్రోత్సాహకంగా అందించనున్నారు.

# ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా నేడు తెలంగాణ జాగృతి ర్యాలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 8:** ఉగ్రవాదాన్ని అంతం చేయాలన్న లక్ష్యంతో భారత సైన్యం మొదలుపెట్టిన ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ఈ నెల (శుక్రవారం) 9వ తేదీన భారీ ర్యాలీ చేపట్టనున్నట్టు తెలంగాణ జాగృతి సంస్థ ప్రకటించింది. శుక్రవారం నాడు సాయంత్రం 6 గంటలకు పీపుల్స్ ప్లాజా నుంచి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు సాగనున్న ఈ ర్యాలీకి తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వం వహించనున్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సాగుతున్న ఆపరేషన్ సిందూర్‌ను ప్రతి ఒక్కరూ బలపరచాల్సిన అవసరం ఉందని, ఉగ్రవాదంపై వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి ప్రజలంతా దన్నుగా నిలవాలని తెలంగాణ జాగృతి సంస్థ విజ్ఞప్తి చేసింది. అందులో భాగంగా భారత సైన్యానికి మద్దతుగా నిర్వహిస్తున్న ర్యాలీకి ప్రజలు, యువత పెద్దఎత్తున తరలి రావాలని తెలంగాణ జాగృతి పిలుపునిచ్చింది.

# జంట హత్యల కేసు 11 మందికి యావజ్జీవం

## ఐదుగురు నిర్దోషులుగా తీర్పు

## వైఎస్సార్సీ నేత నారాయణ రెడ్డి హత్యకేసు

## తీర్పు నేపథ్యంలో గ్రామంలో ఉద్రిక్తత



హత్యకు గురైన నారాయణ రెడ్డి (ఫైల్)

**కర్నూలు, మే 8, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో జరిగిన జంట హత్యల కేసులో11 మందికి జీవిత ఖైదు విధిస్తూ జిల్లా న్యాయస్థానం గురువారం తీర్పునిచ్చింది. ఫ్యాక్షన్ నేపథ్యంలో జరిగిన ఈ జంట హత్యల కేసులో మొత్తం 19 మంది నిధులు కాగా.. 11 మందికి జీవిత ఖైదు విదిస్తూ... ఐదు మందిని నిర్దోషులుగా ప్రకటించింది. ముగ్గురు ఇప్పటికే మరణిం చారు. 2017 జరిగిన ఈ ఫ్యాక్షన్‌లో రెండు రాజకీయ పార్టీలకు చెందిన వారు ఉండడం గమనార్హం. కాగా సదరు హత్య కేసులో నిందితులుగా ఉన్న ప్రముఖులను అప్పుడే తప్పించారని ప్రత్యర్థులు ఆరోపణలు చేస్తున్నారు. అదే క్రమంలో హత్య చేసిన వర్గానికి చెందినవారు అప్పుడే గ్రామం వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. వారి ఆస్తులను ప్రత్య ర్థులు అనుభవిస్తున్నారు. వారిని తిరిగి గ్రామంలోచేర్చాలని ప్రభుత్వాలు, పోలీసులు ఎంతగా ప్రయత్నిం చినా సత్ఫలితాలు రాలేదు. జంట హత్యలలో ఒకరు పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి భర్త చెరుకులపాడు నారాయణరెడ్డి మరొకరు ఆయన అనుచరుడు బోయ సాంబశివుడు. బాధితుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మద్దికుంట వెంకటరెడ్డి వాదనలు వినిపించారు. 2017 మే 21న రామకృష్ణా పురంలో వివాహానికి హాజరై వస్తుండగా కృష్ణగిరి సబ్ స్టేషన్ దగ్గర.. నారాయణరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. ప్రత్యర్థులు కాపుగాసి అతి కిరాతకంగా హత్య చేశారు. ఈ సంఘటనలో నారాయణరెడ్డితో పాటు ఆయన అనుచరుడు బోయ సాంబశివుడు కూడా హత్యకు గురయ్యారు. ఆ ఘటనపై కృష్ణగిరి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 46/2017 కేసు నమోదు చేశారు. అందులో ఐపిసి147, 148, 302,109 సెక్షన్‌లతో ఈ ఎస్ యాక్ట్‌తో పాటు మరికొన్ని సెక్షన్ మేరకు అభియోగాలు నమోదు చేశారు. ఈ జంట హత్యల కేసులో 17 మంది నిందితులు కాగా ఒకరు మృతి చెందారు. ప్రస్తుత పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు కూడా గతంలో నిందితుడిగా ఉండేవారు. అయితే అప్పట్లోనే ఆయన పేరును కోర్టు తొలగించింది. చెరుకుల పాడు నారాయణ రెడ్డి, బోయ సాంబ శివుడు డబల్ మర్డర్ కేసులో కర్నూల్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ కోర్టు గురువారం తుది తీర్పును వెలువరించింది. తుది తీర్పు కావడంతో 16.మంది ముద్దాయిలు కోర్టుకు హాజరు అయినారు. నిందితుల జాబితా ఇలా ఉంది. ఎ వన్ రామాంజనేయులు ఎటు బోయ రామానాయుడు ఏ.1 రామాంజనేయులు, ఏ.2 బోయ రామనాయుడు, ఏ3 కురువ రామకృష్ణ , ఏ5 మబోయ బాలుడు, ఏ6 బోయ చిన్న ఏలప్ప, ఏ7 బోయ పెద్ద ఎల్లప్ప , ఏ8 బోయ వెంకటరాముడు, ఏ9 బోయ గంటల శ్రీను, ఏ10 చాకలి నారాయణ, ఏ11 రామాంజనేయులు, ఏ12 రామాంజనేయులు, ఏ13 పెద్ద బీషన్న , ఏ16 కురువ పెదయ్య , ఏ17 బోయ గిడ్డయ్య, ఏ18 బోయ గోపాల్, ఏ 19 చిన్న వెంకట్. సుదీర్ఘకాలం విచారణ అనంతరం 11 మందికి శిక్ష విధించింది కోర్టు.. సాక్షాధారాలు రుజువు కాకపోవడంతో ఐదుగురిని నిర్దోషులుగా ప్రకటించింది. ఇందులో ఏ 1, ఏ 3, ఏ 5, ఏ 9, ఏ 11, ఏ 13 లకు ఐపిసి 302 సెక్షన్ ప్రకారం జీవిత ఖైదు విధించ డంతోపాటు.. ఐపీసీ 148 సెక్షన్ మేరకు ఒక సంవ త్సరం జైలు శిక్షతోపాటు... రూ.1000 జరిమానా విధించడం జరిగింది. ఏ 10, ఏ 16, ఏ 17, ఏ 18, ఏ 19 లను నిర్దోషులుగా కోర్టు తీర్పునిచ్చింది.

# కొనుగోలు కేంద్రాల్లో ఆగని దోపిడీపర్వం

## అకాలవర్షంతోపాటు ఆలస్యంగా కొనుగోళ్లు

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొందరు తమ అక్రమార్జనకు అనువుగా మలచుకుంటున్నారు. అరికట్టాల్సిన అధికారులు నిరక్ష్యం వహించటంతో అన్నదాతలు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పంట సాగుచేసిన రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించి లబ్ధిపొందడానికి కొనుగోలు కేంద్రాలను ఆశ్రయించేవారికి నిరాశే మిగులుతోంది. తెలంగాణలో మార్చి 30 వరకు 13.71కోట్ల గన్నీబ్యాగులు మాత్రమే రైతులకు అందుబాటులో ఉండటంతో రైతుల గన్నీ బ్యాగుల కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరో3.79కోట్ల గన్నీబ్యాగులు అందుబాటులోకి తీసుకొచ్చినా రైతుకు సరిపడ గన్నీబ్యాగులను అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. తూకాల్లో జాప్యం, లారీల కొరత కారణంగా ఆశించిన మేర కొనుగోళ్లు జరగడం లేదు. దీనికి తోడు అకాల వర్షాలు రైతులను వెంటాడుతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు వర్షానికి తడవకుండా కాపాడుకోవడానికి వారు నానా తంటాలు పడుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి కుటుంబ సభ్యులందరూ శ్రమిస్తున్నారు. తెలంగాణ లో యాసంగిలో 54.89 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. రైతులకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 8381ఇందిరా క్రాంతి, పీఏసీఎస్. మార్కెట్యార్డు, డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. దొడ్డురకం ధాన్యం క్వింటాలుకు రూ.2,320, సన్న రకానికి రూ.2,320, బోనస్ రూ.500లను ప్రభుత్వం ప్రకటించింది. వరికోతలు పూర్తి చేసి నెల రోజులు గడిచింది.127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రబీలో పంట దిగుబడి గా వస్తుందనీ అంచనా వేయగా 100లక్షల మెట్రిక్ టన్నుల లోపే దిగుబడి అయింది 70 లక్షల మె.ట ధాన్యం కొంటామనీ ప్రభుత్వం ప్రకటించినా కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు లేక తేమ యంత్రాలు పనిచేయక అకాల వర్షంతో కొనుగోళ్ళు జాప్యం చేయడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోయాయి. తూకాల్లో జాప్యం, లారీల కొరత రైతులకు తీవ్ర మానసిక ఇబ్బందిగా మారింది. అకాల వర్షాలతో పలు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దవుతోంది. భారీ ఈదురుగాలులకు టార్పాలిన్లు ఎగిరిపోతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో దోపిడి మాత్రం ఆగడంలేదు. తుంగతుర్తి మండలంలోని కేంద్రాల నిర్వాహకులు కొందరు రైతుల నుంచి వంద బస్తాలకు ఒక డబ్బా, ఆపైన బస్తాలకు బస్తా వడ్లు వసూలు చేస్తున్నారు. తామేమీ తక్కువ కాదన్నట్లు హమాలీలు కూడా అదనంగా వడ్లు కాదంటే నగదు వసూలు చేస్తున్నారు. వాస్తవానికి ధాన్యం బస్తా 41 కిలోలు తూకం వేయాల్సి ఉండగా 41,200 కిలోలు తూకం వేస్తున్నారు. ఈ లెక్కన క్వింటాకు అరకిలో దగా చేస్తున్నారు. దీనికితోడు లారీ డ్రైవర్ మామూలు పేరుతో బస్తా ఒక్కంటికి రూ.2 చొప్పున వసూలు చేస్తున్నారు.నిర్వాహకులు ఇప్పటికే ఒక్కో కేంద్రం నుంచి 30 క్వింటాళ్ల వరకు రైతుల పేరున లారీల్లో తరలించినట్లు తెలుస్తోంది. కొనుగోళ్ల పూర్తయ్యే నాటికి నిర్వాహకులు, హమాలీలు కలిసి ఇంకెంత సమకూర్చు కుంటారోనని రైతులు వాపోతున్నారు.ప్రభుత్వం తెలంగాణ లో 8381కొనుగోలు కేంద్రాలలో అత్యధిక కేంద్రాల్లో వసూళ్ల తీరు ఇదే విధానం కొనసాగుతోన్నది. కొంత మంది నిర్వాహకులు మిల్లర్ల గుమాస్తాలతో కుమ్మక్కై తాలు, తేమ పేరుతో లారీకి ఇంతని కోత విధిస్తున్నారని చెప్పి తూకంలో తేడా చూపించి ఇరువురు పంచుకున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

ఈ తతంగం బహిరంగ రహస్యమేనని, అధికారులు అరికట్టడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు.ఖమ్మం జిల్లాలోని కూసుమంచి, నేలకొండపల్లి, వైరా, తల్లాడ, ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, వేంసూర్ మండలాలో నిజామాబాద్ జిల్లాలోని ధర్పల్లి. ఇందల్వాయి, నందిపేట, రెంజల్ మండలాల్లో రైతుల నుంచి లారీ డ్రైవర్లు డబ్బులు వసూలు చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో లింగంపల్లి, నిజాంసాగర్ తదితర మండలాల్లోనూ ఇదే సమస్య. మహబూబాబాద్ జిల్లాలోని పెద్దవంగర, నర్సింహులపేట, ఇనుగుర్తి మండలాల్లోని కొన్ని సహకార సంఘాల కొనుగోలు కేంద్రాలు, మరికొన్ని ఐకేపీ కేంద్రాల వద్ద ఎంతో కొంత ఇవ్వకపోతే ధాన్యం తరలించడం లేదని రైతులు వాపోతున్నారు. వరంగల్ జిల్లాలో బస్తాకు ఇంత అని కాకుండా ధాన్యం అమ్మిన రైతు నుంచి రూ.300 వసూలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి పడిగాపులు కాయలేని పరిస్థితుల్లో డబ్బులు ఇవ్వక తప్పటం లేదని రైతులు వాపోతున్నారు. పౌరసరఫరాలశాఖ అధికారులు అక్రకమ వసూలుదార్లను బ్లాక్ లిస్టులో పెడతామంటూ లారీల కాంట్రాక్టర్లను హెచ్చరిస్తున్నా పరిస్థితిలో మార్పు రాలేదు. ధాన్యం కాంటా వేసినా పది ఇరువై రోజులు దాటినా లారీలు రావడంలేదు.. లారీ వస్తుందంటూ రోజులు గడుపుతున్నారు. తూకం వేసిన ధాన్యం ఎండిపోయి బరువు తగ్గుతోంది. లారీ డ్రైవర్కు బస్తాకు రూ.2 చొప్పున నేను తెచ్చిన 200 బస్తాలకు రూ.400 ఇవ్వాల్సిందే. కొనుగోలు కేంద్రం కొనుగోలు కేంద్రాల్లో రైతు కష్టార్జితంను కోట్ల రూపాయల రూపంలో దోపిడీ చేస్తున్నారు అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

కాళోజీ నారాయణ రావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, తెలంగాణ, వరంగల్
ఆటోనగర్ రోడ్, వరంగల్-506 002.
ఫోన్ నం.0870-2454555, ఇ-మెయిల్ Id: knruhswgl15@gmail.com
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీస్ నం: 02/E2/KNRUHS/2025, తేది: 08.05.2025
"KNRUHS అడ్మినిస్ట్రేటివ్ భవనం, తెలంగాణ, వరంగల్ వద్ద ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా సౌర రూఫ్‌టాప్ యొక్క సరఫరా & స్థాపన" పని నిమిత్తం 09.05.2025 నుండి 16.05.2025కు ఇ-టెండర్‌లు కోరబడుతున్నవి. ఇ-టెండర్ యొక్క పూర్తి వివరాలు వెబ్‌సైట్: tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- రిజిస్ట్రార్, KNRUHS, TS, వరంగల్
DIPR.No.1596-PP/CL/Advt/1/2025-26, తేది: 08.05.2025

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము - హుజూరాబాద్, జిల్లా : కరీంనగర్
లేఖ నెం. E1/110/2025-26 సంక్షిప్త టెండర్ ప్రకటన తేది: 07.05.2025
హుజూరాబాద్ పురపాలక సంఘ పరిధిలో 15వ ఆర్థిక సంఘము, SFC నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను అర్హత / ఆసక్తి కలిగిన మునిసిపల్ రిజిష్టర్డు కాంట్రాక్టర్ల నుండి అధీకృత డీలర్ల నుండి e-procurement ద్వారా ఆన్ లైన్ టెండర్లు కోరబడుచున్నవి. 01. పనుల సంఖ్య: (07) పనులు, 02. టెండర్ల విలువ: 47.17 లక్షలు, 03. బిడ్ డౌన్ లోడ్ ప్రారంభ తేది: 08.05.2025 ఉదయం 11.00 నుండి, 04. బిడ్ డౌన్ లోడ్ చివరి తేది మరియు సమయము: 16.05.2025 సాయంత్రం 4.00 గం. వరకు, 05. బిడ్లు తెరుచు తేది మరియు సమయము: 17.05.2025 మధ్యాహ్నం 2.00 గం.ల నుండి, ఇతర వివరముల కొరకు www.e-procurement.gov.in వెబ్‌సైటులో చూడగలరు.
కొటేషన్ నోటీసు: హుజూరాబాద్ పురపాలక సంఘ పరిధిలో ఈ క్రింద తెలిపిన పనులు చేపట్టుటకు గాను అర్హత / ఆసక్తి కలిగిన మునిసిపల్ రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి, అధీకృత డీలర్ల నుండి సీల్డ్ కవర్ల ద్వారా కొటేషన్లు కోరబడుచున్నవి. పనుల వివరములు: 01. హుజూరాబాద్ పురపాలక సంఘ కార్యాలయమునకు హిటాచి ఎంగేజ్ చేయుటకు గాను, 02. హ్యాండ్ పంప్ మెటీరియల్స్ సరఫరా చేయుటకు గాను, 03. వన మహోత్సవము కార్యక్రమమునకు అవసరమైన పనిముట్లు సరఫరా చేయుటకు గాను, 04. బక్రీద్ పండుగ సందర్భముగా తగిన ఏర్పాట్లు చేపట్టుటకు గాను. పైన తెలిపిన పనులు చేపట్టుటకు గాను తేది: 10.05.2025 శనివారము సాయంత్రము 4.00 గం.లలోగా కొటేషన్లు పురపాలక సంఘము నందు అందచేయుటకు గాను కోరనైనది. ఇతర వివరముల కొరకు ఇంజనీరింగ్ విభాగము నందు సంప్రదించగలరు.
సం/- కమిషనర్, పురపాలక సంఘము, హుజూరాబాద్
DIPR.No.1547-PP/CL/Advt/1/2025-26, తేది: 08.05.2025

తెలంగాణ ప్రభుత్వం
మెట్‌పల్లి మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం, జగిత్యాల జిల్లా
కొటేషన్ ప్రకటన
కొటేషన్ ప్రకటన నం. 01/MCM/E1/2025-26 తేది: 09.05.2025
విషయం: మెట్‌పల్లి మునిసిపల్ కౌన్సిల్-ఇంజనీరింగ్ సెక్షన్-మెట్‌పల్లి మునిసిపాలిటీలో క్రింద పేర్కొన్న ఐటమ్‌లకు ధరల వెల కోరటానికి సీల్ కొటేషన్‌ల ఆహ్వానం-కొటేషన్‌ల యొక్క దాఖలు-అభ్యర్థన-గురించి
గౌరవనీయులకు, మెట్‌పల్లి మునిసిపాలిటీలో ఈ క్రింద పేర్కొనబడిన ఐటమ్‌లకు మీ రేట్స్ ఆఫర్ కొరకు, అధీకృత డీలర్‌లు/పేరొందిన ఉత్పత్తిదారులు/ఏజెన్సీలు/సివిల్ కాంట్రాక్టర్లను ఇందుమూలముగా కోరడమైనది. ... CPVC, GI, MS, HDPE, DI పైప్ సామగ్రి కొనుగోలు మరియు వాటి ఫిట్టింగ్‌లు, 6 1/2 అంగుళాలు మరియు 4 1/2 అంగుళాల బోర్‌వెల్ కొరకు డ్రిల్లింగ్ ఛార్జీలు, ... LED డ్రైవర్‌లు, PCB చిప్‌లు వగైరా వీధి దీపాల సామగ్రి కొనుగోలు, 1 HP నుంచి 2 HP సింగిల్ ఫేజ్ సబ్ మెర్సిబుల్ మోటార్ పంప్ సెట్స్ యొక్క మరమ్మతు మరియు రివైండింగ్ మరియు 3 HP నుంచి 40 HP త్రీ ఫేజ్ సబ్ మెర్సిబుల్ మోటార్ పంప్ సెట్స్ యొక్క మరమ్మతు, రివైండింగ్, 30 HP మోనో బ్లాక్ త్రీ ఫేజ్ యొక్క మరమ్మతు, రివైండింగ్, 30 HP, 40 HP త్రీ ఫేజ్ ISI సబ్ మెర్సిబుల్ మోటార్ పంప్ సెట్స్ యొక్క సరఫరా, రవాణా మరియు స్థాపన, 30 HP మోనో బ్లాక్ త్రీ ఫేజ్ ISI సబ్ మెర్సిబుల్ మోటార్ పంప్ సెట్స్ యొక్క సరఫరా, రవాణా మరియు స్థాపన మరియు బహిరంగ జిమ్ పరికరాల సరఫరా, అందచేత మరియు ఫిక్సింగ్, బాలల క్రీడా సామగ్రి యొక్క సరఫరా, అందచేత మరియు ఫిక్సింగ్, RCC ప్రీ క్యాస్ట్ కాంక్రీట్ బెంచీల తయారీ, సరఫరా, మరియు అందచేయడం, ... GPS యొక్క వార్షిక చందా, ... మెట్‌పల్లి మునిసిపాలిటీలో. పైన పేర్కొనబడిన ఐటమ్‌ల ప్రత్యేక వివరణలు ఈ కార్యాలయం యొక్క నోటీస్ బోర్డుపై చూడవచ్చును. మరియు తదుపరి వివరాలకు జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి మునిసిపాలిటీ సంబంధిత మునిసిపల్ ఇంజనీర్ వారిని సంప్రదించవచ్చు, కాంటాక్ట్ 9121380600, కమిషనర్, మెట్‌పల్లి మునిసిపాలిటీ, జిల్లా: జగిత్యాల: 9866577636. దిగువ సంతకందారులకు సీల్ కొటేషన్‌లు చివరి తేది: 13.05.2025న లేదా ముందు సా.4.00 గం. దాఖలు చేయవలెను. వాటిని అదే రోజున సా.4.10 గం.కు తెరువబడును.
సం/- కమిషనర్, మెట్‌పల్లి మునిసిపాలిటీ
DIPR.No.1566-PP/CL/Advt/1/2025-26, తేది: 08.05.2025

# శ్రీదేవిలా ఎవ్వరినీ ఊహించుకోలేం.. రాఘవేంద్రరావు

దర్శకేంద్రుడు కే. రాఘవేంద్ర రావు సృష్టించిన అద్భుతం జగదేక వీరుడు అతిలోక సుందర్రి. మే 9న ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేస్తున్నారు. ఈక్రమంలో దర్శకేంద్రులు మీడియాతో మాట్లాడుతూ పలు విషయాల్ని పంచుకున్నారు. ఈ క్రమంలో ఎప్పటి నుంచి వినిపిస్తున్న జగదేక వీరుడు అతిలోక సుందరి సీక్వెల్ గురించి కూడా మాట్లాడాడు. శ్రీదేవీ పాత్రల్లో ఎవ్వరినీ ఊహించుకోలేం.. ఆ దేవతా రూపం మళ్లీ అలా కనిపించడం కష్టం.. చాలా రిస్కీ ప్రాజెక్ట్ అవుతుందని అన్నాడు. మే 9న జగదేక వీరుడు రీ రిలీజ్ ప్రమోషన్స్‌లో దర్శకేంద్రుడు సీక్వెల్ గురించి ఏమన్నాడంటే? జగదేక వీరుడు అతిలోక సుందరి జగదేక వీరుడు అతిలోక సుందరి



దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు సృష్టించిన అద్భుతాలలో జగదేక వీరుడు అతిలోక సుందర్రి ఒకటి. ఈ మూవీలో చిరంజీవి, శ్రీదేవీ నటించిన తీరు, కనిపించిన తీరుకి జనాలు ఫిదా అయ్యారు. చిరంజీవి డ్యాన్సులు, నటన, ఇంద్రజగా దేవత రూపంలో కనిపించిన శ్రీదేవీపై కాసుల వర్షాన్ని కురిపించారు. తుపాను ప్రభావం లోనూ ఈ మూవీ కోట్లు కుమ్మరించి ఇండస్ట్రీ హిట్‌గా, క్లాసిక్ హిట్‌గా నిలిచింది. అయితే ఇన్నేళ్లకు మళ్లీ ఈ మూవీని 2డీ, 3డీ ఫార్మాట్‌లోకి మార్చి తీసుకు వస్తున్నారు. జగదేక వీరుడు అతిలోక సుందరి రీ రిలీజ్ కోసం చిరంజీవి, అశ్వనీదత్, రాఘవేంద్ర రావు ఇలా అంతా కూడా తమ తమ అభిప్రాయాల్ని పంచుకున్నారు. ప్రమోషనల్ ఇంటర్వ్యూలు కూడా చేశారు. ఇక ఈ మూవీ సీక్వెల్ గురించి ఇప్పుడు ఎక్కువగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సీక్వెల్‌ను రాఘవేంద్ర రావు పర్యవేక్షణలో రామ్ చరణ్, జాన్వీ కపూర్‌లతో నాగ్ అశ్విన్ తీయాలని చిరంజీవి కోరుకుంటున్నాడు. ఇక అశ్వనీదత్ కూడా అదే కోరుకుంటున్నాడట. రాజు పాత్రలో చిరంజీవి, ఇంద్రజగా శ్రీదేవీ కనిపించిన తీరుకు అంతా ఫిదాఅయ్యారు. ఒక్కోపాట ఒక్కో ఆణిముత్యంలా ఉంటుంది. ఇక చిరంజీవి, శ్రీదేవీ కలిసివేసిన స్టెప్పులు ఇప్పటికీ ఎవర్‌గ్రీన్‌గా ఉంటాయి. అయితే ఈ కాంబోని మ్యాచ్ చేయడం అంత ఈజీ అయితే కాదని అందరికీ తెలిసిందే.

# 'ఆర్య @21' వరల్డ్ బాక్సాఫీస్ రికార్డులు

అల్లు అర్జున్ హీరోగా, అనూ మెహతా హీరోయిన్‌గా తెరకెక్కిన చిత్రం ఆర్య. ఈమూవీ ద్వారా సుకుమార్ దర్శకునిగా పరిచయమయ్యారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై దిల్‌రాజు నిర్మించిన ఈ సినిమా 2004 మే 7న విడుదలైంది. ఈ చిత్రం విడుదలై నేటికి 21 ఏళ్లు అయ్యాయి. అల్లు అర్జున్ లైఫ్ ఛేంజింగ్ మూవీగా ఆర్య నిలిచింది. 2004 మే 7న ఆర్య మార్నింగ్ షో పడింది, ఇదేదో ఫీల్ మై లవ్ అంటున్నారు ఏంట్రా కొత్తగా? హీరో క్యారెక్టర్ ఇలా ఉంది ఏంటి? అంటూ డివైడ్ టాక్. వన్‌సైడ్ లవ్ కాన్సెప్ట్ కొత్త కావడంతో ప్రేక్షకులు వన్‌సైడ్ రిజల్ట్ ఇవ్వలేకపోయారు. అయితేఇదంతా మొదటి రెండు రోజుల సంగతే. ఆ తరువాత కట్‌చేస్తే 125 రోజులు ప్రదర్శితమై, టాలీవుడ్‌లో ట్రెండ్ సెట్ చేసింది. 2003 నవంబర్ 19న సినిమా లాంఛనంగా ప్రారంభమైన ఆర్యను 120రోజుల్లో పూర్తి చేశారు సుకుమార్. దేవిశ్రీ ప్రసాద్ ఫీల్ మై లవ్ అంటూ ప్రతి ప్రేమికుడు ఆ ప్రేమను ఫీలయ్యేలా చేయడమే కాదు, తకదిమితోం అంటూ చిందులు తొక్కించారు. అ అంటే అమలాపురం.. ఆ అంటే ఆహాపురం అంటూ అక్షరమాలకు కొత్త అర్థం చెప్పినా దేవికే చెల్లింది. ఇక అలా రూ.4 కోట్లతో నిర్మించి రిలీజ్ చేస్తే డివైడ్ టాక్‌తో మొదలై బ్లాక్ బస్టర్ అయ్యి, ఫుల్ రన్‌లో రూ.30 కోట్లు వసూలు చేసింది. ఇక మలయాళంలో డబ్ చేసి విడుదల చేస్తే, రూ.35 లక్షల వరకూ వసూలు చేసి అల్లు అర్జున్‌కు మల్లు అర్జున్ అనే పేరు కూడా సంపాదించి పెట్టింది. నిజానికి అల్లు అర్జున్ గంగోత్రి ద్వారా టాలీవుడ్‌కు పరిచయమయ్యాడు. అయితే తన తొలి సినిమాకు, రెండో సినిమాకు గుర్తు పట్టలేనంతగా అతడు మారిపోయాడు. అతనిలోని స్టైలిష్ స్టార్‌ను పరిచయం చేసిన సినిమా ఈ ఆర్య. గంగోత్రిలో అమాయకు డైన ఓ అబ్బాయి పాత్రలో కనిపించిన బన్నీ.. ఆర్యలో మాత్రం డిఫరెంట్ లుక్‌లో కనిపించడంతో పాటు తనలోని అసలైన



యాక్టింగ్, డ్యాన్సింగ్ స్కిల్స్‌ను బయటపెట్టాడు. యూత్‌లో స్టార్‌గా మారిపోవడానికి కారణం ఈ ఆర్య సినిమానే. ఈ సినిమాతో అల్లు అర్జున్ కెరియరే మారిపోయింది. తనలోని డ్యాన్స్, నటన, స్టైల్ ఇలా అన్నీ తెరపై చూపించాడు. దీంతో ఒక్కసారిగా ఆయనకు చాలామంది ఫ్యాన్స్ అయిపోయారు.



సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియా మూవీ శేఖర్ కమ్ముల కుబేర. అద్భుతమైన తారాగణంతో కుబేర భారతీయ సినిమాలో గేమ్‌ఛేంజర్‌గా నిలవబోతోంది. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా సినిమా నుంచి సరికొత్త పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.

# 'కుబేర' న్యూ పోస్టర్ రిలీజ్

ధనుష్ రష్మిక మందన చిరునవ్వులతో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ఇప్పటికే సినిమాలోని నాలుగు ప్రధానపాత్రలను పరిచయం చేసిన ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ అద్భుతమైన స్పందనతో అంచనాలను పెంచింది. ఇటీవల రిలీజ్ అయిన ఫస్ట్ సింగల్ పోయిరా మామ చార్ట్ బస్టర్ హిట్ అయింది. మ్యూజిక్ చార్ట్స్‌లో టాప్ ట్రెండింగ్‌లో ఉంది. పోయిరా మామ్మా సాంగ్‌తో కుబేర మీద ఉన్న హైప్ నెక్స్ట్ లెవెల్‌కి చేరుకుంది. మేకర్స్ త్వరలో ప్రమోషన్స్‌ను కిక్ స్టార్ట్ చేయబోతున్నారు. క్యారెక్టర్ బేస్డ్ నరేటివ్స్‌తో అదరగొట్టే శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని నెవర్ బిఫోర్‌గా తీర్చిదిద్దారు, ఇది ఈ సంవత్సరంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు.



మాళవిక నయా లుక్

డ్రింకర్ సాయి సినిమాలో నటనతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు టాలెంటెడ్ హీరో ధర్మ. అందరి ప్రశంసలతో పాటు పలు అవార్డ్స్ కూడా దక్కించుకున్నారు. ఇప్పుడీ యంగ్ హీరో క్రేజీ ప్రాజెక్ట్స్ లైనప్ చేసుకుంటున్నారు. నటుడిగా తనను ప్రేక్షకులకు మరింత దగ్గర చేసేలా ఆ మూవీస్ ఉండబోతున్నాయి. వీటికి సంబంధించిన అనౌన్స్ మెంట్ త్వరలో చేయబోతున్నారు హీరో ధర్మ.

# క్రేజీ ప్రాజెక్ట్స్ లైనప్ చేసుకుంటున్న హీరో ధర్మ



గతేడాది థియేటర్స్‌లోకి వచ్చిన డ్రింకర్ సాయి సినిమాయూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకుని మంచి విజయాన్నిసాధించింది. ఈ సినిమాలో హీరో ధర్మ తనడ్యాన్సులు, ఫైట్స్, యాక్టింగ్‌తో అందరినీ మెప్పించాడు. సాయి పాత్రలో ధర్మ చేసిన పర్ఫార్మెన్స్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. టీజింగ్, ఫన్, ఎమోషనల్ సీన్స్‌లో మెచ్యూర్డ్ యాక్టింగ్ చేశాడు ధర్మ. తన నెక్ట్స్ మూవీస్‌ను మరింత పర్ఫెక్ట్‌గా ప్లాన్ చేస్తున్నాడీ యంగ్ హీరో. ఈ క్రమంలో ఇన్నోవేటివ్ స్క్రిప్ట్స్‌లో నటించేందుకు, యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్స్‌తో పనిచేసేందుకు ధర్మ ఆసక్తిగా ఉన్నారు.

# 'వృశ్చికం' మూవీ షురూ

మంగపుత్ర, యశ్విక జంటగా నటిస్తున్న సినిమా "వృశ్చికం". ఈ చిత్రాన్ని శ్రీ ఆద్య నిర్మాణం బ్యానర్‌పై శివరామ్ నిర్మిస్తున్నారు. మంగపుత్ర దర్శకత్వం వహిస్తున్నారు. హైదరాబాద్ ఫిలింనగర్ దైవసన్నిధానంలో పూజా కార్యక్రమాలతో "వృశ్చికం" సినిమా ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ పాల్గొని గౌరవ దర్శకత్వం వహించారు. నటులు కోసూరి సుబ్రహ్మణ్యం కెమెరా స్విచ్ఛాన్ చేయగా, సుప్రీంకోర్టు అడ్వకేట్ హబీబ్ సుల్తానా క్లాప్ ఇచ్చారు. హీరో, దర్శకుడు మంగపుత్ర మాట్లాడుతూ, నేను 15 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నాను. నటుడిగా పవన్ కల్యాణ్ జల్సా, గబ్బర్ సింగ్, సర్దార్ గబ్బర్ సింగ్ మూవీస్‌తో పాటు బాహుబలి 1, 2 చిత్రాల్లో నటించాను. రాజమౌళిని చూసి ఆయన దర్శకత్వానికి ఏకలవ్య శిష్యుడిగా మారాను. వృశ్చికం మూవీతో హీరోగా నటిస్తూ దర్శకుడిగా మారుతున్నాను. ఈ సినిమా సస్పెన్స్ థ్రిల్లర్ హారర్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకుంటుంది. 3 షెడ్యూల్స్‌లో 45 రోజుల్లో సినిమాను పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నా. రామచంద్రాపురం, భద్రాచలం, హైదరాబాద్‌లో షెడ్యూల్స్ చేస్తాం. ఈ సినిమాను మంచి ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అడ్వాన్స్డ్ టెక్నాలజీతో మీ ముందుకు తీసుకొస్తాం. మాచిన్న చిత్రానికి మీ అందరి సపోర్ట్ కావాలని కోరుకుంటున్నాం. అన్నారు. హీరోయిన్ యశ్విక మాట్లాడుతూ, వృశ్చికం సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రంలో నా క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. మా మూవీ ఓపెనింగ్‌కు వచ్చి బ్లెస్ చేసిన పెద్దలు పరుచూరిగోపాలకృష్ణకి ఇతర గెస్ట్‌లకు థ్యాంక్స్ అన్నారు. నటుడు కోసూరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, వృశ్చికం సినిమాలో నేను ఒక ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నాను. ఈ సినిమా ప్రారంభోత్సవానికి కెమెరా స్విచ్ఛాన్ చేయడం సంతోషంగా ఉంది. చిన్న చిత్రానికి మీ అందరి సపోర్ట్ కావాలి. మీడియామిత్రులు మా వృశ్చికం మూవీని ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నా అన్నారు.



సంగీత దర్శకుడు ప్రమోద్ మాట్లాడుతూ, వృశ్చికం సినిమాకు మ్యూజిక్ చేసే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. ఈ చిత్రంలో మూడు పాటలు ఉంటాయి. సాంగ్స్ తక్కువే అయినా బీజీఎంకు మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది. మంచి పాటలు, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నా. కొత్త తరహా కంటెంట్‌తో వృశ్చికం సినిమా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది అన్నారు. యాక్ట్రెస్ క్రాంతి బలివాడ మాట్లాడుతూ, వృశ్చికం సినిమా టైటిల్ చూస్తేనే ఎంతో ఆసక్తికరంగా అనిపిస్తోంది. నేను నటిగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా చాలా సినిమాలు చేశాను. ఈ టీమ్‌లోని వారితో కూడా పని చేశాను. మళ్లీ మేమంతా కలిసి ఈ సినిమాకు వర్క్ చేయడం హ్యాపీగా ఉంది అన్నారు.

# 'త్రీ రోజెస్' రాశీ సింగ్ గ్లింప్స్ రిలీజ్

ఈషా రెబ్బా, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ త్రీ రోజెస్. ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్‌కు ఇప్పుడు సీజన్ 2 రాబోతోంది. ఈ సిరీస్‌ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్‌గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి హీరోయిన్ రాశీ సింగ్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్‌లో రాశీ సింగ్ క్యారెక్టర్‌ను ట్రెడిషనల్‌గా పరిచయం చేస్తూ, మోడరన్‌గా టర్న్ అయిన ట్విస్ట్ చూపించారు. ఆమె ఎందుకు ట్రెడిషనల్ నుంచి మోడరన్‌గా మారింది అనేది గ్లింప్స్‌లో ఆసక్తి కలిగిస్తోంది. త్రీ రోజెస్ సీజన్ 2 లో ఒక రోజ్‌గా రాశీ సింగ్ క్యారెక్టర్ ఆకట్టుకోనుంది. ఇప్పటికే త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి రిలీజ్ చేసిన హీరోయిన్ ఈషా రెబ్బా, కుషితకల్లపు గ్లింప్స్‌లకు మంచి రెస్పాన్స్ వస్తోంది. త్వరలోనే ఈ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది.



5వ శతాబ్దం నుండి 12వ శతాబ్దం వరకు నలందా విశ్వవిద్యాలయం బ్యాక్‌గ్రౌండ్‌లో భారతదేశంలో జరిగిన కొన్ని చరిత్రలో రాని నిజజీవితాల కథనాలతో ఇంగ్లీష్, తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో వస్తున్న చిత్రం గేమ్ ఆఫ్ చేంజ్. జాతీయ, అంతర్జాతీయ నటి నటులతో సిద్ధార్థ్ రాజశేఖర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో మలయాళ దర్శకుడు సిధిన్ దర్శకత్వంలో సిద్ధార్థ్ రాజశేఖర్, మీనా చాబ్రియా నిర్మించిన అంతర్జాతీయ చిత్రం గేమ్ ఆఫ్ చేంజ్. ఈ చిత్రం ట్రైలర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇక సినిమా మే 14న అన్ని భాషల్లో చాలా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ సందర్భంగా దర్శకుడు సిధిన్ మాట్లాడుతూ, ఇక్కడ సాధారణ క్షణాలు అసాధారణమైన జీవన మలుపులుగా మారతాయి. గేమ్ ఆఫ్ చేంజ్ అనే సినిమా ఒక శక్తివంతమైన జీవన విధానాన్ని తీర్చిదిద్దే అస్త్రం వంటిది. సాధారణమైన క్షణాలు అసాధారణమైన మార్పులను రేకెత్తించిన పలు వ్యక్తుల ఆకర్షణీయమైన వ్యక్తిగత నిజ జీవిత కథనాలను మిళితం చేసి రూపొందించిన చిత్రమిది. భారతదేశ చరిత్రలో కుమార గుప్తుడు శా.శ 427లో నిర్మించిన నలందా విశ్వవిద్యాలయం బ్యాక్‌గ్రౌండ్‌లో జరిగిన కొన్ని నిజ జీవితాల కథనాలతో ఈ చిత్రం వుంటుంది అన్నారు. నిర్మాత సిద్ధార్థ్ రాజశేఖర్ మాట్లాడుతూ, 2018లో ఇంటర్నెట్ లెఫ్ స్టైల్‌హబ్ ప్రారంభించి, ఇప్పటివరకు 30 వేల మందికి డిజిటల్ కోచింగ్ ఇచ్చాను. నేను ఇంగ్లీష్‌లో రాసిన యు కెన్ కోచ్ అనే పుస్తకం ప్రపంచవ్యాప్తంగా అమ్మకాలు జరిగాయి.

# 14న 'గేమ్ ఆఫ్ ఛేంజ్'



ప్రస్తుతం సినిమారంగంపై వున్న మక్కువతో ఈరోజు నిర్మాతగా, నటుడిగా గేమ్ ఆఫ్ చేంజ్ చిత్రంతో మీ ముందుకు వచ్చాను అన్నారు. మరో నిర్మాత మీనా చాబ్రియా మాట్లాడుతూ, ఇండియాలో ఇప్పటివరకు ఎవరూ చేయని సాహసం చేసాం. ఇటీవల సెన్సేషన్ క్రియేట్ చేసిన చావా సినిమా కథ గురించి మన భారతీయులకు, పైగా శంభాజీ మహారాజ్ గురించి మరాటి వారికీ కూడా తెలియని కథ అది. అలాంటి కథను ప్రజల ముందుకు తీసుకు వచ్చారు. సినిమా చూసిన ప్రతీ భారతీయుడికీ రోమాలు నిక్కబొడుచుకుంటాయి. వయోబేధం లేకుండా చిన్నారుల నుండి వృద్ధుల వరకు దేశభక్తి ఉప్పొంగింది. అదే విధంగా మా గేమ్ ఆఫ్ చేంజ్ చిత్ర కథ కూడా ఇప్పటివరకు ఇండియన్ స్క్రీన్‌పై రాలేదు. మే 14న ప్రపంచ వ్యాప్తంగా ఇంగ్లీష్, తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నాం అన్నారు. నటినటులు: బ్లెర్ సింగర్, సిద్ధార్థ్ రాజశేఖర్, సురేంద్రన్ జయ శేఖర్, దినాజ్ వేర్వాట్వాల, ఆదిత్య, సోనియాశర్మ, గీతా మిక్కిలినేని,హరీష్, ప్రియాదావే, కుషాల్ కులకర్ణి, దేవినా రావు, విశాల్ సైని, డాక్టర్ ప్రభాకర్‌రాజు, వినీతసిద్ధార్థ్ తదితరులు. దర్శకత్వం: సిధిన్, నిర్మాతలు: సిద్ధార్థ్ రాజశేఖర్, మీనా చాబ్రియా.

# మోడలింగ్‌తో కావ్య థాపర్ కెరీర్ స్టార్ట్!

కావ్య థాపర్.. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన ఈ చిన్నది. కావ్య ప్రధానంగా తెలుగు, తమిళం, హిందీ చిత్రాల్లో నటిస్తుంది. 2013లో తత్కాల్ అనే హిందీ లఘు చిత్రంతో తన కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత పతంజలి, మేక్‌మైట్రిప్, కోహినూర్ వంటి పలు ప్రకటనల్లో నటించింది. 2018లో ఈ మాయ పేరేమిటో చిత్రంతో తెలుగు సినిమా రంగంలో అడుగుపెట్టింది, ఇది ఆమె తొలి తెలుగు చిత్రం. ఆతర్వాత 2019లో మార్కెట్ రాజా ఎంబిబిఎస్ అనే తమిళ చిత్రంతో తమిళ సినిమా రంగంలోకి ప్రవేశించింది. వీటితోపాటు 2022లో మిడిల్ క్లాస్ లవ్ చిత్రంతో హిందీ సినిమాల్లో అడుగుపెట్టింది. ఏక్ మినీ కథ (2021), పిచ్చైక్కారన్ 2 (2023), ఈగల్ (2024), విశ్వం (2024) సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఈగల్ ఆమె అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇటీవల రామ్ పోతినేని హీరోగా నటించిన డబుల్ ఇస్మార్ట్ సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా కావ్య థాపర్‌కు సక్సెస్ అందించలేదు. అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ ఈ చిన్నదానికి సాలిడ్ హిట్ మాత్రం దక్కడం లేదు. డబుల్ ఇస్మార్ట్ సినిమా తర్వాత కావ్యకు అనుకున్నంతగా ఆఫర్స్ రావడం లేదు. ఈ సినిమా కూడా కావ్య థాపర్‌కు సక్సెస్ అందించలేదు. అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ ఈ చిన్నదానికి సాలిడ్ హిట్ మాత్రం దక్కడం లేదు. డబుల్ ఇస్మార్ట్ సినిమా తర్వాత కావ్యకు అనుకున్నంతగా ఆఫర్స్ రావడం లేదు. దాంతో ఈ చిన్నది సోషల్ మీడియాలో ఫుల్ బిజీగా ఉంది. ఈ బ్యూటీ రెగ్యులర్‌గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం విదేశాల్లో విహరిస్తోంది ఈ చిన్నది. అక్కడి నుంచి కొన్ని ఫోటోలు షేర్ చేసింది ఈ భామ.



# ఇంటి అలంకరణలో ఫ్లవర్‌వాజు



ఇంటి అలంకరణలో భాగంగా అక్కడక్కడా ఫ్లవర్‌వాజ్‌లు అవర్చడం మామూలే. కొంతమంది వీటిలో కృత్రిమ పూలకు బదులు అసలైన పూలనే ఉంచుతుంటారు. కానీ, వీటి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అవి తక్కువ సమయంలోనే వాడిపోతాయి. అలా జరగకుండ ఆ ఫ్లవర్‌వాజుల్లో అమర్చిన పూలు రోజంతా తాజాగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

రోజుపూలు కొనడానికి వెళ్లినప్పుడు పూల రెక్కలన్నీ ఒక్కచోట కలిసే కాడ భాగాన్ని పరిశీలించండి. దాన్ని నొక్కినప్పుడు అది మరీ మెత్తగా అనిపిస్తే ఆ పూలు పాతవని అర్థం. అలాకాకుండా కాస్త మెత్తగా, కాస్త గట్టిగా అనిపిస్తే అవి తాజా పూలని అర్థం. అలాంటి వాటిని ఎంచుకుంటే రెండు రోజుల పాటు తాజాగా ఉంటాయి.

అలాగే ఎక్కువ రకాల పువ్వులు తీసుకున్నప్పుడు వేటికవి విడివిడిగా ప్యాక్ చేయించుకోవాలి. అలా చేస్తే ఇంటికి చేరుకున్న తర్వాత వాటిని సులువుగా విడదీసుకోవచ్చు. పువ్వులు కూడా నలిగిపోకుండా ఉంటాయి. ఫ్లవర్ వాజు నీళ్లలో ఉంచే పువ్వులకు కాండం ఎంతవరకు నీటిలో మునుగుతుందో చూసుకుని దాని కింద ఉండే ఆకులు తీసేయాలి. ఇలా చేయడం వల్ల నీళ్ల శుభ్రంగా ఉంటాయి. అలాగే పువ్వులూ ఎక్కువ సమయం తాజాగా ఉంటాయి.

మీరు తీసుకువచ్చిన పువ్వుల కాండాలు కూడా సరిచూసుకోవాలి. అవి విరిగి ఉన్నా.. లేక చివర్లు ఎండిపోయినట్టు ఉన్నా.. వాటిని కట్ చేయాలి. కత్తిరించిన తర్వాత వాటిని ఫ్లవర్‌వాజ్‌లో పెట్టేంత వరకూ నీటిలో ఉంచాలి. ఫ్లవర్‌వాజ్‌లు కూడా శుభ్రంగా ఉంటేనే పూలు ఎక్కువ సమయం తాజాగా ఉంటాయి. అందుకే సబ్బు, వేడినీళ్లను ఉపయోగించి ఫ్లవర్‌వాజ్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.

వాడిపోయిన పేరేకల్ని తొలగించాలి. ఫ్లవర్‌వాజ్‌లో ఉండే నీళ్ల ఏ మాత్రం జిగురుగా అనిపించినా వెంటనే మార్చేయాలి.

నేరుగా ఎండ పడే చోట అధిక ఉష్ణోగ్రత ఉండే చోట ఫ్లవర్‌వాజులు ఉంచినా అందులో అమర్చిన పూలు త్వరగా వాడిపోతాయి. కాబట్టి చల్లటి ప్రదేశాల్లోనే ఫ్లవర్‌వాజులు ఏర్పాటు చేయాలి. ◻

# ధైర్యసాహసాల సివంగులు


'ఆపరేషన్ సిందూర్'.. సైనిక చర్య మాత్రమే కాదు. త్రివిధ దళాల్లో మమిళా శక్తిని చాటిచెప్పే చరిత్రాత్మక ఘట్టం కూడా. ఈ అవకాశం ఎవరో ఇచ్చిందో.. అనుకోకుండా వచ్చిందో కాదు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కల్నల్ సోఫియా ఖురేషీల ధైర్యసాహసాలకు కట్టిన పట్టం. దేశ రక్షణలో లింగ భేదాన్ని చెరిపేసి.. అత్యవసర వేళల్లో ఆదిపరాశక్తులుగా మారి ఉగ్రవాదుల్ని మట్టుపెట్టారు ఈ అధికారిణులు.

ఇండో-పాకిస్థాన్ యుద్ధాలు (1947, 1965), బంగ్లాదేశ్ విమోచన, కార్గిల్, 2016 సర్జికల్ స్ట్రైక్, బాలాకోట్ వైమానికదాడి.. ఇలా ఇప్పటివరకూ మనకూ పాకిస్థాన్‌కూ మధ్య ఎన్నో దాడులు, ఎదురుదాడులు జరిగాయి. ఏ యుద్ధం చూసినా.. మహిళలు ప్రాథమిక, సంస్థాగత పాత్రలకే పరిమితం అయ్యారు. కానీ ఇప్పుడు జరిగిన ఆపరేషన్ సిందూర్‌ని ముందుండి నడిపించారు **కల్నల్ సోఫియా, కమాండర్ వ్యోమిక**. అంతేకాదు, మిలిటరీ ఆపరేషన్‌లో జరిగిన విషయాల్ని మీడియా ముందూ వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడిలో భర్తల్ని కోల్పోయిన మహిలల కన్నీటిని తుడుస్తూ మహిళా మేజర్ల ప్రాతినిధ్యంలో ఈ యుద్ధం జరిగింది.

### న్యాయం కోసమే ఈ యుద్ధం..



'పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన 26 మంది కుటుంబాలకు న్యాయం చేయాలనే ఈ యుద్ధం. పాకిస్థాన్ ఎలాంటి అవాంఛనీయ చర్యలకు పాల్పడినా ఉరుకోం. అన్నింటికీ సిద్ధంగా, సమర్థంగానే ఉన్నాం' అని మీడియా ముందు భారతదేశ శక్తిసామర్థ్యాల గురించి ధైర్యంగా చెప్పారు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్. ఈమెకు చిన్నప్పట్నుంచీ విమానం అంటే ఇష్టం. ఆ ఇష్టంతోనే వైమానిక దళంలో చేరాలనుకున్నారు. తన కుటుంబం నుంచి సాయుధ దళాల్లో చేరిన మొదటి వ్యక్తి వ్యోమిక. ఇంజినీరింగ్ చదువుకున్నారు. ఎన్‌సిసి శిక్షణ అనంతరం 2019లో భారత వైమానిక దళంలో హెలికాప్టర్ పైలట్‌గా నియమితులయ్యారు. అత్యంత ప్రతికూల భూభాగాల్లో చేతక్, చీతా వంటి హెలికాప్టర్లు నడిపిన మహిళగా గుర్తింపు పొందారు. 2500 గంటలకు పైగా యుద్ధ విమానాల్ని నడిపిన అనుభవం ఉందీమెకు. అరుణాచల్ ప్రదేశ్ లాంటి కఠినమైన వాతావరణం, ఎత్తైన ప్రదేశాల్లో విమానాలను నావిగేట్ చేస్తూ.. కీలకమైన రెస్క్యూ మిషన్లకు నాయకత్వం వహించారు. హిమాచల్ ప్రదేశ్‌లో 21,650 అడుగుల ఎత్తు ఉన్న మణిరంగ్ పర్వతంపై 2021 జరిగిన మహిళల యాత్రలో ఈమె పాల్గొన్నారు. ఇవన్నీ ఆమె ధైర్యసాహసాలకు ప్రతీకే. ఈ నేర్పే ఆమెను ఆపరేషన్ సిందూర్‌కు నాయకత్వం వహించేలా చేసింది.



### పాక్ పౌరులు మా టార్గెట్ కాదు...

' పాకిస్థాన్, పిఓకెలో.. లష్కరే శిక్షణా కేంద్రం, జైషే ఆయుధగారం, హిజ్బుల్, బంకర్లు, మసూద్ ఇల్లు.. ఇలా 9 ఉగ్రవాద స్థావరాలపై నిఘా పెట్టి దాడి చేశాం. పహల్గాం దాడికి సమాధానం ఇది. పాక్ పౌరులకు ప్రాణహాని తలపెట్టడం మా లక్ష్యం కాదంటూ మిలిటరీ ఆపరేషన్ వీడియోల్ని మీడియాకు చూపించిన కల్నల్ సోఫియా ఖురేషిది గుజరాత్. 1990ల్లో సైన్యంలో చేరారు. ఆర్మీ సిగ్నల్ కార్ప్స్‌కు చెందిన ఆఫీసర్ ఈమె. బయోకెమిస్ట్రీలో పిజి చేశారు. ఐక్యరాజ్యసమితి పీస్ మిషన్‌లో భాగంగా 2006లో కాంగోలో విదులు నిర్వర్తించారు. ఆమెలోని నాయకత్వ లక్షణాలు, కీలక సమయాల్లో ప్రదర్శించే ఓర్పు, నేర్పుల వల్లే సోఫియా ఎంపిక జరిగింది. ఆమె ఓ పీస్ కీపర్ అంటూ అప్పట్లో జనరల్ బిపిన్ రావత్ ఈమెను ప్రశంసించారు. అంతేకాదు, 2016 పుణెలో 'ఎక్సర్‌సైజ్ 18' పేరిట జరిగిన మల్టీ నేషనల్ మిలిటరీ ఎక్సర్‌సైజ్‌లో భారత్ తరపున నాయకత్వ బాధ్యతలు చేపట్టారీమె. దీనిలో 18 దేశాలు పాల్గొంటే భారత బృందానికి మాత్రమే మహిళా నాయకురాలు ఉన్నది. వ్యూహాత్మక ఆలోచనలు, ప్రణాళికా రచనలో ఈమె దిట్ట. ఇవే కల్నల్ సోఫియాకు ఈ అవకాశం తెచ్చిపెట్టాయి. ఎన్నడూ లేనివిధంగా తొలిసారి దేశచరిత్రలో యుద్ధానికి ప్రాతినిధ్యం వహించిన ఈ మేజర్ల ధైర్యసాహసాలు రాబోయే తరానికి స్ఫూర్తిదాయకం. ◻

# కంద దోశ



మినప్పిండి, బియ్యపిండి దోశలు సాధారణం. ఎప్పుడూ అదే అంటే విసుగొస్తుందని రవ్వ దోశ, టొమాటో దోశ. అంటూ చాలా రకాలు చేయడం తెలిసిందే. అంతకంటే ఇంకొంచెం ప్రత్యేకంగా ఉండాలని. కంద దోశ వేసుకొంటారు కొందరు. ఈ దుంపలో దురద గుణాలుంటాయిగా అనుకుంటున్నారు. మరేం ఫరవాలేదు. కొంచెం మందంగా ఉండే ఈ దుంపను చక్కగా పీల్ చేసి ఉప్పునీళ్లలో నానబెట్టాలి. కొంచెం సేపు గనుక అలా ఉంచామంటే. ఇక ఏ ఇబ్బందీ ఉండదు.

ఇంతకీ దీంతో దోశ ఎలా చేయాలంటే.. దుంపను నీళ్లలోంచి తీసి ఇంకోసారి కడిగి, ముక్కలుగా తరగాలి. మూడు గంటలు నానబెట్టిన పెసరపప్పులో నీళ్ల వంపేసి.. మిక్సీ జార్‌లో వేయాలి. దానికి కంద ముక్కలు అంగుళం సైజు అల్లం ముక్క ఉప్పు, పచ్చిమిర్చి ముక్కలు కొన్ని నీళ్ల జోడించి గ్రైండ్ చేస్తే పిండి సిద్ధమైపోతుంది. ఈ మిశ్రమానికి కాస్త బియ్యప్పిండి జోడిస్తే దోశలు మరింత క్రిస్పీగా వస్తాయి. పల్లీ చట్నీతో హ్యాపీగా తరుగు వేసి..దిబ్బరొట్టె కూడా చేసుకోవచ్చు. ఈ వెరైటీ దోశ మీకూ నచ్చుతుంది. ఒకసారి ప్రయత్నించి చూడండి. ◻



# మొటిమలను తగ్గించే కలబంద !



చర్మానికి చల్లదనాన్ని అందించడమే కాదు. మోముపై ఏర్పడిన మొటిమలు, మచ్చల్ని తగ్గించడంలోనూ కలబందను మించిన ఔషధం మరొకటి లేదని చెప్పడంలో సందేహం లేదు అందుకే దీన్ని వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఈ క్రమంలో కలబందతో పాటు ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలంటే... మూడు టేబుల్‌స్పూన్ల కలబంద గుజ్జుకు రెండు టేబుల్‌స్పూన్ల పసుపు, రెండు టేబుల్ స్పూన్ల రోజ్‌వాటర్ కలిపి మిక్సీ పట్టుకోవాలి. ఇందులో టేబుల్‌స్పూన్ శెనగ పిండి వేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే ఇందులో మరికొంత రోజ్‌వాటర్ లేదంటే శనగపిండి వేసుకొని పేస్ట్‌లాగా చేసుకోవలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని 20 నిమిషాల పాటు ఉంచి ఆపై గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల మొటిమల సమస్యను ఇట్టే తగ్గించు కోవచ్చుంటున్నారు నిపుణులు. ◻

# ఈ కాలంలో దుమ్ము బాధా?

దుమ్ము చేరడం సహజం. రోజూ శుభ్రం చేసినప్పటికీ ఆయా వస్తువులపై, ఇంటి మూలల్లో కంటికి కనిపించని దుమ్ము కణాలు ఉండిపోతాయి. అలాగని ప్రతి వస్తువునూ తుడిచే సమయం, ఓపిక రోజూ ఉండకపోవచ్చు. అందుకే కొన్ని చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే ఈ కాలంలో ఇంట్లో దుమ్ము బెడదను తగ్గించుకోవచ్చుంటున్నారు నిపుణులు అవేంటో తెలుసుకుందాం..

ఇంటిని శుభ్రం చేయడానికి చాలామంది చీపురును వాడుతుంటారు. అయితే దీనివల్ల మన కంటికి కనిపించని దుమ్ము కణాలు నేల పైనే ఉండిపోతాయి. అదే వ్యాక్యూమ్ క్లీనర్‌ని ఉపయోగిస్తే ఇంటి మాలమూలల నుంచి దుమ్మును తొలగించవచ్చు. రోజూ పొడి వ్యాక్యూమ్ క్లీనర్స్‌తో శుభ్రం చేస్తూనే.. వారానికోసారి లేదా రెండుసార్లు వ్యాక్యూమ్ క్లీనర్‌తో క్లీన్ చేస్తే ఫలితం ఉంటుంది. .

చెప్పులు, షూస్.. వంటివి బయటి నుంచి ఎక్కువ దుమ్మును మోసుకొస్తాయి. కాబట్టి వాటిని ఇంట్లో దాకా తీసుకురాకుండా.. బయటే వదిలేయాలి. అలాగే ముఖద్వారం లోపలే కాకుండా.. బయట కూడా ఒక మృదువైన ఫ్యాబ్రిక్‌తో తయారుచేసిన డోర్‌మ్యాట్ వేస్తే.. మన పాదాలపై ఉన్న కంటికి కనిపించని దుమ్మును అది ఆకర్షిస్తుంది. తద్వారా ఇంట్లోకి దుమ్ము చేరకుండా జాగ్రత్తపడచ్చు.

✦ కొంతమందికి ఇంట్లో కూడా చెప్పులు వేసుకునే అలవాటుంటుంది. అయితే వాటిని బయటికి తీసుకెళ్లకుండా ఇంట్లోనే వాడుకోవాలి. అలాగే ఎప్పటికప్పుడు వాటిని శుభ్రం చేసుకోవడమూ ముఖ్యమే.

✦ ఈ కాలంలో సన్నటి దుమ్ము రేణువులు బెడ్‌షీట్స్, సోఫా కవర్స్, కర్టెన్లపై చేరుతుంటాయి. అందుకే వాటిని కాస్త గట్టిగా దులిపితే దుమ్ము లేవడం గమనిస్తుంటాం. అందుకే వీటిని వారానికోసారి మార్చి శుభ్రం చేయడం మంచిది.

✦ బయటి నుంచి వచ్చే దుమ్ము వల్ల కిటికీ గ్రిల్స్/బ్లైండ్స్ త్వరగా మురికిగా మారతాయి. ఇలాంటప్పుడు డిజర్జెంట్ నీళ్ల లేదా నీళ్లలో ముంచి పిండిన సాక్స్‌తో వాటిని శుభ్రం చేస్తే.. ఇంట్లో దుమ్ము బెడద ఉండదు. ఇల్లు కూడా నీట్‌గా కనిపిస్తుంది. సాక్స్‌కు ప్రత్యామ్నాయంగా విభిన్న లేయర్లతో కూడాన బ్లైండ్ క్లీనర్స్ కూడా ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి.

✦ డోర్‌మ్యాట్స్, కార్పెట్స్‌లో కంటికి కనిపించని దుమ్ము ఎక్కువగా చేరుతుంది. వాటిని వ్యాక్యూమ్ క్లీనర్‌తో తరచూ శుభ్రం చేస్తూనే.. వారం లేదా పదిహేను రోజులకోసారి మార్చి శుభ్రం చేయడం మంచిది.


✦ ఇంట్లో కొన్ని రకాల సామగ్రిపై పేరుకున్న దుమ్మును తొలగించాలంటే పెద్ద పనిలా అనిపిస్తుంటుంది. శరీరం బద్ధకిస్తుంది.



ఇలాంటప్పుడు 'లింట్ రోలర్' ఉపయోగిస్తే పని సులభంగా పూర్తి అవుతుంది. పేరుకు తగ్గట్లే రోలర్‌లా ఉండే దీంతో ఆయా వస్తువుల ఉపరితలంపై రోల్ చేస్తే చాలు. వాటిపై ఉన్న దుమ్మును కూడా ఇది ఆకర్షించుకొని వాటిని మెరిపిస్తుంది.

✦ ఇంట్లో షెల్ఫులు/అరల్లో ఎక్కువగా దుమ్ము చేరుతుంటుంది. పైగా ఆ దుమ్ము ఓ పట్టాన వదలదు కూడా! ఇలాంటప్పుడు మృదువుగా ఉండే క్లీనింగ్ డస్టర్‌ని ఉపయోగిస్తే పని సులువవుతుంది.

✦ పెంపుడు జంతువుల చర్మంపై ఉండే



వెంట్రుకల వల్ల కూడా ఇంట్లోకి దుమ్ము చేరుతుంది. అలా జరగకూడదంటే. వాటికి రోజూ స్నానం చేయించడం, అవి తిరిగే, పడుకునే ప్రదేశాల్ని నీట్‌గా ఉంచడం మంచిది. తద్వారా వాటి ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు.

✦ ఇష్టంతోనో లేదంటే గృహాలంకరణలో భాగంగానో.. ఈ మధ్య చాలామంది ఇంట్లో వివిధ రకాల ఇండోర్ మొక్కల్ని ఏర్పాటుచేసుకుంటున్నారు. అయితే వీటిలో కొన్ని దుమ్మును శోషిస్తాయంటున్నారు నిపుణులు. కలబంద, స్నేక్ ప్లాంట్, బోస్టన్ ఫెర్న్, పీస్ లిల్లీ, రబ్బర్ ప్లాంట్.. వంటివి అందులో కొన్ని! వీటిని ఇంట్లో ఏర్పాటు చేసుకుంటే ఇటు అలంకరణ వస్తువుగా అందాన్నిస్తుంది. అటు ఇంట్లో దుమ్ము లేకుండా ఉంటుంది. ◻

# ఒకటే పరికరం..ఎన్నో పనులు !



సాగి గిన్నెలో కంటే కాడగిన్నెలో చాయ్ పెడితే పట్టుకోవడానికి సౌకర్యంగా ఉంటుంది. ఇప్పుడు అంతకంటే సౌఖ్యమైన సాధనం వచ్చింది. అదే 'మల్టీకుక్ కెటిల్ విత్ స్టీమర్. ఒక పెద్ద కప్పులా కనిపించే ఈ 600 వాట్స్ పరికరంలో ఎన్ని సదుపాయాలు ఉన్నాయంటే. పాలు కావచ్చు. కాఫీ, టీ చేయొచ్చు. గుడ్లు, కూరగాయలు, చేమ దుంపలు లాంటివేమైనా ఉడికించవచ్చు. ఇంకా విశేషమేమంటే. ఇందులో ఇడ్లీలు, మోస్ కూడా చేసేయొచ్చు. వేగంగా ఉడుకుతాయి కనుక సమయం ఆదా అవుతుంది. ◻

# అమ్మాయిలు సన్నబడాలంటే ..

**బరువు పెరుగుతున్నామనుకుని తిండిమానేయడం, అసలు ఆరోగ్యాన్ని పట్టించు కోకుండా కనిపించిందల్లా తినడం రెండూ పొరపాటే. అమ్మాయిలు సాధారణంగా పని ఒత్తిడిలో చేసే పనులే ఇవి. నిజానికి సన్నబడాలంటే సమతులాహారం తీసుకోవాలి.**

సన్నబడాలనుకున్నప్పుడు అసలు కొవ్వుల అవసరమే ఉండదనుకోవడం, అవి లేని పదార్థాలను మాత్రమే తీసుకోవడం పొరబాటు. శరీర వ్యవస్థలు, హార్మోన్ల పనితీరు సరిగ్గా సాగిపోవాలంటే డైటరీ ఫ్యాట్‌ల అవసరం ఎక్కువే. లేదంటే నెలసరి ఇబ్బందులు తప్పకపోవచ్చు. పైగా ఆకలి అదుపు చేసుకోవలేక పోవచ్చు. మేలైన కొవ్వులు అందేలా గుడ్లు, పప్పుధాన్యాలు, అవి సెగింజలు, చేపలు వంటివి తీసుకోవడం అలవాటు చేసుకోవాలి.

మనం తీసుకునే ఆహారం ద్వారా అందే పిండిపదార్థాలు గ్లూకోజ్‌గా మారతాయి. ఇవి చక్కెరల్లా పని చేయడం వల్ల బరువూ పెరుగుతారు. ఆ పరిస్థితి ఎదురు కాకుండా ఉండా లంటే సంక్లిష్ట పిండి పదార్థాలున్న ఆహారాన్ని ఎంచుకోవాలి. బదులుగా సాధారణ బియ్యాన్ని తగ్గిస్తూనే, బ్రౌన్‌రైస్‌ని ఎంచుకోవాలి.



రాగులు, కొర్రలు, జొన్నలు వంటి చిరుధాన్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వాటివల్ల తగినంత పీచూ అంది జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆకు కూరలు, కాయగూరలను సమ ప్రాధాన్యంతో ఎప్పుడో ఒకసారి కాకుండా తీసుకునే ప్రతి భోజనంలో భాగం చేసుకోవాలి. కాయగూరల్లో ఉండే విటమిన్లు శరీరానికి మేలు చేయడమే కాదు. పీచునూ అందిస్తాయి. పొట్ట నిండేలా చేసి, ఆకలినీ తగ్గిస్తాయి. అందుకే కీరదోస, క్యారెట్, టొమాటో, ఉల్లిపాయ, బీట్‌రూట్, క్యాబేజీలతో పాటు ఆకుపచ్చని ఆకుకూరలు పాలకూర, మెంతి కూర, తోటకూర, కరివేపాకు వంటి వాటికి తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వాలి. ◻

# పుష్పక విమానం విశిష్టత

పుష్పక విమానం అంటే ఇంద్రాది దేవతలు ఆకాశంలో విహరించేది అని మన అందరికీ తెలుసు. అయితే ఈ పుష్పక విమానం గురించి దీని విశిష్టత గురించి తెలుసుకుందాం. ఈ పుష్పక విమానం మొదట్లో కుబేరుడు వద్ద ఉండేది. లంకలో మొదట్లో నివసించిన కుబేరుడిని చూసి ఓర్వలేక రాక్షస జాతి నిలయం లంకా నగరం అధినేత రావణాసురుడు లంక నుండి కుబేరుణ్ణి వెళ్లగొట్టాడు. అంతే గాకుండా అతని వద్ద వున్న పుష్పక విమానం సైతం బలవంతంగా తీసుకున్నాడు. అప్పుడు పుష్పక విమానం రావణుడికి శాపం పెట్టిందట. రావణా! విర్ర వీగకు ఈ వాహనం కుబేరుడుది అతని వద్ద బలవంతంగా తీసుకున్నావు నాలుగు అక్షరాల కుబేరుడు కరుణామయుడు అదే నాలుగు అక్షరాల శ్రీ రాముడి చేతిలో నీ చావు తప్పదు. జాగ్రత్త అని సాక్షాత్తు పుష్పక విమానం అయినా నా కాలి కింద నలిగి పోవాల్సిందే. అన్నాడు రావణుడు.. ఆలా కొద్దిరోజులకు రావణ సంహారంలో శ్రీరాముడు చేతిలో కుప్ప కూలి పోయాడు దుష్టుడైన రావణుడు. అనంతరం శ్రీ రామ పట్టాభిషేకం తదుపరి విభీషణుడు సహాయంతో తిరిగి పుష్పక విమానం కుబేరుడికే అప్పగించాడు శ్రీ రాముడు. ఈ పుష్పక విమానం దేవతలకే పరిమితం అయింది. ◻



ఆధ్యాత్మికం

# ఈ డ్రింక్‌తో వేసవి వేడిని తరిమేయండి !

**ఎండలు మండిపోతున్నాయ్ ! ఈ తరుణంలో వేడిని తరిమికొట్టి, శరీరానికి చలువనిచ్చే ఆహార పదార్థాలు, పానీయాలు తీసుకోవడం మామూలే. మరి, డ్రింక్స్ విషయానికొస్తే.. మజ్జిగ, కొబ్బరి నీళ్లు, చెరుకురసం.. వంటివి తీసుకుంటుంటాం. అయితే వీటితో పాటు ఇంట్లోనే సులభంగా తయారుచేసుకోగలిగే, తక్షణమే శరీరానికి చల్లదనాన్ని అందించే పుదీనా జల్ జీరా డ్రింక్'ని మీరెప్పుడైనా ట్రై చేశారా? మరింకెందుకాలస్యం.. దాన్నెలా తయారుచేయాలో తెలుసుకుందాం..**

**కావాల్సినవి :** పుదీనా ఆకులు-అర కప్పు, నిమ్మరసం-6 టేబుల్ స్పూన్లు, నల్ల ఉప్పు-2 టీ స్పూన్లు, నీళ్లు-8 కప్పులు, జీలకర్ర-2 టేబుల్ స్పూన్లు , కొత్తిమీర - అర కప్పు, అల్లం తురుము- 2 టేబుల్ స్పూన్లు, చక్కెర-4 టేబుల్ స్పూన్లు, చింత పండు గుజ్జు - 2 టేబుల్ స్పూన్లు , ఉప్పు- టీ స్పూన్, ఐసు ముక్కలు - సర్వింగ్స్‌కి సరిపడా

**తయారీ :** ముందుగా పుదీనా, కొత్తిమీర శుభ్రంగా కడిగి, సన్నగా తరుక్కోవాలి. వీటన్నింటినీ ఒక బౌల్‌లోకి తీసుకొని, అందులో చింతపండు గుజ్జు, వేయించిన జీలకర్ర, అల్లం తురుము వేసి బాగా కలుపుకోవాలి. వీటిని మిక్సీ జార్‌లోకి తీసుకొని, అందులో ఉప్పు, నల్ల ఉప్పు, చక్కెర, నిమ్మరసం, నాలుగు కప్పుల నీళ్ల పోసి పదార్థాలన్నీ బాగా బ్లెండ్ అయ్యేలా.. జ్యూస్ లాగా మిక్సీ పట్టుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమానినన ఒక బౌల్‌లో వడకట్టుకొని మిగిలిన పిప్పిని పడేయాలి. ఈ రసంలో మిగతా నాలుగు కప్పుల నీళ్ల కూడా పోసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని గాజు గ్లాసుల్లో పోసుకొని.. ఐస్ క్యూబ్స్ వేసి, నిమ్మచెక్కలు-పుదీనాతో గార్నిష్ చేసుకొని, సర్వ్ చేస్తే ఎంతో రుచిగా, చల్లచల్లగా ఉండే పుదీనా జల్ జీరా డ్రింక్ సిద్ధం. ◻



# టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్‌లో జడేజా

## సెకండ్ ప్లేస్‌లో బంగ్లా క్రికెటర్ మిరాజ్







**న్యూఢిల్లీ:** ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో ఆల్ రౌండర్స్ జాబితాలో భారత స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఏకంగా 400 రేటింగ్ పాయింట్స్‌తో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. అయితే బంగ్లాదేశ్ క్రికెటర్ మెహిదీ హసన్ మిరాజ్ ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుని రెండో స్థానానికి చేరుకున్నాడు. ఐసీసీ అఫీషియల్ వెబ్‌సైట్‌లో తాజా ర్యాంకింగ్స్‌ను పొందుపర్చారు. ఇటీవల జింబాబ్వేతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో మిరాజ్ 116 పరుగులు రాబట్టడమేగాక, 15 వికెట్లు తీశాడు. దాంతో ఆల్ రౌండర్స్ జాబితాలో అతను ఒక స్థానాన్ని మెరుగుపర్చుకున్నాడు. అంతేగాక రెండో టెస్టులో సెంచరీ ద్వారా మిరాజ్ ఐసీసీ బ్యాటర్స్ జాబితాలో కూడా 8 స్థానాలు మెరుగుపర్చుకుని 55వ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ బ్యాటర్ జోయ్ రూట్ ఈసారి కూడా టాప్ 20లో చోటు దక్కించుకోలేకపోయారు. అయితే జింబాబ్వే లెఫ్ట్ హ్యాండర్ సీన్ విలియమ్స్ రెండు స్థానాలు మెరుగుపర్చుకుని 19వ స్థానానికి చేరుకున్నాడు. అదే సమయంలో బంగ్లాదేశ్‌కు చెందిన షద్మాన్ ఇస్లామ్ ఏకంగా 17 స్థానాలు మెరుగుపర్చుకుని 60వ స్థానానికి దూసుకెళ్లాడు. మిరాజ్ టెస్టు బౌలర్స్ విభాగంలో కూడా రెండు స్థానాలు మెరుపర్చుకుని 24వ స్థానానికి వెళ్లాడు.

# మహిళల ఫుట్‌బాల్ వరల్డ్ కప్

## జూన్ 24 నుండి జూలై 25 వరకు




**న్యూఢిల్లీ:** లాటిన్ అమెరికాలో జరిగే మొదటి ఎడిషన్ అయిన 2027 మహిళల ప్రపంచ కప్‌లో మ్యాచ్‌లను నిర్వహించడానికి ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బ్రెజిల్‌లోని ఎనిమిది వేదికలలో మరకానా స్టేడియం ఒకటి అని సాకర్ అంతర్జాతీయ పాలక సంస్థ ఫిఫా గురువారం తేదీలను ప్రకటించింది. దక్షిణ అమెరికాలో తొలిసారిగా జరుగుతున్న మహిళల ప్రపంచ కప్‌లో వివిధ దేశాల జట్లు పాల్గొంటాయి. జూన్ 24 నుండి జూలై 25, 2027 మధ్య జరిగే ఈ టోర్నమెంట్‌లో 32 జట్లు పాల్గొంటాయి. రియో డి జెనీరోలోని ఐకానిక్ వేదికతో పాటు, పోటీలోని 64 మ్యాచ్‌లు బెలో హారిజాంటే (మినీరావ్ స్టేడియం), బ్రెసిలియా (నేషనల్ స్టేడియం), ఫోర్టలేజా (కాస్టెలావో అరేనా), పోర్టో అలెగ్రే (బైరారియో స్టేడియం), రెసిఫ్ (పెర్నాంబుకో అరేనా), సాల్వాబుకో అరేనాలో జరుగుతాయి. (ఇటాక్వెరా అరేనా)లో జరగనున్నాయి. ఫిఫా మహిళల ప్రపంచ కప్ 2027 ఒక చారిత్రాత్మక మైలురాయిని సూచిస్తుంది, ఈ టోర్నమెంట్ మొదటిసారి దక్షిణ అమెరికాకు వెళుతుంది" అని ఫిఫా ప్రధాన కార్యదర్శి మాటియాస్ గ్రాఫ్‌స్ట్రోమ్ అన్నారు. "మహిళల క్రీడ అసాధారణ వేగంతో అభివృద్ధి చెందుతూనే ఉంది మరియు టోర్నమెంట్‌ను బ్రెజిల్‌కు తీసుకురావడం ఖండం అంతటా మరియు అంతకు మించి కొత్త తరానికి స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. కాగా ఆస్ట్రేలియా మరియు న్యూజిలాండ్ సంయుక్తంగా నిర్వహించిన 2023 మహిళల ప్రపంచ కప్‌ను గెలుచుకున్న స్పెయిన్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఉంది.

# వరల్డ్ కప్ ఆర్చరీలో భారత్‌కు రెండు పతకాలు ఖరారు

## 9, 12 స్థానాల్లో ధీరజ్, దీపిక

**న్యూఢిల్లీ:** వరల్డ్ కప్ ఆర్చరీ స్టేజ్-2 టోర్నమెంట్‌లో భారత్‌కు రెండు పతకాలు ఖరారయ్యాయి. షాంఘైలో జరిగిన కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌లో భారత్ పురుషుల, మహిళల జట్లు ఫైనల్లోకి దూసుకెళ్లాయి. ఫలితంగా భారత్ ఖాతాలో కనీసం రెండు స్వర్ణాలు లేదా రెండు రజతాలు చేరనున్నాయి. తెలంగాణకు చెందిన తనిపర్తి చికిత, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెన్నం జ్యోతి సురేఖ, మహారాష్ట్రకు చెందిన మధురలతో కూడిన భారత్ మహిళల కాంపౌండ్ జట్టు, ప్రవీణ్ దేవ్‌తలే, రిషబ్ యాదవ్, అభిషేక్ వర్మలతో కూడిన భారత్ పురుషుల కాంపౌండ్ జట్టు టైటిల్ పోరుకు అర్హత




సాధించాయి. శనివారం భారత్, మెక్సికో జట్లు రెండు స్వర్ణాల కోసం హోరాహోరీగా పోటీ పడనున్నాయి. క్వార్టర్ ఫైనల్లో భారత్ మహిళల జట్టు 232-229 పాయింట్ల తేడాతో అదెల్ జెక్సెన్‌బినోవా, విక్టోరియా లియాన్, రోక్సానా యునోసోవాలతో కూడిన కజకిస్తాన్ జట్టును ఓడిం చింది. సెమీ ఫైనల్లో భారత్ జట్టు 232-230 పాయింట్లతో ఎల్లా గిబ్సన్, ఇసబెల్లా కార్పెంటర్, లేలా అనిసన్‌లతో కూడిన బ్రిటన్ జట్టుపై గెలుపుసాధించింది. క్వార్టర్ ఫైనల్లో భారత్ పురుషుల జట్టు 239-232 పాయింట్ల తేడాతో అజయ్ స్కాట్, ఆడమ్ కార్పెంటర్, ల్యూక్ డేవిస్‌లతో కూడిన బ్రిటన్ జట్టుపై నెగ్గింది. సెమీ ఫైనల్లో భారతబృందం 232-231 పాయింట్ల తేడాతో మథియాస్ ఫుల్లర్టన్, మారీటన్ డామ్స్‌బో, నిక్లాస్ బ్రెడాల్‌తో కూడి డెన్మార్క్ జట్టును ఓడించింది. ఇక రికర్వ్ విభాగం పురుషుల క్వాలిఫయింగ్‌లో భారత్ ఆర్చర్లు అంతగా ఆకట్టుకోలేకపోయారు. ఓవరాల్‌గా 1995 పాయింట్లు స్కోరు చేసి 7వ స్థానంలో నిలిచిన భారత్‌కు తొలి రౌండ్‌లో బై లభించింది. కాగా మహిళల క్వాలిఫయింగ్‌లో భారత్ స్టార్ దీపిక కుమారి 655 పాయింట్లు సాధించి 12వ స్థానాన్ని దక్కించుకుంది. అలాగే 652 పాయింట్లలో అంకిత 17వ, 642 పాయింట్లతో అన్షిక 29వ, 637 పాయింట్లతో సిమ్రన్‌జిత్ కౌర్ 39వ స్థానంలో నిలిచారు. మొత్తంగా 1949 పాయింట్లతో భారత్ మూడో స్థానంలో నిలిచి తొలి రౌండ్‌లో బై దక్కింది.




# టెర్రర్ అటాక్ ఎఫెక్ట్: ఆసియా కప్ క్యాన్సిల్?

## భారత్‌పాక్ మ్యాచ్‌లు రద్దు!

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి వల్ల భారత్ పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలపై ఎఫెక్ట్ పడనున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది జరగాల్సిన 2025 ఆసియా కప్ టోర్నమెంట్‌లో భారత్ పాల్గొనడంపై గందరగోళం నెలకొంది. ఒకవేళ భారత్ లేకపోతే టోర్నీకి ఆదరణే ఉండదు. స్పాన్సర్లు కూడా ఆసక్తి కనబర్చరు. అందుకే ప్రస్తుత పరిస్థితుల కారణంగా టోర్నీ వాయిదా పడే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ ఆసియా కప్ సెప్టెంబర్‌లో జరగనుంది. ఈసారి టోర్నీకి ఆతిథ్య హక్కులు భారత్ వద్దే ఉన్నాయి. కానీ, టోర్నీని యూఏఈ లేదా శ్రీలంక వేదికగా నిర్వహించే ఛాన్స్ ఉంది. షెడ్యూల్ కూడా ప్రకటించాల్సి ఉంది. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా ఆసియా కప్ వాయిదా పడే అవకాశం ఉంది. భారత్ పాకిస్థాన్ మధ్య ఇప్పుడు సంబంధాలు సరిగ్గా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో టోర్నీ నిర్వహించే అవకాశాలు చాలా తక్కువని భారత్ క్రికెట్ బోర్డు భావిస్తోంది. కాగా గతంలో ఎప్పుడూ లేనట్లుగా ఈసారి ఈ టోర్నమెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించాలని నిర్ణయించారు.

టోర్నీలో 8 జట్లు టీ20 ఫార్మాట్‌లో తలపడేలా ప్లాన్ చేశారు. కొత్తగా ఒమన్, హాంగ్ కాంగ్ ఆసియా కప్‌లో ఆడనున్నాయి. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, హాంగ్‌కాంగ్ జట్లు పోటీ పడనున్నాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్‌లు నిర్వహించేలా ప్లాన్ చేశారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీ నిర్వహణే ప్రశ్నార్థకంగా మారింది. ఇక బంగ్లా టూర్ కూడా క్యాన్సిల్ అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. భారత సీనియర్ పురుషుల జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ టూర్‌లో బంగ్లాతో మూడు వన్డే, మూడు టీ20లు ఆడాల్సి ఉంది. అయితే బంగ్లాదేశ్ పర్యటనకు కూడా భారత్ వెళ్లే అవకాశం తక్కువేనని తెలుస్తోంది. ఐసీసీ క్యాలెండర్ ఇయర్‌లో బంగ్లాదేశ్‌తో సిరీస్ ఆడేందుకు వీలు ఉంది. కానీ, ఇది కొనసాగే అవకాశాలు కనిపించడం లేదు. భారత్‌కు సంబంధించిన రాష్ట్రాలపై ఆ దేశ నేత చేసిన కామెంట్స్ దీనికి కారణం అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. కాగా, ఇరు దేశాల మధ్య భద్రతా కారణాల వల్ల గతంలోనే భారత్ పాక్ ద్వైపాక్షిక సిరీస్‌లు రద్దయ్యాయి. ఈ రెండు జట్లు ప్రస్తుతం ఐసీసీ టోర్నీల్లోనే తలపడుతున్నాయి. అయితే ఈ విషయంలోనూ ఐసీసీ దృష్టిపెట్టాలని రీసెంట్‌గా బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పేర్కొన్నారు. మరోవైపు పాక్‌తో పూర్తిగా క్రికెట్ సంబంధాలు తెంచుకోవాలనే డిమాండ్ తెరముందుకొచ్చింది.

# టీమిండియా కెప్టెన్సీకి గట్టి పోటీ

## రేసులో బుమ్రా, గిల్, కోహ్లీ

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025 మధ్యలో రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో భారత టెస్ట్ జట్టు కెప్టెన్సీ ఖాళీ అయింది. ఆ పోస్టు ఎవరికి దక్కుతుందో అని అందరిలో ఆసక్తి నెలకొంది. మరోపక్క టీమిండియా కెప్టెన్సీకి గట్టి పోటీ ఎదురైంది. కెప్టెన్సీ రేసులో పలువురు పోటీ పడుతున్నారు. ప్రధానంగా జస్ప్రీత్ బుమ్రా, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీకి మధ్య పోటీ ఎదురైంది. రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమిండియా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ, న్యూజిలాండ్‌తో స్వదేశంలో మూడు టెస్టుల్లో ఓడిపోవడంతో రోహిత్ కెప్టెన్సీకి ప్రమాదం వచ్చింది. ఐపీఎల్ తర్వాత భారత జట్టు




ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. సో ఈ సిరీస్ కంటే ముందు జట్టును ఎంపిక చేసే క్రమంలో రోహిత్ కెప్టెన్సీపై సెలెక్టర్లు అతని మాట్లాడినట్లు తెలుస్తోంది. కెప్టెన్సీ వదిలేయాలని సెలెక్టర్లు కోరడంతో, కెప్టెన్సీతో పాటు ఇక టీమ్‌లో ఉండటం కూడా కష్టమే అని భావించిన రోహిత్ ఏకంగా టెస్ట్ ఫార్మాట్‌కే రిటైర్మెంట్ ప్రకటించాడు. మరి రోహిత్ తర్వాత రాబోయే ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో భారత జట్టును నడిపించే అవకాశం జస్ప్రీత్ బుమ్రా లేదా శుబ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీలలో ఒకరిని ఎంపిక చేసే అవకాశం ఉందని తెలుస్తుంది. ఈ ముగ్గురిలో ఒకరు జట్టుకు నాయకత్వం వహించవచ్చు. ఎక్కువగా అయితే బుమ్రాకే అవకాశం ఉంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అతని కెప్టెన్సీలో టీమిండియా ఒక మ్యాచ్ కూడా గెలిచిన విషయం తెలిసిందే. గాయాల పాలు కాకుండా ఉంటే టెస్ట్ ఫార్మాట్‌లో బుమ్రా టీమిండియా కెప్టెన్ అయ్యే ఛాన్స్ ఎక్కువగా కనిపిస్తోంది. మరి టెస్ట్ క్రికెట్‌లో కెప్టెన్‌గా అదిరిపోయే రికార్డ్ ఉన్న విరాట్ కోహ్లీని కూడా సెలెక్టర్లు మరోసారి సంప్రదించనున్నట్లు వెల్లడవుదోంది.

# వాణిజ్యం

# గూగుల్‌లో మరోసారి ఉద్యోగాల కోత..

**ముంబై, మే 8:** కృత్రిమ మేధ అభివృద్ధిపై దృష్టిపెట్టిన టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి కంపెనీలో పునర్వ్యవస్థీకరణ చర్యలు చేపట్టింది. ఈక్రమంలోనే మళ్లీ లేఆఫ్‌లు ప్రకటించింది. సేల్స్, పార్ట్‌నర్‌షిప్ విభాగాలను పర్యవేక్షించే తమ గ్లోబల్ బిజినెస్ ఆర్గనైజేషన్‌లో 200 మంది ఉద్యోగులను తొలగించినట్లు తెలుస్తోంది. కస్టమర్లకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు ఈ చిన్న చిన్న సర్దుబాట్లు తప్పడం లేదని లేఆఫ్‌ల గురించి గూగుల్ వెల్లడించినట్లు తెలిపింది. నెల రోజుల వ్యవధిలో ఈ సంస్థ ఉద్యోగు లను తొలగించడం ఇది రెండోసారి కావడం గమనార్హం. ఏప్రిల్‌లోనే తమ ప్లాట్‌ఫామ్, డివైజ్ యూనిట్లలో పనిచేసే వందల మంది ఉద్యోగులను కంపెనీ తొలగించింది. ఆండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్, పిక్సెల్ ఫోన్లు, క్రోమ్ బ్రౌజర్లలో పనిచేసే ఉద్యోగులపై ఈ వేటు పడింది. కంపెనీ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా గత రెండేళ్లలో గూగుల్ అనేకమందిని విధుల నుంచి తప్పించింది. గతేడాది డిసెంబరులో మేనేజర్, డైరెక్టర్లు, వైస్ ప్రెసిడెంట్ హోదాల్లో పనిచేస్తున్న వారిలో 10 శాతం మందికి లేఆఫ్‌లు ప్రకటించింది. ఇక, ఈ ఏడాది ఫిబ్రవరిలో




హెచ్‌ఆర్ విభాగం, క్లౌడ్ ఆర్గనైజేషన్‌లో కొంత మందిని తొలగించింది. ఖర్చు తగ్గింపులో భాగంగా కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. గూగుల్‌లో 20 శాతం మంది మరింత సమర్థంగా పని చేయాలని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ 2022లో వెల్లడించారు. ఆ మరుసటి ఏడాదే 12వేల మంది ఉద్యోగులను గూగుల్ తొలగించింది. ఓపెన్‌ఏఐ వంటి సంస్థలు సెర్చ్‌ఇంజిన్‌ను తీసుకొస్తుండడంతో గూగుల్‌కు గట్టి పోటీ తప్పదని విశ్లేషకులు భావిస్తున్న వేళ ఈ తొలగింపులు చేపట్టడం గమనార్హం. ఇక, అమెరికాలో విదేశీ నిపుణులపై ట్రంప్ కఠిన నిబంధనలు అమలుచేస్తున్న సమయంలో ఈ లేఆఫ్ వార్తలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# దలాల్ స్ట్రీట్‌కు ఉద్రిక్తతల ఎఫెక్ట్..

**ముంబై, మే 8:** భారత్ పాక్ మధ్య నెలకొన్న ఉద్రి క్తతలు దలాల్ స్ట్రీట్‌ను తాకాయి. ఆపరేషన్ సిందూర్ పేరుతో నిర్వహించిన భారత సైనిక చర్యను జీర్ణించుకోలేని పాక్.. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణిదాడులకు యత్నిం చింది. దీంతో ఆ దేశంలో మోహ రించిన గగనతల రక్షణ వ్యవస్థల ను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడుల్లో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడిం చాయి. ఈ వార్తల నేపథ్యంలో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. చివరి గంటలో అమ్మ కాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 400 పాయింట్ల కు పైగా నష్టపోగా, నిఫ్టీ 24,300 దిగువకు చేరింది. అంతర్జాతీయంగా మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో ఉదయం 80,912.34 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత స్వల్ప శ్రేణిలో లాభనష్టాల మధ్య చలించింది. చివరి గంటలో అమ్మకాల ఒత్తిడిని సెన్సెక్స్ 411.97 పాయింట్ల నష్టంతో 80,334.81 వద్ద ముగిసింది. నిఫ్టీ 140 పాయింట్ల నష్టంతో 24,273.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.72గా ఉంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 1.95 శాతం పతనం అవ్వగా.. నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 1.43 శాతం మేర క్షీణించింది. ఎటర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, టాటాస్టీల్ షేర్లు ప్రధానంగానష్టపోయాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, టాటా మోటార్స్ షేర్లు లాభ పడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 61.95 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 3,348 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



**అరగంట పాటు నిలిచిన పాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్**

భారత్ దెబ్బకు పాక్ స్టాక్ మార్కెట్ కుదేలవుతోంది. ఆపరేషన్‌సిందూర్‌తో బుధవారం భారీగా పతనమైన పాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్.. అరగంట పాటు నిలిచి పోయింది. కరాచీ సమీపంలో భారత సైనిక బలగా లు విరుచుకుపడ్డాయన్న సమాచారంతో వ్యాపించ డంతో ఈ పరిస్థితి నెలకొంది. ట్రేడింగ్ నిలిపివేతకు ముందు కేఎస్‌ఈ 100 సూచీ దాదాపు 6,948 పాయింట్ల నష్టంతో 103,060 వద్ద నిలిచింది.

# 116.37 కోట్లకు పెరిగిన వైర్‌లెస్ కస్టమర్లు

**ముంబై, మే 8:** టెలికం సేవల వినియోగదారుల్లో వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య మార్చిలో పెరిగి మొత్తం 116.37 కోట్లకు చేరుకుంది. ఇది ఫిబ్రవరిలో 116.33 కోట్లుగా ఉంది. ఈ మేరకు టెలికం రెగ్యులేటర్ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) వివరాలు వెల్లడిం చారు. ముఖ్యంగా గ్రామీణ సబ్‌స్క్రిప్షన్లు పెరగ్గా, పట్టణ సబ్‌స్క్రి ప్షన్లు స్వల్పంగా తగ్గాయని తెలిపింది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్‌లు భారత టెలికం పరిశ్రమలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ చందాదారుల చేరికల్లో అగ్రగామిగా నిలిచాయి. భౌగోళికంగా ఢిల్లీ సర్వీస్ సెంటర్ అత్యధిక టెలి-సాంద్రతను కలిగి ఉంది. అంటే యూనిట్ ప్రాంతంలో అత్యధిక సంఖ్యలో మొబైల్ చందాదారులను కలిగి ఉండడం. బీహార్ అతి తక్కువ టెలి-సాంద్రతను నమోదు చేసింది. పెరుగుతున్న సబ్‌స్క్రైబర్ల సంఖ్య దేశంలో కొనసాగుతున్న డిజిటల్ పరివర్తనను హైలైట్ చేస్తుంది.

యూజర్ డెమోగ్రాఫిక్స్, నెట్‌వర్క్ డిమాండ్లకు సంబంధించి టెలికం ఆపరేటర్లు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది చూడాల్సి ఉంది. వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య పెరగడం చాలా అంశాలను ప్రభావితం చేస్తుంది. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో మెరుగైన కనెక్టివిటీకి అవకాశం అందిస్తుంది. ఆన్‌లైన్ బ్యాంకింగ్, విద్య, ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ సేవలు ఎక్కువ మంది పొందేందుకు వీలవుతుంది.

ఇ-కామర్స్, ఫిన్ టెక్, డిజిటల్ ఎంటర్‌టైన్ మెంట్ రంగాలు వృద్ధి చెందుతాయి.

మొబైల్ వినియోగదారూలకు సేవలందించే వ్యాపారాలు, ముఖ్యంగా మొబైల్ అప్లికేషన్లు, స్ట్రీమింగ్ సేవలు, డిజిటల్ సర్వీసులు పెరుగుతాయి.

# మెటా నుంచి కొత్త ఎఐ యాప్

**ముంబై, మే 8:** రోజు రోజుకూ అన్ని రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యత పెరుగుతోంది. వ్యాపారం, వైద్యం, విద్య, వినోదం సహా అనేక రంగాల్లో ఎఐ పరిష్కారాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అందుకే ప్రస్తుతం ఎవరి నోటా విన్న ఎఐ మాటే వినిపిస్తోంది. ఇక వినియోగదారుల మన్నన పొందేందుకు గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్ వంటి టెక్ దిగ్గజాలు ఎప్పటికప్పుడు కొత్త ఎఐ టూల్స్‌ను పరిచయం చేస్తున్నాయి. తాజాగా మెటా కూడా ఎక్కడా తగ్గకుండా, తన సేవలన్ని మరింత మెరుగుపరుస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా మెటా ఎఐ యాప్‌ను లాంచ్ చేసింది. చాట్‌బాట్ రంగంలో చాట్ జిపిటికి గట్టి పోటీ ఇవ్వడానికి మెటా ఎఐ యాప్‌ను తీసుకొచ్చింది. యూజర్ల కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఈ యాప్ ఆండ్రాయిడ్, ఐఒఎస్ వినియోగదారులకు ఉచితంగా అందుబాటులో ఉంది. ఇక లామా 4 లాంగ్వేజ్ మోడల్‌తో రూపొందించిన ఈ యాప్, కేవలం ప్రశ్నలకు సమాధానం ఇవ్వడమే కాకుండా, చాట్, రచనలు, హ్యూమర్, సహాయక సమాచారం ఇలా నేక రంగాల గురించి అద్భుతంగా సమాచారం అందిస్తుంది. ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, ఫేస్‌బుక్‌లో ప్రతిరోజూ చాలా మంది మెటా ఎఐని వినియోగిస్తున్నారు. ఈ యూజర్లకు మెరుగైన ఫీచర్లను అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా అప్లికేషన్‌ను పరిచయం చేస్తున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. అలాగే ఈ యాప్‌లో డిస్కవర్ ఫీడ్ అనే ప్రత్యేక ఫీచర్ ఉంది. ఇక్కడ యూజర్లు తమ ఎఐ ప్రాంప్ట్‌లు, చిత్రాలు, చాట్‌బాట్ రిప్లైలను షేర్ చేయొచ్చు. ఇతరులు వాటిని లైక్ చేయొచ్చు, కామెంట్ లేదా రీమిక్స్ చేయొచ్చు. అయితే ఈ యాప్ ప్రస్తుతం అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో మాత్రమే అందుబాటులో ఉంది. త్వరలోనే మిగతా యూజర్లకు కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు సంస్థ తెలిపింది.







Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.